**సమాజ శాస్త్ర విశ్లేషణ**

**ఎం ఏ- సమాజశాస్త్రము, మొదటి Semester-మొదటి పేపరు**


రచయితలు:
డా.ఆర్. విజయకృష్ణనాయుడు
అసోసియేట్ విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపురం-515003, ఏపి.

డా. ఎస్ భాస్కర్
అసోసియేట్ విభాగం
సమాజశాస్త్ర విభాగము
శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం
తిరుపతి.

అనువాదకులు :
డా.వంకాయలపాటి వెంకటేశ్వర్లు
ఫ్యాకల్టీ మెంబర్
సోషియాలజి, సోషల్ వర్క్ అండ్ ఐ.ఆర్.పి.ఎమ్,విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు

డా. ఏలూరి అశోక్ కుమార్
ఫ్యాకల్టీ మెంబర్
సోషియాలజి, సోషల్ వర్క్ అండ్ ఐ.ఆర్.పి.ఎమ్,విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు
గుంటూరు.

సంపాదకులు:
డా.ఆర్. విజయకృష్ణనాయుడు
అసోసియేట్ విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపురం-515003, ఏపి.

ప్రధాన సంపాదకులు:
ఆచార్య సి.హె.చ్. ఉమామోహన్
ఛైర్మన్, బోర్డాఫ్ స్టడీస్, సమాజశాస్త్ర విభాగము
శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపురం-515003, ఏపి.



Director
Dr. NAGARAJU BATTU
MBA, MHRM, LLM, MSC.(Psy) MA(SOC),
M.E.D, M.Phil, Ph.D
దూరవిద్యాకేంద్రము, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ. నాగార్జున నగర్-522510

Ph: 0863-2293299, 2293356, 08645-211023,
Cell: 9848285510, 08645-211024(Study Material)
Website: WWW.anucde.com, e-mail: anucde@ yahoo.com

MA Sociology: Sociological Analysis
Edition: 2021
No.of Copies:

(C) Acharya Nagarjuna University

This book is exclusively Prepared for the use of Students of Distance Education

Acharya Nagarjuna University and this book is means of limited circulation only

Published by:
Dr. NAGARAJU BATTU
Director
Centre For Distance Education
Acharya Nagarjuna University

Printed at:
Sri Sainath Printers
Vijayawada

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976 లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ 2016 నాటికి NAAC ఏ గ్రేడ్ ను సంపాదించుకొని దేశంలోని ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించు కొన్నదని తెలియచేయడానికి సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, ప్రకాశం జిల్లాలోని 447 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిగ్రీ పీజీ స్థాయి విద్యా బోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో 2003-04లో నాలుగులో దూర విద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తిస్థాయిలో కళాశాలకు వెళ్లి విద్య నభ్యసించలేని వారికి వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి ఉన్నత విద్య చదవాలన్న కోరికఉన్న గృహిణులకు ఈదూర కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ, బి.కాం బి.ఎస్.సి పి.జీ స్థాయిలో ఎం.ఎ, ఎంకాం, ఎంసీఏ, ఎంబి.ఎ, ఎల్. ఎల్,యమ్ కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం కొత్తగా జీవన నైపుణ్యాలు అని సర్టిఫికేట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూర విద్యా విధానం ద్వారా విద్యనభ్యసించే విద్యార్థులకు కొరకు రూపొందించే పాఠ్యాంశాలు సులభంగాను సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకునేలా ఉండాలనే ఉద్దేశంతో విశేష భోధనానుభవం కలికి రచన వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారు చేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు సూచనలు స్వహృదయంతో స్వీకరించబడుతాయి. నిర్మాణాత్మకమైన సూచనలు గ్రహించి ముమ్మందు మరింత నిర్ధిష్టంగా అర్థమయ్యే రీతిలో ప్రచరణ చేయగలం. ఆపాఠ్యాంశాల అవగాహన కోసం అభివృద్ధి కోసం సంశయాల నివృత్తి కోసం వారంతపు తరగతులు కాంట్రాక్ట్ క్లాసులు ఏర్పాటు చేయడం జరిగింది.
దూరవిద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు ఉన్నత విద్యార్హతులు సంపాదించి జీవనయాత్ర సగమనం చేసుకోవడమే కాక చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని తద్వారా దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరంలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దినదినాభివృద్ధి చెంది ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.ఈఅశయసాధనకు సహకరిస్తున్న సహకరించిన దూర విద్యా కేంద్రం డైరెక్టర్లకు సంపాదకులకు, రచయితలకు, ఎకడమిక్ కోఆర్డినేటర్లకు ఎకడమిక్ కౌన్సిలర్లకు మరియు అధ్యాపకే తరసిబ్బందికి నా అభినందనలు.

ప్రొఫెసర్ రాజశేఖర్ MA.MPHILL, Ph.D
ఉప కులపతి (FAC)
పి హెచ్ డి ఎఫ్ సి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

## M.A. (SOCIOLOGY)

## SEMESTER – I

## 101SO21: INTRODUCTORY SOCIOLOGY

**Course Objectives:** The main Objective of this paper is to throw light upon: To understand the significance of Human society and the relationship between Individual and society, Types of Social Groups and their current relevance in the modern society.

**Course Out Comes:** To prepare the students to gain knowledge about the concepts of emergence of Sociology, human society, groups.

### Unit - I

1. Emergence of Sociology, Sociology as a science and its uses.
2. Definition, Nature and Scope of Sociology,
3. Sociology and its relationship with other Social Sciences

### Unit - II

1. Society- Definition, Characteristics, Functions and Types of Societies
2. Individual and Society
3. Culture, Heredity and Environment

### Unit - III

1. Social Groups - Characteristics, Functions and Types of Social Groups
2. Community – Characteristics and types of Communities
3. Associations and Institutions

### Unit - IV

1. Social System and Social Structure
2. Status and Role
3. Power and Authority

### Unit - V

1. Social Institutions: Marriage
2. Family
3. Kinship.

### REFERENCES BOOKS:


1. Inkles, Alex : What is Sociology
2. Koening, Samuel : Sociology an introduction to the Science of Society
3. Mac Iver & Page : Society
4. Bierstadt. Robert: Social Order
5. Nobbs, Jack : Society in Context
6. Davis, Kingsley : Human society
7. Bottomore, T.B. : Sociology A Guide to Problems Introduction
8. Johnson, H.M. : An Introduction to Systematic Sociology
9. Harlambose : Themes and Perspective in Sociology

## విషయసూచిక


| | | |
|---|---|---|
| పాఠం 1 | సమాజశాస్త్ర ఆవిర్భావం | 1.1-1.19 |
| పాఠం 2 | సామాజిక శాస్త్రనిర్వచనం, స్వభావం, పరిధి | 2.1-2.16 |
| పాఠం 3 | సమాజశాస్త్రం ఇతర సాంఘిక శాస్త్రలతో సంబంధం | 3.1-3.15 |
| పాఠం 4 | సమాజము | 4.1-4.19 |
| పాఠం 5 | సంస్కృతి-భాగాలు | 5.1-5.12 |
| పాఠం 6 | సామాజిక సమూహాలు-రకాలు | 6.1-6.22 |
| పాఠం 7 | సముదాయము | 7.1-7.23 |
| పాఠం 8 | సామాజిక నిర్మతి, సామాజిక వ్యవస్థ | 8.1-8.15 |
| పాఠం 9 | సామాజిక అంతస్థు- పాత్ర | 9.1-9.19 |
| పాఠం 10 | శక్తి మరియు ఆధారం | 10.1-10.12 |

## పాఠం-1

# సమాజ శాస్త్ర ఆవిర్భావం

విషయసూచిక

1.0 ఉద్దేశాలు

1.1 పరిచయం

1.2 సమాజ శాస్త్ర అవసరాన్ని ముందుగా సూచించిన శాస్త్రజ్ఞులు

1.3 సమాజ శాస్త్ర ఆవిర్భావానికి దారి తీసిన పరిస్థితులు

1.4 సమాజ శాస్త్రానికి మౌలికంగా కృషి చేసిన సమాజ శాస్త్రజ్ఞులు

1.5 ముఖ్య పదాలు

1.6 చదవదగిన గ్రంధాలు

1.7 ప్రశ్నలు

## 1.0. ఉద్దేశాలు

ఎ సమాజ శాస్త్ర ఆవిర్భావము మరియు అభివృద్ధి గురించి తెలుసుకోవడం

బి సమాజ శాస్త్ర ఆవిర్భావం లో పారిశ్రామిక విప్లవము మరియు ఫ్రెంచి విప్లవము పాత్ర ప్రాముఖ్యతను గురించి తెలుసుకోవడం

సి సమాజ శాస్త్ర ఆవిర్భావానికి దారి తీసిన పరిస్థితులను పరీక్షించుట మరియు

**డి సమాజ శాస్త్ర మూలపురుషులు చేసిన సేవ మొదలగు అంశాలను గురించి తెలుసుకోవటం ఈ పాఠ్య ద్యేయం**

## 1.1 పరిచయం

శాస్త్రీయ బద్ధమైన పరిశీలన మరియు విశ్లేషణలను చేయుటకు మానవుడు చేసిన ప్రయత్నాల ఫలితంగా సామాజిక శాస్త్రాలు ఆవిర్భవించాయి. శామ్యూల్ కోనిగ్ అనే సమాజ శాస్త్రవేత్త మొదట మానవుని దైనందిన జీవిత కార్యకలాపాలన్నింటిని గురించి వివరించే సాంఘికశాస్త్రం ఒక్కటే ఉండేదని ఆది అర్థిక రాజకీయ లేదా ముఖ్యంగా సామాజక విషయాలను వివరించేదని చెప్పినాడు. అయితే కాలనుగుణంగా సాంఘిక శాస్త్రము వివిధ రకాల సాంఘిక శాస్త్రాలుగా విభజించబడి అవి మానవుని జీవితంలోని వివిధ ప్రత్యేక అంశాలు గురించి భిన్న కోణాలలో వివరిస్తున్నాయని ఈశాస్త్రాలు ముఖ్యంగా అర్థికశాస్త్రము, రాజకీయ శాస్త్రము, మానవశాస్త్రము చరిత్ర మరియు సమాజ శాస్త్రము అని పేర్కొన్నాడు

**సమాజ** శాస్త్రము సాంఘికశాస్త్ర లన్నిటిలోనూ ఆధునికమైనది సమాజశాస్త్రం సుమారు రెండు దశాబ్దాలుగా ఒక ప్రత్యేక శాస్త్రముగా రూపొందించబడి అభివృద్ధి లోనికి వస్తున్నది. సమాజశాస్త్రం 19వ శతాబ్ద మధ్యకాలంలోనే ఒక ప్రత్యేక శాస్త్రంగా రూపొందింది. అయితే మానవ సమాజాలను గురించి, సామాజిక విషయాల గురించి పూర్వము కూడా చర్చలు వున్నాయి. మానవుల ప్రవర్తన వారి మధ్య ఏర్పడే పరస్పర సంబంధాలు గురించి చాలామంది విజ్ఞానవేత్తలు చర్చించినారు. కానీ అవన్నియు శాస్త్రీయ ధోరణిలో లేవు 18 వశతాబ్దముః ముందుగానే సామాజిక తత్వవేత్త సిద్ధాంతకర్తలు కొందరు వ్యక్తి మరియు సమాజం దృష్టి సారించారు **ప్లేటో** (plato)

**అరిస్టాటిల్** (aristotla) **సిసిరో** (cloero) **హబ్స్** (hobbes) **కన్ ఫ్యూపియస్** (confuclus )**మాంటెక్స్** రచనలలోను మరియు మమ మరియు కౌటిల్యుని పురాతన భారతీయ రచనలలోను వ్యక్తి, సమాజం చట్టం, మతం, మొదలైన మానవుని సామాజిక జీవనానికి సంబంధించిన అనేక అంశాలను విశదపరిచినారు.

## 1.2 సమాజ శాస్త్ర అవసరాన్ని ముందుగా సూచించిన శాస్త్రజ్ఞులు:

శామ్యూల్ కోనింగ్ ప్రకారం అతి ప్రాచీన కాలం నుంచి మానవుని సామాజిక జీవనాన్ని అవగాహన చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయి, ఎంతో సాహసంగా చేసిన ఈ ప్రయత్నాలు అనేక ఆలోచనలకు దోహదం చేశాయి. అయితే ఈఅద్యయనాలు శాస్త్ర బద్దంగా మాత్రం ఉండేవికావు. మానవుని సామాజిక జీవనాన్ని అద్యయనం చేయడానికి మొట్టమొదటిసారిగా గ్రీకు దేశానికి చెందిన పండితులు పూనుకున్నారు. ప్లేటో క్రీ.పూ 427-347 మరియు అరిస్టాటిల్ క్రీ.పూ 384-322 తమ గ్రంధాలలో మానవుని సామాజిక ఆలోచనలను గురించి వివరించారు. వాస్తవానికి 16 వశతాబ్ధం వరకు మానవుల సామాజిక జీవితాన్ని గురించిన వాస్తవిక విషయాలు అద్యయనం జరగలేదు.1513వ సంవత్సరంలో మాకియవెల్లి ప్రిన్స్ అనే గ్రంధాన్ని రచించారు. ఈగ్రంధంలో రాజ్యం, పరిపాలన దక్షిత, రాజకీయాలు అనే విషయాలు చర్చించినాడు. సర్ ధామస్ 1515 వ సంవత్సరంలో ప్రచురించిన ఇతోపియా గ్రంధంలో వెల్లడించిన భావాలు మాకియ వెల్లి కి విరుద్దంగా వున్నాయని చెప్పవచ్చును . ఈయన గ్రంధం మానవుని దైనందిన జీవిత సామాజిక సమస్యలను వివరిస్తుంది. సంపూర్ణ రాజ్యం మానవుని సామాజిక సమస్యలను పరిష్కరించి స్వేచ్ఛ, స్వాతంత్రాలను సామాజిక న్యాయాన్ని కల్పింస్తుందని ఇతోపియా చిత్రీకరించింది. సహజమైన చట్టం నియమ నిబందనలు అములు జరిగినప్పుడే ఈ సంపూర్ణరాజ్యం ఏర్పడుతుందని సామాజిక సమస్యలు ఉదృతరూపం దాలిస్తే సామాజిక వ్యవస్థ దెబ్బతింటుందని ధామస్

పండితుడు పేర్కొన్నాడు. ఈయన భావాలు థామస్ కంపానెల్లా (సీటీ ఆఫ్ ది సన్) ఫ్రాన్సిస్ బేకన్ పండితుడు (న్యూ ఆట్లాంటిక్) మరియు జేమ్స్ హారింగ్టన్ (కామన్ వెల్త్ ఆఫ్ ఒసీనియా) రచనలను ప్రభావితం చేసాయి. ఇటలీ దేశానికి చెందిన వికో అనే పండితుడు ది న్యూసైన్సు అనే గ్రంధాని రచించాడు. ఫ్రాన్స్ దేశానికి చెందిన మాంటెస్క్యూ అనే పండితుడు ది స్పిరిట్ ఆఫ్ లాస్ అనే పుస్తకాని రచించాడు.వ ఈగ్రంథంలో మానవ సమాజం కొన్ని నిర్థిష్టమైన సూత్రాలమీద ఆధారపడి పనిచేస్తుందని పేర్కొన్నారు. వీరిద్దరితోపాటు కండోర్ సెట్ తన హిస్టారికల్ స్కెచ్ ఆఫ్ ది ప్రోగ్రెస్ ఆఫ్ ది హ్యూమన్ మైండ్ రచనలలో సామాజిక పరివర్తన సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఈసిద్ధాంతం తరువాత సామాజిక సిద్ధాంతాలను బాగా ప్రభావితం చేసింది. సైంట్ సైమన్ శాస్త్రీయబద్ధమైన దత్తాంశ సేరకణ జరిగినప్పుడే సామాజిక సంస్కరణలు సాధించబడుతాయని పేర్కొన్నారు. పైన పేర్కొన బడిన నలుగురు శాస్త్రవేతలు రాజనీతి మరియు తత్వ శాస్త్రాల రంగాలలో ప్రధానంగా కృషి చేసినప్పటికి సమాజ శాస్త్ర మూల పురుషులలో వీరిని కూడా పరిగణించవచ్చును.

## 1.3 సమాజ శాస్త్రం ఆవిర్భావానికి దారి తీసిన పరిస్థితులు

ఫ్రాన్సు దేశ తత్వవేత అగస్టు కోమ్టే (auguste comte) సోషియాలజీ (sociology) అనే పదాన్ని నిర్మించి మానవుని సామాజిక జీవనాన్ని శాత్ర బద్దంగా అధ్యయనం చేసే ఒక్క కొత్త శాస్త్రాన్ని రూపొందించారు. దీనివల్లనే అగస్టు కోమ్టే సోషియాలజీకి పితామహుడు ఏనే బిరుదును పొందాడు. సోషియాలజీ అనే పదానికి తెలుగులో సమాజశాస్త్రం అని అర్థం.

సోషియాలజీ అను పదము లాటిన్ భాషలోని సొసైటమ్ మరియు గ్రీకు భాషలోని లోగాస్ అను రెండు పదాల నుండి ఉద్బవించింది. సొసైటమ్ అనగా సమాజమని, లోగాస్

అనగా శాస్త్రమని, సోషియాలజీ అనగా సమాజము గురించి అధ్యయనం చేసే శాస్త్రమని చెప్పవచ్చును. మొట్టమొదటి ఆగస్టు కామ్టే ఈశాస్త్రానికి సోషల్ ఫిజిక్స్ అనే పేరు పెట్టారు. తరువాత ఈశాస్త్రానికి సమాజశాస్త్రం అని పేరు పెట్టారు.ఆక్స్ ఫ్ డిక్షనరీ సమాజశాస్త్రాన్ని సమాజాన్ని మరియ సామాజిక ప్రవర్తనను శాస్త్రీయ బద్దంగా అధ్యయనం చేసే శాస్త్రమని నిర్వహించింది.

సమాజ శాస్త్రం యూరప్ లో ఆవిర్భవించింది. ఆసమయంలో యూరప్ లో సాంప్రదాయ బద్ధమైన పరిస్థితులు నెలకొనివున్నాయి. ఉత్పాదకా కార్యక్రమాలలో భూమిని ప్రధానమైన సాధనంగా పరిగణించేవారు, యూరప్ లో భూస్వాములు లేదా ఫ్యూడల్స్ మరియు భుమిలేనివారు మరియు కర్షకులు అనే రెండు వర్గాలు ప్రధానంగా వుండేవి. రాచరిక వ్యవస్థ అమలులో వుండి మత ప్రభావం అమితంగా వున్నదని చెప్పవచ్చు. సాంప్రదాయబద్ధమైన పరుస్థితులు, ఆలోచన సరళి వల్లన భౌతిక మరియు ఆభౌతిక సామాజిక పరువర్తన మందకొడిగా వుండేదని చెప్పవచ్చును.

సమాజ శాస్త్ర ఆవిర్భావానికి యూరప్ లోని పారిశ్రామిక విప్లవం, ఫ్రెంచి విప్లవాలు నాంది. సమాజం తీవ్రమైన మార్పులకు లోనయ్యే టప్పుడు వాటిని అవగాహన చేసుకోవటంలో గతానికి సంబంధించిన భావాలు ఏ విధంగానూ ప్రయోజనకరం కావని మేధావులు భావించినప్పుడు సమాజాధ్యయానికి ప్రత్యేకించిన దృక్పథం గా సమాజశాస్త్రం ఆవిర్భవించింది

**1.4 పారిశ్రామిక విప్లవః** సమాజ శాస్త్ర ఆవిర్భావానికి పాశ్చాత దేశాలలో ఏర్పడ్డ పారిశ్రామిక విప్లవానికి చాలా దగ్గర సంబంధం ఉంది. పాశ్చాత దేశాలలో పారిశ్రామిక విప్లవం సామాజిక పరమైన అనేక మార్పుల్ని తీసుకు వచ్చింది ఇంగ్లాండ్ లో 1760 వ ప్రాంతంలో మొదలైన పారిశ్రామిక విప్లవము మానవుని దైనందిన జీవితంలోను వారి మధ్య ఉన్న పరస్పర సాంఘిక సంబందాలల్లోను విప్లవాత్మకమైన మార్పులను

తీసుకువచ్చింది. గ్రామ ప్రాంతాల నుండి ప్రజలు తండోపతండాలుగా పట్టణ ప్రాంతాలకు వలస వెళుతున్నారు. వలనపోయిన ఈ గ్రామీణ ప్రజలు పారిశ్రామిక రంగంలో శ్రామికులుగా మారుతున్నారు. అనేక గ్రామాలు చిన్న చిన్న పట్టణాలుగాను, పారిశ్రామిక వాడలుగా రూపొందుతున్నాయి. గ్రామాల నుంచి నగరాలకు వలస పోవటం వల్లనే ప్రజల్లో త్రీవ పోటి ఏర్పడుతుంది. వృతి ఊద్యోగాలు కోసం, అంతస్థు కోసం, డబ్బు కోసం ఆడంబరాల కోసం, ఆశ్రమం కోసం ఏర్పడుతున్న ఈ పోటీ తీవ్ర రూపాన్ని ధరిస్తోంది. సామాజిక అవసరాల కోసం భౌతిక అవసరాల కోసం, పట్టణాల్లో నివసిస్తున్న ప్రజలకు వలస వచ్చిన ప్రజలకు తీవ్రమైన మరొక పోటీ ఏర్పడుతుంది. అయితే సాధారణ వ్యక్తి పెరుగుదల వలన అనేక వర్గాలు బాధపడి భయపడ్డాయి. పారిశ్రామిక విప్లవం యూరప్ లో సామాజిక సమస్యలను సంక్షోభాన్ని తీసుకువచ్చింది నగరాలన్నీ పరిమితికి మించిన జనాభాతో వున్నాయి. మతం కూడా ప్రజల్లో ఎక్కువ ప్రభావాన్ని కోల్పోయింది. వ్యక్తులు తమ జీవితంలోని అనూహ్యామైన మార్పులను విశ్వసించడానికి అవగాహన చేసుకోవటానికి కష్టమైంది. అంతేకాకుండా యూరప్ ప్రజలు తమ మనుగడ స్వభావాన్ని, సమాజ స్వభావాన్ని అర్థం చేసుకోలేకపోయారు. ప్రజ్ఞా వంతుల మనుషులలో కూడా ఒక రకమైన సంక్షోభం ఏర్పడింది. ఇటువంటి పరిస్థితులలో సమాజం అంటే ఏమిటి? సామాజిక జీవనంలో జరుగుతున్న నిరంతర మార్పుల అంతర్యం ఏమిటి? అన్న ప్రశ్నలకు సమాధానాలు ఐరోపా వాసులకు అవసరమైంది.యూరప్ లో వేగవంతంగా మారుతున్న పరిస్థితులను అర్థం చేసుకోవడానికి చేసిన ప్రయత్నాల ఫలితమే సమాజ శాస్త్ర ఆవిర్భావం.

**బి) ఫ్రెంచివిప్లవం:** పారిశ్రామిక విప్లవం ఫ్రాన్స్ లో సామాన్య ప్రజానీకంలో కొత్తలు ఆశలు రేకెత్తించింది. సమాజం నుండి వారు నూతన అవకాశాలను, సరికొత్త జీవితాన్ని ఆశించడం మొదలుపెట్టారు. ఆ సమయం లో ఫ్రెంచి విప్లవం ఇంకా కొంత నైరాశ్యాన్ని పెంపొందించింది. ప్రాన్స్ లో జరిగే పరిణామాలు యూరప్ మొత్తాన్ని ప్రభావితం చేశాయి.

1789 వ సంవత్సరంలో మొదలైన విప్లవం చరిత్రలో ప్రాన్సునే కాకుండా మొత్తం యూరప్ ను ఒక మలుపు తిప్పినది. విప్లవ ఫలితంగా భూస్వామ్య వ్యవస్థ రద్దయి వ్యక్తి స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం మరియు సమానత్వం వంటి వ్యవస్థ ఫ్రాన్స్ మరియు యూరప్ మొత్తాన్ని విస్తరించాయి.

ఫ్రెంచ్ విప్లవం సమయంలో ఫ్రాన్స్ సమాజం మూడు భూస్వామ్య సంస్థానాలుగా వుంది. అయితే ప్రతి సంస్థానం అధికారం,అంతస్తు, మర్యాద మొదలగు విషయాలలో మిగతా సంస్థానాలకు భిన్నంగా వుండేది. సంస్థానాలలో మొదటిది పౌరోహిత్యులు లేదా మతాధికారులు పౌరోహిత్యం చేసేవారు విలాసవంతమైన జీవితం గడుపుతూ మతపరమైన కార్యక్రమాలలో కన్నా రాజకీయపరమైన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, త్రాగటం జూదరికంలో నిమగ్నమై సమయాన్ని వృధా చేసేవారు. ఉన్నత స్థాయి పౌరోహితులు కన్నా నిన్ను స్థాయి పౌరోహితులు పేదరికంలో మగ్గుతూ చిన్నచూపుకు గురయ్యేవారు. రెండవ సంస్థానమైన ప్రభు వర్గం లేదా కులీనులు కష్టపడి పనిచేయని ప్రభు వర్గ భూస్వాములు మరియు న్యాయమూర్తులు మరియు మేజిస్ట్రేట్ ప్రభు వర్గం అను రకాలుగా విభజించబడి ఉంది. మూడవ సంస్థానం కర్షకులు వ్యాపారస్తులు చేతి పనిచేసే కార్మికులు మరియు సామాన్య ప్రజానీకం ఎక్కువగా కష్టించి పని చేస్తూ అనేక రకాల పన్నులను కడుతూ పేదరికంలో మ్రగ్గుతుండేవారు.

ప్రాన్సును రాజు పరిపాలిస్తు సామాన్య ప్రజానీకాన్ని దుర్భర జీవితానికి గురిచేశారు. ప్రజారంజుకులు కావలసిన రాజులు ప్రజాకంటకులయ్యారు. కులీనులు, మతాధికారులు తిరుగులేని ఆధికారులు చెలాయించేవారు. హక్కులన్నింటిని హరించి భాద్యతలను మాత్రమే నెత్తిన రుద్దడంతో మద్యతరగతి వర్గం, సామాన్య ప్రజానీకం కడగండ్లకు గురయ్యారు. ఈ సమయంలో 1720-1789 మద్యకాలంలో 65శాతం ధరలు పెరిగి ఆకాశన్నంటినాయి. ప్రాన్సు రాజులు చేసే యుద్దాలు దేశాన్ని నాశనం చేశాయి. 1715 వ

సంవత్సరంలో 16వ లూయి చనిపోయిన సమయానికి దేశం అర్థిక ఇబ్బులతో పడిపోయింది. అతని భార్య రాణి మేరి అంటోనిటి వినాసవంతమైన జీవితానికి మరియు ఆసాధరణమైన ఖర్చుకు పెట్టినపేరు. అటువంటి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనడానికి లూయిస్16వ సామాన్య ప్రజానీకంపై పన్నులను విధించారు. ఫలితంగా సామాన్య ప్రజానీకం విస్ఫోటనం చెంది నిరంకుశ రాజరికాన్ని మట్టు పెట్టి విజయం సాధించింది. విప్లవానంతరం పెక్కు మార్పులు వచ్చాయి. ఫ్రాన్సులో ఇప్పటి వరకు మతం ప్రత్యేక వ్యవస్థగా మనం గలుగుతున్నందువల్లనే ఎన్నో అనర్థాలు సంభవించాయని గుర్తించి దానిని రద్దుచేశారు. విద్యను ప్రజలు ప్రధాన అవసరంగా గుర్తించారు. ఆస్థిహక్కులో కూడా మార్పులు వచ్చాయి. సామాజిక సంబందాలు పటిష్టంగా వుంటేనే విప్లవం ఆకాంక్షినట్లు నూతన ఆర్థిక సామాజిక నిర్మితికి పువాదులు వేయడం సాద్యమవుతుంది.

**సి. శాస్త్రాల ఆభివృద్ధి:** మానవుల యొక్క బౌతికపరమైన జీవనాన్ని మాత్రమే కాకుండా సమాజ స్వబావాన్ని, భావాల్ని మరియు మత వ్యవస్థలో మార్పను తీసుకురావడంలో శాస్త్రీయ విప్లవం బాగా ప్రభావాన్ని చూపింది. శాస్త్రం మతంతో అన్ని కోణాలలో విభేదిస్తుంది. మతం విశ్వాసాన్ని, గుడ్డి నమ్మకాన్ని, మొదలగు వాటిని కలిగి వుంటే శాస్త్రం హేతుతత్వాన్ని సంప్రదాయ బద్ధమైన ఆధికారాన్ని, నియమాలను, సవాలు చేస్తుంది. పారిశ్రామిక మరియు ఫ్రెంచి విప్లవ సమయంలో భౌతిక మరియు ప్రకృతి శాస్త్రాలు బాగా ఊపందుకున్నాయి ఈ శాస్త్రాలు మతపరమైన సిద్ధాంతాలను, పీడవాదాలను, సంప్రదాయ భావాలు అధికారులను సవాలు చేశాయి శాస్త్రం అభివృద్ధి చెందిన కొలది సంప్రదాయ విశ్వాసాలు నమ్మకాలు క్రమేణ క్షీణించాయి. ఆ సమయంలో ప్రధానమైన కొద్ది మంది శాస్త్రవేత్తలు ఆయా రంగాలలో కృషి చేస్తూ ఉండేవారు. వారిలో నికోలస్ కోపర్నికస్ భూమి స్దిరంగా ఉండక సూర్యుని చుట్టు తిరుగుతూ ఉంటుందని సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఈ సిద్ధాంతం ద్వారా మత చాందస భావాలను మరియు మూఢు నమ్మకాలు తగ్గు ముఖం పట్టాయి. తరువాత గెలీలియా మరియు జోహన్నాస్

కెప్లర్ కొపర్నికస్ సిద్దాంతానికి మద్దతు పలికారు. భూమ్యాకర్షణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించి ఇశాక్ న్యూటన్ శాస్త్రీయ పరమైన విప్లవాత్మకమైన మార్పులను తీసుకు వచ్చాడు. చార్లెస్ డార్విన్ తన గ్రంథం ఆరిజన్ ఆఫ్ స్పీషీస్ ను 1859 వ సంవత్సరంలో ప్రచురించి తన జీవ పరిణామ సిద్ధాంతంలో జీవన పోరాటం మరియు శక్తివంతుడే జీవించడానికి అర్హుడు. అనే భావాలను నొక్కి చెప్పాడు. తన మానవ వంశం అనే రచనలో పేర్కొన మానవుని వారసత్వం కోతి ద్వారా జరిగిందనే విషయం చాలా ప్రభావాన్ని చూపి ప్రాధాన్యత చాటుకుంది. ఆ సమయంలోనే శాస్త్రాలలో ప్రయోగాత్మక మరియు పోలిక మొదలైన పద్ధతులను ఉపయోగించే వారు. అటువంటి పద్ధతులను సమాజాన్ని గురించి తెలుసుకోవడానికి ఉపయోగించాలని సిద్ధాంతవేత్తలు తత్వవేత్తలు సూచించారు.

**డి. మత ప్రభావం క్షీణింపు:** శాస్త్రాలు అభివృద్ధి చెందిన కొలదీ యూరప్ మత ప్రభావం తగ్గుముఖం పట్టింది. సమాజంలో అన్ని వర్గాల లో చైతన్యం అన్ని విషయాల పై పూర్తి అవగాహన పొందటం జరిగింది. సమాజంలోని అసమానతలపై మతపరమైన ప్రజలు తిరస్కరించారు. అసమానతలు దేవుడు సృష్టించినవి కావు, మనిషి సృష్టించినవి అని తెలుసుకున్నారు. సమాజాలు వాటంతటనే పరిణామం చెందినాయని దేవుడు సృష్టించినవి కాదని గమనించారు, తార్కిక ఆధారంగా వాస్తవాలను బయల్పరచిన కొంతమంది సామాజిక తత్వవేత్తలు ప్రజలను ఉత్తేజాలను చేయడంలో సఫలమయ్యారు. వారిలో మాంటేస్క్యూ, లాక్ వాల్టేర్, మరియు రూసో రచనలు ప్రజలమనోభావాలను ప్రతిబింబిచాయి. మాంటెస్క్యూ తమ **ది స్పిరిట్ ఆఫ్ లా** గ్రంథంలో కార్యనిర్వాహణ, శాసన నిర్మాణం, మరియు న్యాయశాఖలన్ని ఒకే చోట కేంద్రీకృతం కాకూడదని వాదించారు. లాక్ వ్యక్తుల యొక్క హక్కులు ఎలాంటి అధికారం చేత హరింప చేయకుండా ఉండాలని భావించాడు. వాల్టేర్ మతసహనాన్ని, వాక్ స్వాతంత్రాన్ని సమర్థించాడు, రూసో తన సామాజిక ఒడింబడిక గ్రంథంలో సమాజంలోని వ్యక్తులు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, వంటి హక్కులను కలిగి ఉండాలని అవి సామాజిక వ్యవస్థను సక్రమమైన మార్గంలో

నడిపిస్తాయని పేర్కొన్నాడు. ఇటువంటి మారుతున్న పరిస్థితులలో మొత్తం తన ఉనికిని కోల్పోయింది.

**పైన** పేర్కొన్న పారిశ్రామిక విప్లవం, ఫ్రెంచి విప్లవం, శాస్త్రీయ విప్లవం, మరియు మత ప్రభావం తగ్గుదల మొదలగు కారకాలు యూరప్ లో అనూహ్యా మార్పులను తీసుకువచ్చాయి, ఈదశలో సమాజం అంతా అస్తవ్యస్తమై ప్రజలువిశ్రాంతికి గురైనారు.సాంప్రదాయ విలువలు విచ్చిన్నమై ఆధునిక పారిశ్రామిక సమాజం ఏర్పాటుకు నవీన పోకడలు అవసరం పెరిగిందని చెప్పవచ్చు. ప్రజలు ఈమార్పులన్నింటికి తామే బాద్యులమని భావించారు. ఇటువంటి అస్తవ్యస్తమైన పరిస్థితులలో సమాజంలో ఏం జరుగుతూ విన్నది? అది ఎలా మారుతుంది?. ప్రస్తుత ఆవసరాలను, డిమాండ్లను తీర్చడానికి దాన్నీ ఎలా పునర్వ్యవస్థీకరించాలి? అన్న విషయాలను గురించి కనుక్కోవడం అవసరమైంది. ఫలితంగా సామాజిక సిద్దాంత వేత్తలు, తత్వవేత్తలు సామాజిక సమస్యలపై చేసిన ఆధ్యయనం సమాజ శాస్త్ర ఆవిర్భావానికి దోహదం చేసింది.

## 1.4 సమాజ శాస్త్రానికి మౌలికంగా కృషి చేసిన సమాజ శాస్త్రజ్ఞులు

**ఆగస్ట్ కామ్టే** సమాజం గురించిన శాస్త్రాన్ని ఆధ్యయనం చేసి దానికి మొదట సోషల్ ఫిజిక్స్ తరువాత దానిని సోషియల్ జి అనే పేరు పెట్టినారు. ఈయన సమాజ శాస్త్రమును సామాజిక ధృగ్విషయ ఆమూర్త సైద్ధాంతిక శాస్త్రమని పేర్కొన్నాడు. ఆగస్ట్ కామ్టే తర్వాత సమాజ శాస్త్రం మూల పురుషులలో **హెర్బర్ట్ స్పెన్సర్, ఎమైల్ డర్ఖ్ హైమ్, మాక్స్ వెబర్ మరియు కార్ల్ మార్క్స్** ఇప్పుడు వీరి గురించి తెలుసుకుందాం

**1.4.1. ఆగస్ట్ కామ్టే : (1798-1857)** ఫ్రెంచి తత్వవేత్త ఆగస్టు కంటే సోషియాలజీ అనే శాస్త్రాన్ని రూపొందించి సోషియాలజీ పైన మొట్టమొదటి గ్రంథాన్ రచించి సమాజ శాస్త్ర పితామహుడిగా పేరు పొందినాడు. ఈయన కొంత కాలం సెయింట్ సైమన్ శిష్యునిగా

ఉండి తరువాత విడిపోయారు. **ఆగస్ట్ కామ్టే** సోషియాలజీ అనే పదాన్ని 1939వ సంవత్సరంలో రూపొందించినాడు. **ఆగస్ట్ కామ్టే సమాజ** శాస్త్రీయ అధ్యాయనానికి సమగ్రమైన దృక్పథాన్ని మొట్టమొదటిగా అభివృద్ధి చేశాడు. ప్రకృతి శాస్త్రాలు అభివృద్ధి చేసిన పరిశోధన సాధనాలను సమాజ శాస్త్రజ్ఞులు వాడుకోవచ్చని ఈయన సూచించాడు భౌతిక దృగ్విషయం మాదిరిగా సకారాత్మక పద్ధతిని వినియోగించడం ద్వారా సామాజిక దృగ్విషయాన్ని వస్తుపరంగా అధ్యయనం చేయవచ్చునని నొక్కి చెప్పాడు.

**ఆగస్ట్ కామ్టే** సోషియాలజీ పైన మొట్టమొదటి గ్రంథం **పాజిటివ్ ఫిలాసఫీ** ని రచించి **1830-1842** కాలంలో ఆరు సంపుటాలలో ప్రచురించాడు ఈ గ్రంధంలో **ఆగస్ట్ కామ్టే మూడు దశలుగా** పరిణామం చెందిందని భావించాడు. తొలుత సమాజం మతపరమైన లేదా ఊహాజనిత దశ తరువాత అది భౌతిక దశ లేదా అమూర్తదశ మరియు వాస్తవిక లేదా శాస్త్రీయ దశకు సమాజం పరిణామం చెందిందని ఇతడు పేర్కొన్నాడు. కామ్టే ప్రకారం భౌతిక శాస్త్ర వియుక్తమైన పద్ధతులవంటి పద్ధతులను వాడుతూ సమాజ మానవుని చర్యల అధ్యాయనంగా సమాజ శాస్త్రాని దర్శించాలి. సమాజ శాస్త్రం పాజిటివ్ పద్ధతిని అంటే సమాజ స్వభావానికి మానవ సంబంధాలకు సంబంధించిన విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో పరిశీలన తులనాత్మక ప్రయోగాత్మక పద్ధతిని ఉపయోగించాలని ఆయన సూచించాడు

**ఆగస్ట్ కామ్టే** సమాజ శాస్త్రాన్ని 1 సామాజిక నిశ్చలత 2 సామాజిక చలనం అనే రెండు భాగాలుగా విభజించినాడు. సమాజంలోని వివిధ సాంఘిక సంస్థల్ని వాటి పరస్పర సంబందాల్ని గురించి సామాజిక నిశ్చలత విశదపరుస్తుంది సాంఘిక పరివర్తన సమాజాభివృద్ధి మొదలైన విషయాలను సామాజిక చలనం వివరిస్తుంది. ఇతడు సమాజ శాస్త్ర అధ్యయనంలో శాస్త్రీయ పద్ధతికి ప్రాధాన్యత ఇచ్చాడు. **ఆగస్ట్ కామ్టే** తన క్రమానుగత శాస్త్రీయ వర్గీకరణలో మ్యాథమెటిక్స్ కు అతి ధ్రువ స్థానాన్ని సామాజిక శాస్త్రానికి

అత్యున్నత స్థానాన్ని కల్పించాడు. ఈయన సమాజశాస్త్రాన్ని క్వీన్ ఆఫ్ ది సైన్స్ గా పిలిచాడు. **ఆగస్ట్ కామ్టే** ఇతర రచనలను సిస్టమ్ ఆఫ్ పాజిటీవ్ ఫాలటీ నాలుగు సంపుటాలలో మరియు రిలీజీయన్ అండ్ హ్యూమానిటీ గా చెప్పవచ్చును.

**1.4.2 హెర్బర్టా స్పెన్సర్ (1820 -1903) :** ఆగస్ట్ కామ్టే తరువాత ఇంగ్లాండ్ దేశానికి చెందిన **హెర్బర్టా స్పెన్సర్** పేరు చెప్పుకోవాలి. ఈయన సమాజశాస్త్రం ప్రాథమిక దశలో విశేష కృషి చేశాడు. ఈయన ఆధునిక కాలంలోని గొప్ప ప్రజ్ఞావంతులైన మేధావులలో ఒక్కరు. సమాజ శాస్త్రం లోని సామాజిక నియంత్రణ, రాజకీయాలు, మతం, కుటుంబం, స్థిరీకరణం, సమూహాలు, సముదాయాలు, విజ్ఞాన సమాజశాస్త్రం మొదలైనటువంటి వివిధ విషయాలను స్పష్టంగా, న్యనస్థీకృతంగా వివరించాడు, ఆగస్టు కామ్టే భావించిన విధంగానే హెర్బర్ట్ స్పెన్సర్ సామాజిక జీవనాన్ని అధ్యయనం చేసే శాస్త్రం అవసరమని భావించి తాను చేసిన కృషి ఫలితంగా **సింథటిక్ ఫిలాసఫీ** ఇతడు **ప్రిన్సిపల్ ఆఫ్ సోషియాలజీ** అనే గ్రంథాన్ని రచించాడు. **చార్లెస్ డార్విన్ ఆరిజన్ ఆఫ్ స్పిసీస్** వల్ల స్పెన్సర్ అధికంగా ప్రభావితుడైనాడు. జీవులలో జైవిక క్రమపరిమాణం ఏర్పడే తీరులోనే సామాజిక మార్పు ఏర్పడుతుందని స్పెన్సర్ వాదం. స్పెన్సర్ తన జీవ పరిణామ సిద్ధాంతంలో సమాజాన్ని జీవితో పోల్చాడు. పరిణామ క్రమంలో సమాజాలు అల్ప స్థితి నుంచి సంక్లిష్ట సంక్లిష్ట స్థితి వరకు అభివృద్ధి చెందుతాయి. సమాజాలను ఒక జీవితో పోల్చి దానిలోని అంగాలైన సంస్థలు తమ ప్రకార్యాలను చురుకగా సమర్థవంతంగా పని చేసినప్పుడు సమాజం మొత్తం సమైక్యంగా ఉంటుందని చెప్పాడు. **సోషల్ స్టాటిక్స్, ఫస్ట్ ప్రిన్సిపల్, ది స్టడీ ఆఫ్ సోషియాలజీ** మరియు 3 సంపుటాలలో ప్రచురించబడిన **ది ప్రిన్సిపల్ ఆఫ్ సోషియాలజీ** మొదలైనవి స్పెన్సర్ ప్రధాన రచనలు.

**ఎమైల్ డర్కే హైమ్ :** ఫ్రెంచ్ సమాజ శాస్త్రవేత్త అయినా **డర్కేహైమ్** ఫ్రాన్స్ మరియు జర్మనీ లో విద్యాభ్యాసం చేశారు. ఈయన తన సమాజ అధ్యాయంలో సమాజాలను

మొత్తం యూనిట్లుగా అధ్యయనం చేయాలని నొక్కి చెప్పాడు. తన ఆత్మహత్య గ్రంధంలో ఆత్మహత్యలపై సామాజిక నిర్మతిలోని అంశాల ప్రభావం చూపుతాయని. ఆత్మహత్యలలో తేడాలు అయా సమాజంలోని సమైక్యత స్థాయిలోని తేడాలను బట్టి ఉంటాయని పేర్కొన్నారు. ఆత్మహత్యకు వ్యక్తిగత లక్షణాలే కాక సామాజిక కారణాలు ఉంటాయని భావించాడు. సమాజాలు సంక్షిప్తమయిన కొలది శ్రమ విభజన కూడా సంక్షిప్తమయి చివరకి అనియతకు దారితాస్తుంది. అంటే వ్యక్తులపై సామాజిక నియంత్రణ తన ప్రభావాన్ని కోల్పోతుంది. ఆధునిక పారిశ్రామిక సమాజంలోవైమమన్యం, ఒంటరితనం, పృధఃకరణం, మొదలైన ప్రమాదకరమైన పరిస్థితులు తలెత్తివచ్చని భావించాడు. కామ్టే మాదిరిగానే డర్కొహైమ్ కూడా సమాజ శాస్త్రం సామాజిక మార్పుకు దిశగా సూచించేదిగా ఉండాలని భావించాడు. ఈయన రాసిన గ్రంథాలలో సామాజిక శ్రమ విభజన ఆత్మహత్యలు **ఎలిమెంటరీ ఫామ్స్ రిలీజియస్ లైఫ్ ది రూల్స్ ఆఫ్ సోషిలాజికల్ మెధడ్ గ్రంధాలు** ప్రసిద్ధిగాంచినది

**మాక్స్ వెబర్** : వెబర్ జర్మనీ ఆర్థిక శాస్త్రవేత్త మరియు సమాజ శాస్త్ర వేత్త, ఈయన సమాజ శాస్త్ర అధ్యయనానికి ఒక శాస్త్రీయపరమైన ఆధారాన్ని కల్పించాడు. ఈయన పురాతన జూడాయిజమ్, చైనా మతాలు తన సమాజంలో ఉన్న మతపరమైన నమ్మకాలు గురించి అధ్యయనం చేసాడు. వెబర్ సమాజ శాస్త్రజ్ఞులందరిలో అగ్రగణ్యుడై నిర్విరామ కృషి వల్ల సమాజశాస్త్రానికి శాస్త్రస్థాయిని స్తోమతను కల్పించాడు. చారిత్రక సమాచారాన్ని విశ్లేషించాడు. సామాజిక చర్య, నిర్మతి, ప్రవర్తన, ఆదర్శ రూపం, మతాలు, ఆర్థిక విషయాలు, తులనాత్మక పరిశీలన, చారిత్రక, సామాజిక వ్యవస్థల విశ్లేషణలను వెబర్ సంపూర్ణంగా  వివరించాడు. వెబర్ జర్మనిలోని **ప్రొటెస్టాంట్స్** ఉన్న ప్రాంతాలను కాధలిక్ ప్రాంతాలతో పోల్చగా **ప్రొటెస్టాంట్స్** ఆర్థికంగా అభివృద్ధి ఉన్నారని తన **ప్రొటెస్టాంట్స్ ఎధిక్స్ అండ్ స్పిరిట్ ఆఫ్ కాపిటలిజమ్ ఆ**ధ్యయనంలో  పేర్కొన్నాడు. వెబర్ మేధో వంతమైన పనులకు సంబంధించిన విషయాలలో లెర్స్టన్ పద్ధతి ఉపయోగించి అందరి మన్నలను పొందినాడు. ఈయన సామాజిక ప్రవర్తన  పూర్తిగా వస్తుపర  ప్రమాణాలచేత విశ్లేషించబడలేదని నొక్కి చెప్పాడు. సామాజిక చర్యలు ద్వారానే వ్యక్తులప్రవర్తనను అర్థం

చేసుకోవచ్చు అని భావించాడు. వెబర్ వ్రాసిన ఇతర గ్రంధాలలో **ది దియరీ ఆఫ్ సోషల్ అండ్ ఎకనామికే ఆర్గనేజేషన్** ముఖ్యమైనది

**1.4.5 కార్ల్ మార్క్స్:** మార్క్స్ సమాజ శాస్త్రజ్ఞుడు కాకపోయినప్పటికీ ఆయన భావన సమాజశాస్త్రం మీద గొప్ప ప్రభావాన్ని కలిగించింది. ఆయన భావన సమాజ శాస్త్ర అభివృద్ధికి ఎంతో మేలు చేకూర్చింది. సమాజ పరిణామ క్రమంలో కామ్టే మరియు స్పెన్సర్ మాదిరిగా ఈయన తన భావాలను పంచుకున్నాడు. మార్క్స్ జర్మనీలో జన్మించి విద్యనభ్యసించి తరువాత చాలాకాలం లండన్ లోనే గడుపుతూ అక్కడ నెలకొన్న పరిస్థితులపై రచనలు కొనసాగించాడు. మార్క్స్ జీవితం అంతా ఒడిదుడుకులకు లోనై ప్రాన్స్ వెళ్ళినాడు. ఫ్రాన్స్ లో ఫ్రెడరిక్ ఏంగెల్స్ ను కలవటం ఆయనతో జీవితాంతము వరకు స్నేహ బంధం ఏర్పడింది. ఆ సమయంలో యూరప్ మరియు ఉత్తర అమెరికా పారిశ్రామిక విప్లవం ప్రభావానికి పూర్తిగా లోనైనాయి. మార్క్స్ రాసిన **కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టో** గ్రంధంలో శ్రమ చేసే శక్తి తప్ప ఎటువంటి వనరులు లేని పేదవారు కలసి మెలసి వారు పెట్టుబడిదారీవిధానమునకు వ్యతిరేకంగా పోరాడాలని పేర్కొన్నారు.

మార్క్స్ ప్రకారం సమాజంలో సంఘర్షణ అని వార్యమైన ప్రక్రియ సమాజంలో మార్పు ఏర్పడటానికి ఆర్థిక ఆంశాలే కారణమని పేర్కొన్నాడు. యాజమాన్య వర్గం చేసే ఆన్యాయాన్ని ఎదిరించడానికి శ్రామికులు వారితో పోరాటం సలుపుతారని చివరకి అధికారం శ్రామికులకు దక్కుతుందని మార్క్స్ పేర్కొన్నారు సమాజం సంఘర్షణ ద్వారానే ఒక దశ నుండి మరొక దశకు పరిణామం చెందుతుందని ప్రజావిప్లవం ద్వారా భూస్వామ్య వ్యవస్థ రద్దయి శ్రామిక రాజ్యం ఏర్పాటు అవుతుందని ఆయన ఊహించాడు. కమ్యూనిజంలో వ్యక్తుల శక్తి సామర్థ్యాల మేర పనిచేసే వారి అవసరాలను తీర్చుకునే వైఖరిని కనిగి వుంటారని ఈయన ఊహించాడు.

మార్క్స్ జర్మన్ తత్వవేత్త జార్జిహెగెల్ ప్రభావానికి పూర్తిగా లోనై నాడు. సమాజంలో సంఘర్షణలను తప్పనిసరిగా జరుగుతాయని వాటి ద్వారానే ప్రగతి వస్తుందని హెగెల్ భావించాడు. మార్క్స్ సంపదకు సంబంధించిన అసమాన పంపిణీ వర్గనిర్ధారణలు సమాజ అంతర్నిహిత గుణాలగా ఆయన గమనించాడు. ఆగుణాలే సమాజంలో వైరుద్యానికి మూలం. ఈ వైరుధ్యాల ఫలితమే విప్లవాత్మకమైన సామాజిక మార్పు, సామాజిక వైరుధ్య ఫలితమైన విప్లవం అవినార్యమని మార్క్స్ భావించాడు. ఆ విధంగా సమాజం లోపలే సృష్టించబడిన అట్లాంటి పరిస్థితుల నుండి ఉద్భవించే నూతన సామాజిక స్వరూపాలను మనం చూడవచ్చు. సిద్ధాంతం హేగెల్ సిద్దాంత దృక్పథాలను అనుకరిస్తూ మార్క్స్ సామాజిక వర్గాల మధ్య జరిగే సంఘర్షణలను గురించి చేసిన వివరణ సమకాలీన సమాజ శాస్త్ర సంఘర్షణ సిద్ధాంత దృకృధానికి పునాది వేసింది అని చెప్పవచ్చును. ది **కమ్యూనిస్టు మ్యానిపేస్టో మరియు దాస్ కాపిటల్** మార్క్స్ ప్రసిద్ధిగాంచిన రచనలు

పైన పేర్కొనబడిన సమాజ శాస్త్ర పురుషులందరూ యూరప్ వారే. సమాజశాస్త్రం యూరప్ లో ఆవిర్భవించినప్పటి అమెరికాలో కూడా అభివృద్ధి చెందిందని చెప్పవచ్చు పైన పేర్కొనబడిన మూల పురుషులలో పాటు **జార్జిసిమ్మెల్, విల్ ఫ్రెడ్ పేరెటో, ధర స్టైన్ వెబ్లన్, మొదటిదశలో** సమాజశాస్త్రం అభివృద్ధికి కృషి చేశారు 19 మరియు 20వ దశాబ్దంలో లెస్టర్ వార్ట్, డబ్లు.జీ సన్నర్, ఆల్ ఫ్రెడ్ విర్కాండ్, స్మాల్,గిడ్డంగ్స్, సిహెచ్ కూలే, జేమ్స్ వార్డ్, ఎల్.టిహాబ్స్, వెస్టర్ మాక్స్, చార్లెస్ ఈ ఎల్ ఫుడ్, ఇ.బి.టేలర్, బి.మాలిలో.విస్కి, మొదలగు సమాజ శాస్త్రజ్ఞులు సమాజ శాస్త్రాభివృద్ధికి కృషిచేశారు. ఇంకా సి.స్రైట్ మిల్స్, పి.ఎ పొరకిన్, డబ్లు. ఎఫ్ ఆగ్ బర్న్, ఆర్నాల్డ్ గ్రీన్ కింబాల్ యూంగ్, పి.జి.మర్థాక్. ఇఏ రాస్, కార్ల్ మాన్ హైమ్ మరియు విల్ బర్ట్ మేర్ సమాజ శాస్త్రాభివృద్ధికి కృషిచేశారు. ఈనాడు మనం ఆధ్యయనం చేస్తున్న సమాజశాస్త్రం పైన పేర్కొనిన మేదావువు కృషి ఫలితమని చెప్పవచ్చును.

సమాజశాస్త్రాన్ని మొదట అమోరికాలోని మేల్ యూనివర్శిటీలో 1876వ సంవత్సరంలో భోదన శాస్త్రంగా ప్రవేశపెట్టారు. తరువాత ప్రాన్స్, ఇండియాయ పోలాండ్, ఈజిప్టు, స్వీడన్, దేశాలలో సమాజశాస్త్రానికి విద్యసంబందమైన గుర్తింపు లభించింది.

**1.5 ముఖ్య పదాలు:**

**సమాజశాస్త్రం** : సమాజము మరియు సామాజిక ప్రవర్తన గురించిన శాస్త్రీయ బద్ధమైన అధ్యయనం.

**పారిశ్రామిక విప్లవం** : సమాజంలో ఉత్పత్తి సాధనమైన ప్రాధాన్యత పొందుట వల్లన తల్లెతే మార్పు.

**భూస్వామ్య వ్యవస్థ** : పారిశ్రామిక విప్లవం ముందు యూరప్ మరియు ఫ్రాన్స్ లో ఉన్న సామాజిక స్థిరికరణ వ్యవస్థ అక్కడ సమాజం సాధారణంగా క్లెర్జీ నోబుల్ మరియు కామనర్ గా విభజించబడి ఉండేది.

**పునరుద్ధరణ** : సమాజ గత సంస్కృతిని మరియు పూర్వవైభవాన్ని పునర్మించుట మరియు తిరిగి మేల్కొలుపుట.

**మతపరమైన మూర్ఖపు విశ్వాసం:** ప్రజలలో వారి మతం గురించి ఉండే నమ్మకం విశ్వాసం సిద్ధాంతం మరియు ఊహాజనితమైన భావం.

**పాజిటివిజం** : ఆగస్టు కామ్టే మూడు దశల సిద్ధాంతం లోని చివరి శాస్త్రీయ పరమైన దశ.

**సామాజిక నిశ్చలత** : ఆగస్టు కామ్టే ప్రతిపాదించిన సమాజ శాస్త్ర విభాగం దీని ద్వారానే సమాజం ఏవిధంగా పటిష్టంగా ఉంటాయో మరియు నశిస్తాయో ఆయన వివరించాడు.

**సామాజిక చలనం** : సమాజంలో మార్పు ఏ విధంగా వస్తుంది దాని పరిణామాలను వివరించే సమాజ శాస్త్ర విభాగం .

**జీవ పరిణామ** : సమాజాన్ని ఒక జీవిత చేసే పోలి.

**వెర్ స్టీన్** : మాక్స్ పేపర్ సమర్థించిన జీవగమనం నీతి ద్వారా దీని ద్వారా వ్యక్తి తనను తాను మరియు ప్రవర్తనను చర్యలను తెలుసుకోవటం ఇతరులకు తెలుపుతాడు.

**గతితార్కిక ప్రక్రియ** : సామాజిక సంఘర్షణా ప్రదేశాలలో సంఘర్షణాత్మక భావాలు మరియు శక్తుల మధ్య తలెత్తే ఘర్షణల క్రమం.

1.6 చదవదగిన గ్రంధాలు

Maciver and page Society

Kingsiey Davis Human Society

Harry M. Jhanson Society- A systematic introduction

Gisbert.P. Fundamentals of Sociology

Alex inkles What is Sociology

M. Spencer& Alex inkles Foundations of modam Sociology

| | |
|---|---|
| Harlambos | Society- Themes and perspectives |
| Battomore. T.B | Sociology- A Guide to problems and literature |
| Jaganatha Shama.K | Sociology an introduction |
| Vijaykrishna naidu | A Telugu Academy M A. Text Book |
| Perry and Perry | Sociology |
| Roberi Bierstedt | Social order |
| Sutherland R.L | Introductory Sociology |
| Jhon M. Shepherd | Sociology |
| Peter I.Rose and others | Sociology - Inquiring into Society |
| Richard T. Schaefer | Sociology |
| Kendal. W.F | Sociology in action introduction to sociology |
| Ian Robertson | Sociology |

## 1.7 ప్రశ్నలు

1. సమాజ శాస్త్ర ఆవిర్భావమును గురించి సమీక్షింపుము ?
2. సమాజ శాస్త్ర ఆవిర్భావంలో పారిశ్రామిక విప్లవం మరియు ఫ్రెంచి విప్లవముల ప్రాముఖ్యతలను చర్చించుము?
3. సమాజ శాస్త్రాభివృద్ధికి సమాజ శాస్త్ర మూల పురుషులు చేసిన కృషిని తెలియజేయము?

Dr. V. Venkateswarlu

## పాఠం-2

## సమాజ శాస్త్ర నిర్వచనం, స్వభావం, పరిధి

**విషయసూచిక**

**2.0 లక్ష్యాలు**

**2.1 పరిచయం**

**2.2 సమాజ శాస్త్ర నిర్వచనాలు**

**2.3 సమాజ శాస్త్ర స్వభావం**

**2.4 సమాజ శాస్త్ర పరిధి**

**2.5 ముఖ్యపదాలు**

**2.6 చదవదగిన గ్రంథాలు**

**2.7 ప్రశ్నలు**

### 2.0 లక్ష్యాలు:

వివిధ సమాజ శాస్త్ర వేత్తలు సమాజశాస్త్రానికి ఇచ్చిన వివిధ నిర్వచనాలను పరీక్షించుట.

రాబర్ట్ బైర్ స్టెడ్ ప్రకారం సమాజ శాస్త్ర స్వభావాన్ని పరీక్షించుట.

వివిధ సమాజ శాస్త్రవేత్తల ప్రకారం సమాజ శాస్త్ర పరిధిని తెలుసుకోవడం మొదలగునవి ఈ పాఠం యొక్క లక్ష్యాలు.

## 2.1 పరిచయం:

**లెస్టర్ ఫ్రాంక్ నార్డ్ మరియు విలియమ్ గ్రాహమ్ సన్నర్** సమాజ శాస్త్రాన్ని సమాజానికి సంబంధించిన శాస్త్రంగా నిర్వహించారు. అయితే సమాజశాస్త్రాన్ని నిర్వహించడం చాలా కష్టమైన విషయం. సమూహంలోని వ్యక్తి ప్రవర్తనను సమాజశాస్త్రం తెలియజేస్తుంది. సమాజశాస్త్రం వ్యక్తిని ఒంటరిగా కాకుండా సమాజంలో అతను చేసే పరస్పర చర్యలను గురించి వివరిస్తుంది. సమాజ శాస్త్రాన్ని ఒకటి లేదా రెండు వ్యాఖ్యలలో వివరించడం కష్టమైన విషయం. సమాజ శాస్త్రాన్ని సమాజ శాస్త్ర జ్ఞులు భిన్న కోణాల్లో వివిధ రకాలగా నిర్వహించారు. అయితే సమాజ శాస్త్ర వేత్తలు వెలిబుచ్చిన భావాలలో ఉన్న తేడా సమాజశాస్త్రం సంక్లిష్టతను తెలియజేస్తుంది.

## 2.2 సమాజ శాస్త్రం నిర్వచనాలు:

ప్రాకృతిక పరమైన మరియు స్థిరమైన శాసనాలకు సంబంధించిన సామాజిక దృగ్విషయాలకు సంబంధించిన చేసే వస్తుపర పరిశాలన గురించి అధ్యయనం చేసే శాస్త్రం **ఆగస్టు కామ్టే.**

సమాజ శాస్త్రం మానవ పరస్పర చర్యలను, పరస్పర సంబంధాలను స్థితిగతులను ఫలితాలను పరిశీలిస్తుంది. **గిన్స్ బర్గ్**

సామాజిక పరస్పర చర్యల వివిధ రకాలను, సామాజిక సాంస్కృతిక విషయాలను అధ్యయనం చేసే శాస్త్రము సమాజశాస్త్రము. **సారోకిన్**

సామాజిక సంబదాలను వాటి అల్లికను గురించి అధ్యయనం చేసే శాస్త్రం సమాజ శాస్త్రం **మెకైవర్**

మానవుల పరస్పర చర్యల గురించి అద్యయనం చేసే శాస్త్రమే సమాజశాస్త్రం **గిల్లిన్ మరియు గిల్లిన్**

మానవుల మనస్తత్వాలను వాటి పరస్పర చర్యలను సమాజశాస్త్రం అద్యయనం చేస్తుంది. L.T **హబ్స్**

మానవుల యొక్క సామాజిక ఆంశాలను శాస్త్రీయ బద్ధంగా అధ్యయనం చేసే శాస్త్రమే సమాజశాస్త్రం **కింబార్ యూంగ్ మరియు రేమాండ్ W మాక్**

సామూహిక ప్రవర్తణ గురించి చర్చించే శాస్త్రం సమాజశాస్త్రం--**పార్క్ మరియు బర్గెస్**

సామాజిక దృగ్విషయాలను తెలియజేసే శాస్త్రమే సమాజశాస్త్రం L.F **వార్డ్**

సామాజిక సంస్థల గురించి సమాజశాస్త్రం ఆద్యయనం చేస్తుంది. డర్క్ హైమ్ సామాజిక సమూహాలను గురించి అధ్యయనం చేసే శాస్త్రమే సమాజశాస్త్రం **హరీజాన్సన్**

సామాజిక చర్యల ఫలితాలను వివరణ పూర్వకంగా అవగాహన చేసుకోని ఒక్క గతిని నిర్ణయించడానికి చేసే ప్రయత్నమే సమాజశాస్త్రము. **మాక్స్ వెబర్**

సమాజాన్ని గురించి ఆధ్యయనం చేసే సామాన్యమైన శాస్త్రము **కింగ్స్ లీడేవిస్**

సామూహిక జీవనము గురించి చేసే శాస్త్రీయబద్ధమైన అద్యయనమే చేసే శాస్త్రము సమాజశాస్త్రము **ఆగ్ బర్న్ నిమ్ కాన్**

సామాజిక చర్య వ్యవస్థలను వాటి పరస్పర సంబదాలను అద్యయనమే చేసే శాస్త్రము సమాజశాస్త్రము **అలెక్స్ ఇంక్లేస్**

సామాజిక సంబదాలను అద్యయనమే చేసే శాస్త్రము సమాజశాస్త్రము **స్మాల్**

మానవుడు ఇతర మానవునితో కలిగిఉండే సంబదాలను గురించి అద్యయనమే చేసే శాస్త్రము సమాజశాస్త్రము **మార్షల్ జోన్స్**

సామాజిక దృగ్విషయాన్ని అధ్యయనమే చేసే శాస్త్రము సమాజశాస్త్రము **F.H గిడ్డంగ్స్**

మానవునికి అతని పరిసర ప్రాంతానికి మధ్యఉన్న సామాజిక సంబదాల పరిశీలనమే సమాజశాస్త్రము. **H.ఫెయిర్ చై ల్డ్**

పైన పేర్కొన్న నిర్వచనములను గమనించినట్లయితే సమాజ శాస్త్రవేత్తలలో భిన్నాభిప్రాయాలు గోచరిస్తున్నాయి అయితే వారిలో చాలా తేడాలు ఉన్నప్పటికీ ఈ క్రింది వివరించిన విషయాలను గురించి తమ నిర్వచనాలతో ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు

సమాజ శాస్త్రం సమాజం గురించే విశ్లేషిస్తుంది

సమాజశాస్త్రం సమూహంలోని వ్యక్తి ప్రవర్తనను తెలియజేస్తుంది

సమాజ శాస్త్రం సామూహిక జీవనాన్ని వివరిస్తుంది. సమాజ శాస్త్రం సామాజిక సంబంధాలను స్పష్టం చేస్తుంది. మరియు సమాజ శాస్త్రం సామాజిక చర్యను తెలియజేస్తోంది

**2.3సమాజ శాస్త్ర ప్రభావం :**

**సమాజ శాస్త్ర ప్రభావం పరిచయం** : సమాజ శాస్త్ర స్వభావం, పరిధి లో కూడా భేదాభిప్రాయాలు ఉన్నాయి. ఇప్పుడు సమాజ శాస్త్ర స్వభావాన్ని మరియు **రాబర్ట్ రెడ్**

**ఫీల్డ్** తన సోషల్ అర్డర్ గ్రంథంలో వివరించిన విధంగా సమాజ శాస్త్ర పరిధి గురించి చర్చిద్దాం

**సమాజ శాస్త్రం సామాన్యమైన శాస్త్రం కాదు సామాజిక మైనది:**

**వి**విధ రకాల విషయాలను చర్చించే శాస్త్రాలను వివిధ రకాలుగా విభజించవచ్చు. సామాన్యమైన విషయాలను చర్చించే శాస్త్రాన్ని సామాన్య శాస్త్రం. భౌతిక విషయాలను గురించి చర్చించే శాస్త్రాన్ని భౌతిక శాస్త్రం అని పిలుస్తాం. అయితే సామాజిక శాస్త్రం సామాజిక విషయాల ను మరియు సామాజిక విశ్వాన్ని గురించి చర్చించే సాంఘిక శాస్త్రం శాస్త్రం గా చెప్పవచ్చు

**సమాజశాస్త్రం విరపేక్షమైనది ప్రామాణికమైన శాస్త్ర కాదు:** సమాజశాస్త్రం సమాజం ఎలా ఉంది అని వివరిస్తుందే కానీ సమాజం ఎలా ఉండాలని కాని సమాజం ఏదిశలో పయనించాలనీ కానీ ఎటువంటి సిఫారసులు చేయక తటస్థంగా వుంటుది. సమాజశాస్త్రం ఏది మంచి, ఏది చెడు, ఏది తప్పు, ఏది ఒప్పు, ఇలా ఉండాలి, అలా ఉండాలి, ఇలా ఉండకూడదు, అలా ఉండకూడదు మరియు మానవ విలువలకు సంబంధించిన విషయాలను ఈకోణంలో వివరించదని **రాబర్ట్ బైర్ స్టెడ్** పేర్కొన్నాడు

**సమాజ శాస్త్రం విర్దుష్టమైనది అను ప్రయక్తమైన శాస్త్రం కాదు:**

**మా**నవసమాజం యొక్క పరిజ్ఞానాన్ని సముపార్జించటమే సమాజశాస్త్రము యొక్క ముఖ్య లక్ష్యం కానీ ఆపరిజ్ఞానాన్ని ఉపయోగించడం కాదు. నిర్దుష్టమైన శాస్త్రంగా సమాజశాస్త్రం సముపార్జించే పరిజ్ఞానం పరిపాలకులకు, శాసన నిర్మాణ కర్తలకు, ఉపాధ్యాయులకు, సంఘసేవాకర్తలకు, మరియు పౌరులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ శాస్త్రం పరిజ్ఞానంతో అనేక ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సామాజిక సమస్యలను పరిష్కరింపబడవచ్చు. అయితే సమాజశాస్త్రం స్వతహాగా అనుప్రయుక్త

మైనది కాదు. ఈ రెండు రకాల శాస్త్రాల మధ్య గల సంబంధాన్ని ఈ క్రింద పేర్కొనబడిన విధంగా మరింత స్పష్టంగా తెలుసుకొనవచ్చును

| **నిర్దిష్టమైన శాస్త్రాలు** | **అనుప్రయుక్త శాస్త్రాలు** |
|---|---|
| భౌతిక శాస్త్రం | ఇంజనీరింగ్ |
| ఖగోళ శాస్త్రం | సముద్ర ఖగోళ శాస్త్రం |
| గణిత శాస్త్రం | గణాంక శాస్త్రం |
| రసాయన శాస్త్రం | ఫార్మసీ |
| జంతు శాస్త్రం | జంతు ప్రవృత్తి శాస్త్రం |
| వృక్ష శాస్త్రం | వ్యవసాయ |
| ఆర్థిక శాస్త్రం | వ్యాపారిక పరిపాలన |
| సమాజ శాస్త్రం | సంఘ సంక్షేమ శాస్త్రం |

**సమాజశాస్త్రం అమూర్తమైనది. నిర్ధిష్టమైన శాస్త్రం కాదు :**

సమాజశాస్త్రం నిర్ధిష్టమైన విషయాలను గురించి కాకుండా అమూర్తమైన విషయాలను వివరిస్తుంది. ఉదాహరణకు సమాజశాస్త్రం ఒక ప్రత్యేక యుద్ధమును, విప్లవాన్ని గురించి తెలియజేయదు. అయితే అవి సమాజంలో సాధారణంగా మరల తలెత్తవచ్చునన్న విషయాలను, వివిధ రకాల సంఘర్షణలను గురించి వివరిస్తుంది. అదేవిధంగా సమాజశాస్త్రం ప్రత్యేక వ్యవస్థలైన ఆర్మీ వైఎంసీఏ రోటరీ ఇంటర్నేషనల్ మొదలైన విషయాలను గురించి వివరించి వివరించక వాటికి సంబంధించిన సంఘాలు వాటి లక్ష్యాలను గురించి వివరిస్తుంది. అదేవిధంగా రష్యన్ లు, బ్రిటిష్, స్పానియర్డ్స్,

ఎస్కిమోలు అని కాకుండా వారి ఆవిర్భానంలో ఉన్న తేడాలను లక్షణాలను మొదలగు విషయాలను తెలియజేస్తుంది..

**సమాజశాస్త్రం సాధారణమైనది ప్రత్యేకమైన శాస్త్రం కాదు:**

మానవ పరస్పర చర్యలు, సంఘం, ప్రకృతి, ఆవిర్భావం, సమాజం, మరియు సామాజిక సంఘాల నిర్మితికి సంబంధించిన సిద్ధాంతాలను, సాధారణ నియమాలు అవసరమని సమాజశాస్త్రం వివరిస్తుంది. చరిత్రలో ఏదో ఒక ప్రత్యేక అంశం లేదా సమాజం గురించి ఈశాస్త్రం తెలియజేయదు. సమాజంలోని వాస్తవాలను సాధారణీకరించి అవి ఏ విధంగా ఏర్పడతాయో సమాజ శాస్త్రం తెలియజేస్తోంది

**సమాజశాస్త్రం హేతుబద్ధమైన మరియు అనుభవికమైన శాస్త్రం :**

సమాజశాస్త్రం పద్ధతులు పరిజ్ఞానం అన్ని శాస్త్రీయపరమైనవవి చెప్పవచ్చు. ఇతర శాస్త్రాలలో మాదిరి సమాజశాస్త్రం కూడా తన సొంత పరిశోధనా పద్ధతులను హేతుబద్ధంగాను మరియు అనుభవికంగాను ఉపయోగిస్తుంది. దత్తాంశ విశ్లేషణ, సాధారణీకరణ మరియు అనుమితము మొదలగు విషయాలను సమాజశాస్త్రం లో తార్కికంగాను మరియు హేతుబద్ధంగాను చేయడం జరుగుతుంది.

**సమాజశాస్త్రం సాధారణమైనవి ప్రత్యేక సాంఘిక శాస్త్రం కాదు:**

**రాబర్ట్ బెయిన్ స్టెడ్** ప్రకారం సమాజంలోని మానవుల మధ్య జరిగే పరస్పర చర్యలు ముఖ్యంగా ఆర్థిక లేదా రాజకీయ లేదా మత పరమైన లేదా వినోదాత్మక లేదా చట్టపరమైనవే కానీ ప్రత్యేకమైన సామాజిక పరమైనవి కావు. కానీ కొన్ని పరస్పర చర్యలు కొంతమేరకు సామాజిక పరమైనవిగా జరుగుతాయి. మరొక విధంగా చెప్పాలంటే సమాజశాస్త్రం అన్ని మానవ పరస్పర చర్యలను గురించి ఒకే విధంగా అధ్యయనం చేస్తుంది ఈ క్రింది విధంగా చెప్పవచ్చు

| | |
|---|---|
| **ఆర్థిక** | **2 బి సి డి ఎఫ్** |
| **రాజకీయ** | **ఏ బి సి జి హెచ్ హై** |
| **మతపరమైన** | **ఏ బి సి జె కె ఎల్** |
| **చట్టపరమైన** | **ఏ బి సి ఎన్ ఎన్ వో** |
| **వినోదాత్మక** | **ఏ బి సి పి క్యూ ఆర్** |

**పైన** వివరించిన విధంగా అన్ని ఆర్థిక, రాజకీయ, మతపరమైన, చట్టపరమైన, మరియు వినోదాత్మక విషయాలలోను ఏబిసి ఒకే విధంగా ఉన్నాయి. ఇవి సామాజికపరమైన కారకాలను  కూడా ఒకే విధంగా వివరిస్తుంది. పైన వివరించిన విషయాలనన్నింటినీ (ఆర్థిక రాజకీయ మతపరమైన చట్టపరమైన వినోదాత్మక) ప్రత్యేకంగా కాకుండా సాధారణ రీతిలో వివరిస్తుంది. సమాజ శాస్త్రానికి చెదిన వివిధ తార్కిక లక్షణాలనుఈక్రింద పేర్కొనబడిన రెండు విరుద్దమైన కేటగిరీలలో చూడవచ్చును.

| | |
|---|---|
| **సామాజిక పరమైన** | **సామాన్యమైన** |
| **నిరపేక్షమైన** | **ప్రామాణికమైన** |
| **అమూర్తమైన** | **నిర్దిష్టమైన** |
| **సాధారణీకరణ** | **ప్రత్యేకీకరణ** |
| **హేతుబద్ధమైన మరియు అనుభవికమైన** | --------------- |
| **సాధారణమైన** | **ప్రత్యేకమైన** |

**రాబర్ట్ బెయిర్ స్టెడ్ ప్రకారం** సమాజశాస్త్రం సామాజిక పరమైన, నిరపేక్షమైన, నిర్దిష్టమైన, అమూర్తమైన సాదీరణీకరమైన, హేతుబద్ధమైన అనుభవికమైన మరియు సాధారణమైన శాస్త్రము.

**2.4 సమాజ శాస్త్ర పరిధి (scope of sociology):-**

**సమా సమాజ శాస్త్ర పరిధి - పరిచయం:**

ఈ శాస్త్రాన్ని అయినా శాస్త్రీయ బద్ధంగా అధ్యయనం చేయాలంటే దానికి ఒక నిర్ణీత పరిధి ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చును. అయితే సమాజ శాస్త్రవేత్తలు సమాజ శాస్త్ర పరిధిని గురించి వివిధ అభిప్రాయాలు వెలిబుచ్చారు. వివిధ శాస్త్రవేత్తలు భిన్న అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని సమాజ శాస్త్ర పరిధిని తెలియజేసే ఆలోచన విధానాలను రెండు కేటగిరీలుగా విభజించుట జరిగింది.

**1. స్పెషలిస్టిక్ లేదా ఫార్మలిస్టిక్ స్కూల్ మరియు 2. సింథటిక్ స్కూల్**

**స్పెషలిస్టిక్** స్కూల్ మానవ సంబంధాలకు సంబంధించిన నిర్ధిష్టమైన అంశాలను అధ్యయనం చేస్తుందని, ఇది ఇతర శాస్త్రాలకు భిన్నంగా ఉంటుందని తెలియజేస్తుంది. అందువల్లన ఈ స్కూల్ అభిప్రాయం ప్రకారం సమాజ నిర్ధుష్టమైన మరియు స్వేచ్ఛాయుతమైన శాస్త్రము

**సింథటిక్ స్కూల్** ప్రకారం సామాజిక పరిశోధన చాలా క్లిష్టతరమైన విషయం. నీరి ప్రకారం ప్రగతిని సాధించాలంటే సాంఘిక శాస్త్రాలు విభజన, ఆర్థిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం, చరిత్ర, మొదలగు శాస్త్రాలుగా జరగాలి, ఈ ప్రత్యేక సాంఘిక శాస్త్రాల ఫలితాలన్నింటినీ క్రోడికరించే ఒక సాధారణ శాస్త్రం అవసరమని భావించారు. ఈశాస్త్రం మానవుని జీవితంలోని సాధారణ పరిస్థితులను గురించి వివరించేదిగా వుండాలి. సమాజశాస్త్రంను ఇటువంటి సాధారణ శాస్త్రంగా పరిగణించవచ్చును.

**(1) స్పెషలిస్టిక్ లేదా ఫార్మలిస్టిక్ స్కూల్ :** జర్మనీ సామాజిక శాస్త్రవేత్తలు ఈ స్కూల్ నాయకులు, ఇందులో **వీర్ కండ్ మాక్స్ వెబర్, స్మాల్, వాన్ విస్ మరియు టీనీస్** ముఖ్యులు.

**సిమ్మెల్** సమాజశాస్త్రంను సాంఘిక శాస్త్ర శాఖలతో సంబంధం లేని స్వతంత్ర శాస్త్రమని అభివర్ణించాడు. మానవ సామాజిక సంబంధాలను అధ్యయనం చేసేదిగా ఉండాలని సూచించారు. సమాజశాస్త్రం మానవ సంబంధాలను వివిధ రూపాల్లో వివరించి విశ్లేషించే నిర్దిష్టమైన శాస్త్రమని **సిమ్మెల్** అభివర్ణించాడు.

**వీర్ కండ్** సమాజశాస్త్రవేత్త ఒక వ్యక్తికి మరొక వ్యక్తికి మధ్య ఉండే మానసిక బంధం గురించి తెలియజెప్పే ప్రత్యేక విభాగమే సమాజశాస్త్రం అని పేర్కొన్నాడు వర్తమాన సమాజాన్ని గానీయండి లేదా కాలగర్భంలో కలిసిపోయిన సమాజాన్ని గానీయండి. సమాజశాస్త్రం ఈ దృష్టితోనే పరిశీలిస్తుందని ఆయన వాదన.

**మాక్స్ వెబర్** మరికొంత స్పష్టంగా చెప్పాడు. సమాజశాస్త్రానికి ప్రత్యేకమైన ఆస్తిత్వం వుంది. సామాజిక ప్రవర్తన పై అవగాహన ఏర్పరచటం సమాజ శాస్త్ర లక్ష్యం. ఈయన ప్రకారం సమాజశాస్త్రం సామాజిక సంబంధాలను విభజించి విశ్లేషించేదిగా ఉండాలని పేర్కొన్నారు.

**స్మాల్** అనే సమాజ శాస్త్ర వేత్త ప్రతి శాస్త్రానికి పరిధి అంటూ ఒకటి ఉంటుందనని ఆ పరిధులకు లోబడే శాస్త్ర అధ్యయనం జరిగినప్పుడు శాస్త్రీయ ఫలితాలు వెలువడుతాయని పేర్కొన్నారు. సమాజ శాస్త్రానికి ఇట్లాంటి పరిధి ఉంది. సామాజిక సంబంధాలు, ప్రవర్తన విధానం, వ్యక్తి కార్యకలాపాలను సమాజశాస్త్రం పరిశీలిస్తుందని స్మాల్ వివరించాడు. **వాన్ వీస్** సమాజంలో సామాజిక సంబంధాలు అనేక రూపాలలో ఉంటాయని వాటిని గురించి సమాజ శాస్త్రం అధ్యయనం చేస్తోందని పేర్కొన్నారు.టోనిస్

సమాజానికి సంబంధాలను ఆధారంగా చేసుకుని సముదాయము మరియు సమాజం మధ్యగల బేధాలను ఆధ్యయనం చేశారు

**విమర్శ:**

**ఫార్మలిస్టిక్ స్కూల్** వెల్లిబుచ్చిన అభిప్రాయాలు ఈ క్రింది విధంగా విమర్శలకు గురియినాయి.

1. **ఫార్మలిస్టిక్ స్కూల్** సమాజ శాస్త్ర పరిధిని సంకుచితం చేసినది. సమాజ శాస్త్రం సామాజిక సంబంధాల సాధారణ రూపాలను మాత్రమే కాకుండా వాటి యొక్క పరిణామాన్ని కూడా అధ్యయనం చేయాలి

2 సామాజిక సంబంధాల రూపాలు మరియు పరిమాణాము మధ్య భేదాలను స్పష్టంగా వుండవని చెప్పవచ్చును. పరిమాణాము లో మార్పు వచ్చినప్పుడు సామాజిక రూపాలలో కూడా మార్పులు చోటుచేసుకుంటాయి. అందువల్లన ఆరెండింటిని విభిన్న ఆంశాలుగా భావించుట అర్ధరహితం.

3 నిర్ధిష్టమైన సమాజశాస్త్రాన్ని రూపొందించడం కష్టసాద్యమైన విషయం. గతంలోని ఏ ఒక్క సమాజ శాస్త్రజ్ఞుడు కూడా నిర్ధిశ్టమైన సమాజ శాస్త్రాని ఆభివృద్ధి చేయలేకపోయడాని చెప్పవచ్చు. ఏ ఒక్క శాస్త్రం స్వతహాగా పూర్తిస్థాయిలో సామాజిక ఆంశాలను ఆధ్యయనం చేయలేదని అది ఇతర శాస్త్రాల పరిజ్ఞానంతోనే సాద్యపడుతుంది. అందువల్లన వివిధ శాస్త్రాల స్వభావమును సంబందించిన ఉపగం నేడు ప్రాధ్యాన్యతను సంతరించుకుంది.

4 సామాజిక సంబందాల రూపాలను ఆధ్యయనాన్ని కేవలం సమాజ శాస్త్రమే కాదు. ఇతర శాస్త్రాల కూడా తమ కోణాలలే ఆధ్యయనం చేస్తున్నాయి.

**సింథటిక్ స్కూల్** : కేవలం సామాజిక సంబందాల దృష్టితోనే కాక మిగతా అన్ని సాంఘిక శాస్త్రాల సహకారంతో సమాజ శాస్త్ర అధ్యయనం సాగాలని **సింథటిక్ స్కూల్** అభిప్రాయం. డర్కే హైమ్, హాబ్స్, గిన్స్ బర్గ్ మరియు సారోకిన్ ఈ విభాగాల్లో ముఖ్యులు.

వీరిలో డర్కే హైమ్ విశ్లేషణను అనుసరించి సమాజ శాస్త్రాన్ని మూడు విభాగాలుగా విభజించవచ్చు. మొదటిది సామాజిక నిర్మాణ ధర్మశాస్త్రం. ఈ విభాగంలో ప్రజలకు ప్రాదేశిక పరిస్థితులకు గల సన్నిహిత సంబంధాన్ని అధ్యయనం చేస్తాం. జన సాంద్రత ఒక ప్రాంతంలో ప్రజలు విస్తరించి ఉన్న విధానం వంటి అంశాలను, వివిధ సామాజిక సంస్థలు తీరు తెన్నులను పరిశీలించవచ్చునని డర్కే హైమ్ వివరించాడు. రెండో విభాగం సామాజిక శరీర ప్రకార్య శాస్త్రం, మతం, నైతిక సూత్రాలు, న్యాయ సూత్రాలు, న్యాయసూత్రావళి, ఆర్థికజీవనం, భాషావిధానం వంటి ఉపభాగాలుగా అధ్యయనం చేస్తుంది. ఇక మూడో విభాగంలో సాధారణ సమాజ శాస్త్రం ఈవిభాగంలో సామాజిక సంబంధాలను అధ్యయనం చేయాలని డర్కే హైమ్ వివరించాడు

గ్రీన్ బర్గ్ ప్రకారం సమాజశాస్త్రాన్ని నాలుగు విభాగాలుగా విభజించవచ్చు. మొదటిది సామాజిక నిర్మాణం ధర్మశాస్త్రం. ఈ విభాగంలో జనాభా పరిమాణం, సామాజిక నిర్మితి, సామాజిక సమూహాలు మరియు సంస్థలను గురించి అధ్యయనం చేస్తాం. రెండవది సామాజిక నియంత్రణలో ఫార్మల్ మరియు ఇన్ ఫార్మల్ నియంత్రణాసాధనాలైన సాంప్రదాయాలు నీతి, మతం, చట్టం కోర్టులు, మరియు శాసనాలు సమాజంలోని వ్యక్తుల ప్రవర్తనను ఏ విధంగా నియంత్రిస్తాయో వివరిస్తుంది. మూడో విభాగం సామాజిక ప్రక్రియ వివిధరకాల సామాజిక పరస్పర చర్యలైన సహకారం, పోటి, సంఘర్షణ, సర్దుబాటు, విలీనికరణం మరియు సమైఖ్యత మొదలగు విషయాలను వివరిస్తున్నారు. ఇక నాలుగో విభాగం సోషల్ పేథాలజీ సామాజిక సర్దుబాటు అవరోధాలు మరియు దానికి

సంబంధించిన సమస్యలను మరియు అధిక జనాభా పేదరికం సమస్యలను కూడా అధ్యయనం చేస్తుంది

మరో సమాజ శాస్త్ర వేత్త హబ్ సమాజ శాస్త్రానికి మూడు విధాల ఉన్నాయని తెలిపారు మొదటిది సామాజిక అంశాలపై దృష్టి కేంద్రీకరించడం, రెండవది వివిధ సాంఘిక శాస్త్రాల నుంచి వాటి సారాంశాలను గ్రహించి సమాజశాస్త్రంలో కలిసి అధ్యయనం చేయటం. హాబ్స్ పేర్కొన్న మూడో విధి మీద సామాజిక జీవనానికి ప్రాధాన్యం ఇచ్చి పరిశీలించటం అవసరం.

**సారకిన్** వివిధ సామాజిక దృగ్విషయాల మధ్య వున్న విషయాలను సామాజిక-సామాజికకేతర అంశాల మధ్య సంబందం, సామాజిక దృగ్విషయ స్వరూపాలను సమాజ శాస్త్రంలో పరిశీలిస్తాయని చెప్పాడు. అలెక్స్ ఇంక్లెస్ సమాజ శాస్త్ర పరిధి 1. సామాజిక విశ్లేషణ 2.ప్రాథమిక జీవిత భావనలు, 3. సామాజిక ప్రక్రియలకు సంబంధించి వుంటుదని పేర్కొన్నాడు.

సమాజ శాస్త్ర పరిధి చాలా విస్తృతం అని చెప్పవచ్చు. సమాజంలో మానవుల మధ్య నిరంతరం కొనసాగే సామాజిక సంబంధాలను అధ్యయనం చేసే శాస్త్రం సమాజ శాస్త్రం ఒక్కటే. అంతర్లీవంగా సామాజిక సంబంధాలు మూల హేతువైన సామాజిక ప్రక్రియలు, సామాజిక నియంత్రణ, సామాజిక కట్టుబాట్లు,. కుటుంబ వ్యవస్థ, సామాజిక వ్యవస్థాపన, సామాజిక స్తరీకరణము, సామాజిక మార్పు వంటి ఎన్నో ఆంశాలను అధ్యయనం చేస్తుంది. వీటిని అధ్యయనం చేయడంలో సమాజ శాస్త్రం ఆసక్తిగా, పూర్తిగా, సామాజిక సంబంధాల పైనని చెప్పవచ్చు. అంటే సామాజిక సంబందాలను అవకాశం ఉన్న ప్రతి అంశాన్ని సమాజ శాస్త్రం పరిశీలించాల్సిన అవసరం ఉంది

2.5 : ముఖ్యపదాలు :

| | |
|---|---|
| **దృగ్విషం** | : మన ఇంద్రియములు ద్వారా ప్రత్యక్షింపబడే విషయం |
| **సంస్థ** | : సమాజంలోని వ్యవస్థీకృతమైన ఒక క్రమము ఉదా:- వివాహం, కుటుంబం, ఆర్థిక వ్యవస్థ రాజకీయ వ్యవస్థ మొదలగునవి. |
| **ప్రామాణిక శాస్త్రం** | : నీతి చట్టపూర్వకమైన విశయాలనుగురించి చర్చించే శాస్త్రం |
| **నిర్ధుష్ట శాస్త్రం** | : ఈశాస్త్రం ద్వారా నేర్చుకునే ప్రతీ విషయం పరిజ్ఞానం కోసమే కానీ దానిని అనువర్తింపు చేయడం కాదు. |
| **అనుప్రయాక్త శాస్త్రం** | : ఈశాస్త్రం ద్వారా పొందే పరిజ్ఞానన్ని సమాజ ప్రయోజనాలకోసం ఉపయోగించటం జరుగుతుంది. |
| **స్పెషలిస్టిక్ స్కూల్** | : సమాజశాస్త్రాన్ని ఒక నిర్ధిష్టమైన స్వతంత్రమైన శాస్త్రమని వాధించే విభాగం |
| **సింథటిక్ స్కూల్** | : సమాజ శాస్త్రాన్ని ఒక సాధారణమైన శాస్త్రమని వాధించే విధానం |
| **సాధారణమైన రూపాలు** | : కేటగిరి ప్రకారం కాకుండా అన్ని భాగాలకు వర్తించేచుంచి విషయం |

## 2.6 : చదవదగిన గ్రంధాలు


| | |
|---|---|
| Harlambos | Society- Themes and perspectives |
| Battomore. T.B | Sociology- A Guide to problems and literature |
| Jaganatha Shama.K | Sociology an introduction |
| Vijaykrishna naidu | A Telugu Academy M A. Text Book |
| Perry and Perry | Sociology |
| Roberi Bierstedt | Social order |
| Sutherland R.L | Introductory Sociology |
| Jhon M. Shepherd | Sociology |
| Peter I.Rose and others | Sociology - Inquiring into Society |
| Richard T. Schaefer | Sociology |
| Kendal. W.F | Sociology in action introduction to sociology |
| Ian Robertson | Sociology |

## 2.7 ప్రశ్నలు

1. సమాజ శాస్త్రాన్ని గురించి వివిధ శాస్త్రవేత్తల  నిర్వచనములను వివరింపుము. ?

2. సమాజ శాస్త్ర స్వభావాన్ని తెలియజేయము.?

3. సమాజ శాస్త్ర పరిధిని పరీక్షించవపుము.?

Dr. V. Venkateswarlu

# పాఠం-3

## సమాజశాస్త్రం- ఇతర సాంఘీక శాస్త్రాలతో సంబందం

విషయసూచిక

3.0 : ఉద్దేశ్యాలు

3.1 : పరిచయం

3.2 : సమాజశాస్త్రం - అర్ధశాస్త్రం

3.3 : సమాజశాస్త్రం - మనోవిజ్ఞాన శాస్త్రం

3.4 : సమాజశాస్త్రం- మానవ శాస్త్రం

3.5 : సమాజశాస్త్రం -రాజనీతిశాస్త్రం

3.6 : సమాజశాస్త్రం-చరిత్ర

3.7 : సమాజశాస్త్రం-సంఘసంక్షేమ శాస్త్రం

3.8 : ముఖ్యపదాలు

3.9 : చదవదగిన గ్రంధాలు

3.10 : ప్రశ్నలు

**3.0 ఉద్దేశ్యాలు :**

**(ఎ) సాంఘీక శాస్త్రాల ఆవిర్భావమును గిరించి తెలుసుకోవడం**

**(బి) సాంఘీక శాస్త్రాల మధ్య అవినాభావ సంబంధమును గురించి వివరించుట**

**(సి) సమాజ శాస్త్రానికి మరియు ఇతర సాంఘీక శాస్త్రాల మధ్య ఉన్న సంబంధమును పరీక్షించుట మొదలగునవి ఈపాఠము యొక్క లక్ష్యాలు**

**3.1 పరిచయం:**

జ్ఞానాన్వేషణలో మానవుడు చేసిన శాస్త్రీయ పరిశీలన మరియు విశ్లేషణ ఫలితంగా శాస్త్రాల ఆవిర్భావం జరిగింది. ఏ శాస్త్రం యొక్క లక్ష్యం అయినా జ్ఞానాన్ని సముపార్జించటమే. ఒక శాస్త్రం భౌతిక పరమైన, సామాన్యమైన, మరియు సాంఘిక పరమైన విషయాలను అధ్యయనం చేయవచ్చు. అయితే సామాజిక విషయాలను సమాజంలోని వ్యక్తి సమాజ అవినాభావ సంబంధం మొదలైన విషయాలను గురించి వివరించే నిర్దిష్టమైన శాస్త్రాన్ని సాంఘిక శాస్త్రం గా పరిగణించవచ్చు. మొదట సమాజంలోని మానవుని యొక్క ఆర్థిక రాజకీయ మరియు సామాజిక విషయాలన్నింటిని గురించి వివరించే సాంఘిక శాస్త్రం ఉండటం జగిగింది. తరువాత ఈశాస్త్రం అనేక శాస్త్రాలు గా రూపుదాల్చింది. శామ్యూల్ కోయింగ్ ప్రకారం సాంఘిక శాస్త్రాలన్నీ సాంఘిక అంశాలను అధ్యయనం చేస్తూ అవినాభావ సంబంధం కలిగి ఒక దాని మీద ఒకటి ఆధారపడి ఉంటాయి. ప్రతి సాంఘిక శాస్త్రం మానవుని ప్రవర్తనను కేంద్రీకృతం చేసుకొని అధ్యయనం చేస్తోంది. ఆర్థికశాస్త్రం మానవుడు తన జీవితావసరాలకు గాను మసుపార్జించుకునే భౌతిక విషయాలను గురించి రాజనీతి శాస్త్రం రాజ్యము మరియు

ప్రభుత్వం కల్పించే నియంత్రణ, రక్షణ మొదలగు విషయాలను గురించి వివరిస్తాయి. సమాజశాస్త్రం సామాజిక సంబంధాలను, సామూహిక విధులను అధ్యయనం చేయటానికి అవసరమైన స్వయం పద్ధతులను మరియు ఉపగమాలపై దృష్టి సారిస్తోంది.

**సాంఘిక శాస్త్రాలన్ని** మానవుని ప్రవర్తనఅంశాలకు సంబంధించి ఉంటాయి. ఈ శాస్త్రాలు ముఖ్యంగా సమాజ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, మనోవిజ్ఞాన శాస్త్రం, రాజనీతి శాస్త్రం, మానవ శాస్త్రం, చరిత్ర, మరియు సంఘ సంక్షేమ శాస్త్రాలని చెప్పవచ్చు. అయితే మానవ ప్రవర్తనకు సంబంధించి నిర్దిష్టతలు ఏమి లేవని చెప్పవచ్చును. ప్రతీశాస్త్రం ఆచారిత్రాక ఆవిర్భావం మిగతా శాస్త్రాలకు భిన్నంగా ఉంటుంది. అన్ని శాస్త్రాలపై పూర్తి పరిజ్ఞానాన్ని సాధించటం కష్టమైన విషయం. ఇయాన్ రాబర్ట్ సన్ సాంఘీక శాస్త్రజ్ఞులు మాత్రమే సాంఘీక శాస్త్రాలు ఏవిధంగా ఒక దాని పరిధిలోని అంశాలను నేరొక శాస్త్రం ఏమేరకు వివరిస్తుందో ఇది ఏవిధంగా ఉపయోగకరంగా ఉంటుదో అన్న విషయాలపై అవగాహన కలిగి వుంటారని భావించాడు. సాంఘీక శాస్త్రాలన్నింటిలోను సమాజశాస్త్రం ఆధునికతమైనది. మరియు ఈ శాస్త్ర పద్ధతులు విశ్లేషణల ద్వారా సాంఘిక శాస్త్రాలన్నీ పేరు ప్రతిష్ఠలను ఇనుమడించుకున్నాయని చెప్పవచ్చు. సమాజశాస్త్రం ఇతర సాంఘిక శాస్త్రాలతో కలిగివున్న సంబందాన్ని ఈ క్రింది విధంగా వివరించవచ్చు.

**3.2 : సమాజ శాస్త్రం -అర్థ శాస్త్రం :** సమాజ శాస్త్రం- అర్థ శాస్త్రం అవినాభావ సంబంధం కలిగిన శాస్త్రాలు అర్థశాస్త్రం, మానవుల ఆర్థిక కార్యకలాపాల గురించి అధ్యయనం చేస్తోంది. ఉత్పత్తి, వినిమయం, పంపిణీ అనేవి అర్థిక కార్యకలాపాలలో ముఖ్యమైన అంశాలు ధరల మీదసప్లయ్, డిమాండ్ ల ప్రభావం, పెట్టుబడికి పొదుపు మొత్తాల నిష్పత్తి, ద్రవ చలామణి వేగం వంటి స్వచ్ఛమైన ఆర్థిక చలాంకాల పరస్పర సంబంధాన్ని అర్థ శాస్త్రం అధ్యయనం చేస్తోంది. సమాజంలో మానవుడు తన దైనందిన సామాజిక ఆర్థిక కార్యకలాపాల గురించి వివరించుటలో ఈ రెండు శాస్త్రాలు ఎంతో దోహదపడతాయి. మానవుని ఆర్థిక కార్యకలాపాలు సామాజిక ప్రభావితం చేస్తాయని చెప్పవచ్చు. సమాజంలో వ్యక్తి ఒంటరిగా కాకుండా సామూహికంగా ఆర్థిక కార్యకలాపాలను

నిర్వహిస్తాడు. మాక్స్ వెబర్, కారల్ మార్క్స్, వెబ్లన్ మరియు పేరెటో తమ రచనలలో సమాజంలో నిర్వహించబడే ఆర్థిక కార్యకలాపాల ప్రాధాన్యతను గురించి వివరించాడు. మాక్స్ వెబర్ సామాజిక కారకాలు ముఖ్యంగా మతపరమైనవి, ఏవిధంగా ఆర్థిక కార్యకలాపాలను ప్రభావితం చేసి సమాజంలో ఒక ఒరవడిని సృష్టిస్తాయో తన ప్రొటెస్టెంట్ ఎథిక్స్ అండ్ స్పిరిట్ ఆఫ్ కాపిటలిజయ్ అధ్యయనంలో వెల్లడించారు. కారల్ మార్క్స్ వర్గవ్యవస్థను సామాజ స్థిరీకరణలను అర్థ శాస్త్ర పరి భాష లోని వివరించినాడు. మార్క్స్ ప్రకారం సమాజంలోని ఏ సమస్యకైనా సంఘర్షణకైనా అర్థిక స్వరూపాలే కీలకమైనవి.

సమాజంలోని మానవుని ఆర్థిక జీవనాన్ని ఆవిష్కరించాలంటే సమాజ శాస్త్ర సహకారం అవసరం. అయినా సమాజ శాస్త్ర సహకారం లేనిదే అర్ధశాస్త్రం ఒక్క అడుగు ముందుకు వేయలేదు. ఆర్థిక సమస్యలన్నీ సామాజిక సమస్యలతో ముడిపడి ఉన్నవే నిరుద్యోగం పేదరికం వంటి సమస్యల నిర్మూలనకు ఆ సమాజంలోనే మానవుల సామాజిక స్థితిగతులను ముందుగాన్ క్షుణ్ణంగా అధ్యాయనం చేయాల్సి ఉంటుంది. సమాజ శాస్త్రం మానవుని ఆర్థిక కార్యకలాపాల్లో సైతం సామాజిక అంశాలకు ప్రాధాన్యం ఇస్తుంది. సమాజ శాస్త్రం ఇటీవల కాలంలో ప్రాచుర్యంలోకి వచ్చింది. అయితే అర్థశాస్త్రం పురాతనమైనది

సమాజ శాస్త్రం అర్థశాస్త్రల మధ్య ఇంతటి విడదీయరాని సంబంధం ఉన్నప్పటికిని రెండు శాస్త్రాల మధ్య కొన్ని అంతరాలున్నాయి. రాబర్టు బ్రైర్ స్పెడ్ ప్రకారం సమాజ శాస్త్రం ఒక సాధారణ శాస్త్రమయితే అర్థ శాస్త్రం నిర్ధిష్టమైనది, సమాజ శాస్త్రం మానవుని సాధారణ జీవన పరిస్థితులను విశ్లేషిస్తే అర్థశాస్త్రం ఆర్థిక కార్యకలాపాలను మాత్రమే విశ్లేషిస్తుంది. సమాజశాస్త్రం అమూర్తమైన శాస్త్రం. సామాజిక అంశాలను ప్రామాణికంగా కొలవటం కష్టమైతే ఆర్థిక కార్యకలాపాలను ప్రామాణికంగా కొలవడానికి వీలు పడుతుంది

**3.3సమాజశాస్త్రం -మనోవిజ్ఞాన శాస్త్రం :**

మనోవిజ్ఞాన శాస్త్రాన్ని ప్రవర్తన శాస్త్రంగా నిర్వహించారు. ఇది ప్రధానంగా వ్యక్తికి సంబంధించిన శాస్త్రం. వ్యక్తి ప్రజ్ఞ, ఆలోచనా, అభ్యసనం జ్ఞాపక ముంచుకోవడం నిర్ణయం చేయడం మొదలైన విషయాలను అధ్యయనం చేయడంలో ఈశాస్త్రం ఆసక్తి చూపుతుంది. అంటే వ్యక్తి మానసిక విధానం అతని ప్రేరణలు జ్ఞాపకశక్తి అతని నరాల వ్యవస్థ, ఉద్రేక పూరితమైన అతని ప్రతిస్పందనలు, భావనలు భయాలు అతని మానసిక క్రమ, క్రమ రాహిత్యాలను మనోవిజ్ఞానశాస్త్రం పరిశీలిస్తోంది

ఒక వ్యక్తి ప్రవర్తన, మూర్తి మత రూపకల్పన అనేవి అతని సామాజిక పరిసరాల వల్లన ప్రభావితమవుతాయి. సమాజంలో అనేక రకరకాలు సమూహాలుంటాయి. ఒక వ్యక్తి అయా సమూహాలలో కొన్ని పాత్రల్ని నిర్వహిస్తూ ఉంటాడు. ఆ పాత్ర నిర్వహించే పద్ధతిని, అ సమూహంలో చేసే కార్యకలాపాల్ని మనోవిజ్ఞాన శాస్త్రం అద్యయనంచేస్తుంది. ఒక వ్యక్తి తాను నివసించే సమాజంలోని వివిధ రకాలైన విషయాల గురించి ఒక రకమైన అభిప్రాయాన్ని కలిగి ఉంటాడు. సామాజిక మనోవిజ్ఞాన శాస్త్రం ఈ విషయాలన్నీ కూడా అధ్యయనం చేస్తోంది సాంఘిక స్వరూప స్వభావాల్ని వాటిలో వ్యక్తులు నిర్వహించే పాత్రల పూర్వపరాల్ని సమాజంలోని వ్యక్తులు ఏర్పరుచుకున్న అభిప్రాయాలు వైఖరులు మొదలైనవాటి సామాజిక విలువల్ని, వాటిని పరిరక్షించే సంస్కృత ప్రక్రియలను సమాజ శాస్త్రం అధ్యయనం చేస్తోంది

సమాజ శాస్త్రజ్ఞుడు మరియు మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞుడు ఇద్దరు కలిసి మాత్రమే నాయకత్వం మరియు వ్యక్తి అవ్యవస్థాపక మరియు సామాజిక అవ్యవస్థాపన, నేరం, బాలనేరం, ప్రజాభిప్రాయం, సాంఘీకరణం మొదలగు అంశాలను సమర్ధవంతంగా మరియు సంపూర్ణంగానూ అధ్యయనం చేయవచ్చు. ఈ సమస్యలను పరిష్కరించటంలో మనో విజ్ఞానశాస్త్రం కీలక పాత్ర వహిస్తుంది. అందువల్లనే అనేక మంది

సామాజిక శాస్త్రవేత్తలు ఈరెండు శాస్త్రాల మధ్య అవినాభావ సంబంధం ఉందని పేర్కొన్నారు. మెకైవర్ ఈ రెండు శాస్త్రాలు ఒకదానికొకటి ప్రేరణ కలిగించేవిగా ఉంటాయని భావించాడు. మర్ఫీ సామాజిక సమూహంలో ఒక వ్యక్తి ఏవిధంగా సభ్యత్వం పొందుతాడో మరియు అతను నిర్వహించే ప్రకార్యాలను గురించి సామాజిక మనోవిజ్ఞాన శాస్త్రం అధ్యయనం చేస్తోందని వెల్లడించారు, రాబర్ట్ బైర్ సైడ్ సామాజిక మనో విజ్ఞాన శాస్త్రం, మనోవిజ్ఞానం, సమాజ శాస్త్రాల మధ్య వారధిగా పనిచేస్తుందని పేర్కొన్నారు. బొట్టోమోర్ సామాజిక మనోవిజ్ఞాన శాస్త్రం సామాజిక జీవనం యొక్క మానసిక అంశాలను గురించి చర్చిస్తుందని అభిప్రాయపడ్డారు

సమాజశాస్త్రం మనోవిజ్ఞాన శాస్త్రల మధ్య విడదీయరాని సంబంధమున్నప్పటికి కొన్ని అంశాలలో విభేదిస్తాయి. సమాజ శాస్త్రం సమాజం మరియు సామాజిక పరస్పర చర్యలను గురించి అధ్యయనం చేస్తే మనో విజ్ఞానశాస్త్రం వ్యక్తి మరియు అతని ప్రవర్తనను అధ్యయనం చేస్తోంది. సమాజ శాస్త్రం సామాజిక ప్రక్రియలను విశ్లేషిస్తే మనో విజ్ఞాన శాస్త్రం వ్యక్తి మానసిక ప్రక్రియలను విశ్లేషిస్తుంది

**3.4 సమాజ శాస్త్రం -మానవ శాస్త్రం:**

మానవ శాస్త్రానికి ఆంగ్ల పదమైన ఆంత్రోపాలజీ, ఏంత్రోపాస్, లోగోస్ అనే రెండు గ్రీకు పదాల కలయికతో ఏర్పడినది. ఏంత్రోపాస్ అంటే మానవుడు, లోగోస్ అంటే శాస్త్రం అని అర్థం. మొత్తం మీద మానవ శాస్త్రం అనే అర్థం స్ఫురిస్తుంది. సమాజ శాస్త్రానికి మానవ శాస్త్రానికి అవినాభావ సంబంధం ఉంది. ఈ రెండు శాస్త్రాల మధ్య ముఖ్య వ్యత్యాసం చెప్పుకోవాలంటే మానవశాస్త్రం చిన్నతరహా ప్రాచీన కాలపు సమాజాల గురించి వివరిస్తే సమాజ శాస్త్రం భారీ ఆధునిక పారిశ్రామిక సమాజంలోని సామూహిక పరస్పర చర్యలను గురించి వివరిస్తుంది

మానవ శాస్త్ర పరిధి విస్తృతమైనది. మానవ శాస్త్రంలో ప్రధానం గా రెండు విభాగాలు ఉన్నాయి, అవి

1 శారీరక మానవ శాస్త్రం

2సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రం

వివిధ మానవ వర్గాల శరీర నిర్మాణం గురించి, శారీరక నిర్మాణాన్ని బట్టి ఏర్పడే వివిధ రకాలైన జాతుల గురించి, వాటి పుట్టు పూర్వోత్తరాల గురించి, స్వరూప స్వభావాల గురించి మానవ జన్యు సంబంధ విషయాలను గురించి శారీరక మానవ శాస్త్రం అధ్యయనం చేస్తుంది. సామాజిక సాంస్కృతిక మానవ శాస్త్రం మానవుని ఒక సంఘజీవిగా అధ్యయనం చేస్తుంది. సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రం సాంస్కృతిక మానవశాస్త్రంగా పేరు గడించింది. సాంస్కృతిక మానవశాస్త్రం ప్రధానంగా మూడు విభాగాలుగా విభజించబడింది. అవి

**1. నర వర్గ వర్ణనా శాస్త్రం** ఈవిభాగం వివిధ సమూహాల సంస్కృతులను వివరిస్తుంది.

**2. పురావస్తు శాస్త్రం** ఈ విభాగం గత నాగరికతలను వివరిస్తోంది

**3. భాషాశాస్త్రం** ఈ విభాగం ప్రాచీనకాలం నాటి భాషల గురించి వివరిస్తుంది. హాబెల్ ప్రకారం సమాజ శాస్త్రం సామాజిక మానవ శాస్త్రం రెండూ కూడా విస్తృతార్థంలో ఒక్కటేనని వ్యాఖ్యానించాడు. పేరుపొందిన మానవ శాస్త్రజ్ఞులైన మార్గరెట్ మీడ్, రాల్ఫ్ లింటన్, రెడ్ క్లిఫ్ బ్రౌన్ మరియు మాలినో విస్కీ చేసిన పరిశోధనలు కూడా నేటి సమాజ శాస్త్రానికి అవసరం అవుతున్నాయి. కుటుంబం, వివాహం, సంస్కృతి, ఆస్తి మొదలగు వాటిపై జరిగిన మానవ శాస్త్ర అధ్యయనాలు సమాజ శాస్త్రానికి ఎంతో దోహద పడుతున్నాయి.

సమాజ, మానవ శాస్త్రాల మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ కొన్ని వ్యత్యాసాలు కూడా ఉన్నాయి. మానవశాస్త్రం సమాజంలో మానవునికి సంబంధించిన సకల అంశాలపై దృష్టి సారిస్తోంది. అంటే మానవుని రాజకీయ కుటుంబ మత సాంస్కృతిక రంగాలను కూలంకషంగా పరిశీలిస్తోంది. అయితే సామాజిక శాస్త్రానికి ఈ విషయంలో ఏకదృష్టి సమాజశాస్త్రం తన దృష్టినంతా మానవుడి సామాజిక సంబంధాల పైన కేంద్రీకరిస్తుంది మరొక వ్యత్యాసం మానవ శాస్త్రం ఆదిమ సమాజంలో మానవ సంస్కృతి ఎట్లా వుండేదోనన్న జిజ్ఞానతో చర్చిస్తోంది. సమాజ శాస్త్రం పెద్ద సమాజాలు వాటిలోని సామాజిక సంబంధాల పై దృష్టి సారిస్తే మానవ శాస్త్రం చిన్న సమాజాలు వాటిలోని వివిధ సంస్కృతులను అధ్యయనం చేస్తోంది

### 3.5 సమాజ శాస్త్రం -రాజనీతి శాస్త్రం:

సమాజంలో వ్యక్తి రాజకీయ కార్యకలాపాలను ప్రభుత్వాలు పని చేసే విధానాన్ని **రాజనీతి శాస్త్రం** పరిశీలిస్తోంది. ప్లేటో, అరిస్టాటిల్, సిసిరో, మొదలగు మేధావులు రాసిన గ్రంథాలలో సామాజిక రాజకీయాలు నిగుడీకృతమై ఉన్నాయి. మరియు రాజనీతి శాస్త్రం తొలత రాజనీతి తత్వ శాస్త్రం మరియు ప్రభుత్వ వివిధ రూపాలు అన్న రెండు విభాగాలపై దృష్టి సారించింది. రాజనీతి తత్వ శాస్త్రం ప్లేటో నుండి మారియవెల్లీ, రూసో నుండి మార్క్స్ వరకు ప్రభుత్వాలు వాటి పని తీరును గురించి వివరిస్తుంది. రెండవ విభాగం వివిధ రకాల ప్రభుత్వాలను గురించి విశ్లేషిస్తుంది. అయితే రాజనీతి శాస్త్రం ఈ రెండు విభాగాల సాన్నిహిత్య సంబంధం గురించి వివరిస్తుంది. రాజ్యం స్వరూప స్వభావాల్ని దాని అధికారాలని రాజ్యం పరిపాలన సూత్రాల్ని వివిధ రకాలైన ప్రభుత్వాల్ని అవి ఏర్పడే విధానం ప్రభుత్వ ఉపాంగాలు వివిధ వ్యవస్థల ద్వారా అది నిర్వర్తించే విధులను రాజనీతి శాస్త్రం అధ్యయనం చేస్తుంది.

రాజనీతి శాస్త్ర మరియు సమాజ శాస్త్ర అవినాభావ సంబంధం అనేది రాజకీయ సమాజశాస్త్రం అనే నూతన విభాగం ఆవిర్భావానికి దారితీసింది. రాజకీయ సమాజశాస్త్రం ప్రభుత్వాల వివిధ రాజకీయ ప్రక్రియల గురించి వివరిస్తుంది రాజనీతి మరియు సమాజ శాస్త్రజ్ఞులు ఇద్దరు కూడా న్యాయకత్వం, ప్రజాఉద్యమం, ప్రజాభిప్రాయం, ఎన్నికలు, ఓటు మరియు సామాజిక శాసనాలు అన్న అంశాలపై ఆసక్తి చూపుతున్నారు. రాజకీయ సమాజ శాస్త్రం అనేక ఆసక్తులలోనూ పనితీరులోని రాజకీయ శాస్త్రం లో భాగం పంచుకుంటుంది. రాజకీయ సమాజ శాస్త్రజ్ఞులు రాజకీయ వ్యవస్థలకు సంబంధించిన సాధారణ విషయాలను అధ్యయనం చేయడం కంటే సామాజిక వ్యవస్థలో ప్రాథమిక అంశంగా రాజకీయ ప్రవర్తనను అధ్యయనం చేయడంలో ఆసక్తి చూపుతున్నారు. ఉదాహరణ ఓటర్లు తమ ఓటును ఏవిధంగా వినియోగించుకుంటున్నారు. సమాజంలో కొంత మంది వ్యక్తులు ఇతరుల కంటే ఎక్కువగా రాజకీయాలలో ఎందుకు పాల్గొంటారు? అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి తెరవెనుక జరిగే విషయాలు ఎలా పుడతాయి? మొదలైనవి. ప్రభుత్వ విధానాలు మరియు పథకాలను రూపొందించుటకు మరియు వాటి అమలు తీరుతెన్నులను తెలుసుకోవటం గురించి సమాజ శాస్త్ర పరిశోధనలు ఉపయోగించుట నానాటికీ పెరుగుతోందని చెప్పవచ్చును. ఉదాహరణకు బలహీన వర్గాల శ్రేయస్సుకై  ప్రభుత్వం రూపొందించే విధానాలు, పథకాలు రూపొందించుటకు సమాజశాస్త్ర  అవగాహన అవసరం. అంటరానితనాన్ని నిర్మూలించుటకు ప్రభుత్వం చేసే శాసనాలు సమాజ శాస్త్ర దృష్టితో ఆలోచించి రూపొందించినట్లయితే పరిష్కార మార్గాలు సులభమవుతాయి సామాజిక సమస్యలైన పేదరికం, నిరుద్యోగం, భిక్షాటణ మరియు వ్యభిచారం మొదలైన వాటిని పరిష్కరించుటకు ఈ రెండు శాస్త్రాల విశ్లేషణ ఎంతో మేలు చేస్తుంది,

ఈరెండు శాస్త్రాల మధ్య కొన్ని వ్యత్యాసాలు కూడా ఉన్నాయి మౌలికంగా సమాజాన్ని అధ్యయనం చేసే శాస్త్రం సమాజ శాస్త్రం. అయితే రాజనీతి శాస్త్రం రాజ్యాన్ని

అధ్యయనం చేసే శాస్త్రం, సమాజ శాస్త్రం వ్యక్తిని సామాజిక జీవిగా పరిగణిస్తుండగా రాజనీతి శాస్త్రం రాజకీయ సంస్థను ఒక సామాజిక సంస్థ గా అధ్యయనం చేస్తూ వ్యక్తిని రాజకీయ జీవిగా పరిగణిస్తోంది. సమాజ శాస్త్రవేత్తలు మాక్స్ వెబర్, రాబర్టు మిచెల్స్ మొదలగు వారు రాజనీతి శాస్త్రాన్ని కి ఎంతో సేవ చేశారు.మాక్స్ వెబర్ తను అందించిన ఉద్యోగస్వామ్యము ద్వారా ఎంతో పేరు గడించారు.

**3.6 సమాజశాస్త్రం చరిత్ర :**

చరిత్ర ద్వారా గడిచిన కాలాన్ని అధ్యయనం చేయవచ్చు. గడిచిన కాలం లో జరిగిన సంఘటనల వరుస క్రమాన్ని చరిత్ర విశదీకరిస్తుంది. అంతేకాకుండా చరిత్ర గడిచిన కాలంలో అయా సమాజాల సంస్కృతి స్వరూప స్వభావాలను తెలియజేస్తోంది సమాజంలోని గత అనుభవాలను చరిత్ర ద్వారా పునర్మించవచ్చు. హోవర్డ్ అనే సమాజ శాస్త్రవేత్త చరిత్ర అంటే గతకాలపు సమాజ శాస్త్రమని, సమాజ శాస్త్రం అంటే నేటి చరిత్ర అని వ్యాఖ్యానించారు. పూర్వకాలపు విషయాలను చరిత్రకారులు రికార్డులలో క్రమ పద్దతిలో మరియు శాస్త్రీయ బద్దమైన రీతిలో నమోదు చేస్తారు.

చరిత్ర ఒక నిర్దిష్టమైన శాస్త్రం, చరిత్ర సామాజిక సంఘటనలను నిశితంగా పరిశీలిస్తోంది. ఉదాహరణకు ఫ్రెంచి విప్లవంకు దారితీసిన పరిస్థితులు విప్లవ ఫలితంగా తలెత్తిన పరిణామాలు మొదలగు విషయాలను క్షణ్ణంగా పరిశీలిస్తోంది. చరిత్ర ద్వారా రెండవ ప్రపంచ యుద్ధం గురించి అమెరికా స్వాతంత్ర పోరాటం గురించి జరిగింది జరిగినట్లుగా తెలుసుకోవచ్చు కానీ సమాజశాస్త్రం ఒక అమూర్తమైన శాస్త్రం, సమాజశాస్త్రం చరిత్ర వలే నిర్దిష్టమైన రీతిలో కాకుండా రెండో ప్రపంచం గురించి అమెరికా స్వాతంత్ర్య పోరాటాల గురించి ఉదాహరణలు రూపంలో సంఘర్షణల గురించి అమూల్యమైన రీతిలో వివరిస్తోంది

చరిత్ర పూర్వ కాలంలో ఉన్న రాజకీయ ఆర్థిక సామాజిక సాంస్కృతిక పరిస్థితుల గురించి నిశితంగా పరిశీలన చేస్తోంది. చరిత్ర లోని ముఖ్య ఘట్టాలు అర్థం కావాలంటే సమాజశాస్త్రాన్ని ఆశ్రయించాల్సిందే, అంటే ఘటనల వివరాలను సమాజశాస్త్రం చరిత్ర నుండి స్వీకరిస్తుంటే ఘటనలనే పద్యాన్ని విశ్లేషణను చరిత్ర సమాజ శాస్త్రం నుంచి గ్రహిస్తుంది. ఏదైనా సమాజ స్వరూపం అవగతం కావాలంటే రెండు కోణాల నుంచి అధ్యయనం అవసరం. సామాజిక పరిశీలనను ప్రక్కకు పెట్టి కేవలం సంఘటనలు, తేదీలను తెలుసుకొన్నంత మాత్రాన ఒరిగేదేమీ ఉండదు. సమాజము మరియు దానిలోని సంస్థలు కాలానుగుణంగా పరిణామం చెందినవే చరిత్ర. ఈ పరిణామం ఏవిధంగా జరిగిందో తెలియజేస్తోంది. సమాజశాస్త్ర పరిశోధనలో చారిత్రాక పద్ధతి ఎంతో ఉపయోగకరమైనది.

### 3.7 సమాజశాస్త్రం- సంఘ సంక్షేమ శాస్త్రం :

సమాజశాస్త్రం, సంఘ సంక్షేమ శాస్త్రం రెండూ ఒక్కటేనని సాధారణంగా భావిస్తుంటారు. అయితే ఈ రెండు శాస్త్రాల మధ్య స్పష్టమైన తేడాలున్నాయి. సమాజశాస్త్రం అభ్యసనమునకు సంబంధించినది కాగా సంఘ సంక్షేమ శాస్త్రం శిక్షణకు సంబందించినది. సమాజశాస్త్రం నిర్దిష్టమైన శాస్త్రం మరియు సంఘ సంక్షేమ శాస్త్రం శాస్త్రం అనువర్తిత శాస్త్రమని చెప్పవచ్చును. సంఘ సంక్షేమ శాస్త్రం ను సమాఖ్యమైన, నిరంతరమైన మరియు అవసరాలలో ఉన్న వ్యక్తులు గురించి పాటుపడే శాస్త్రంగా పేర్కొనవచ్చు. సంఘ సంక్షేమ ఆరవ అంతర్జాతీయ సమావేశం సంఘ సంక్షేమ శాస్త్రాన్ని ఆరోగ్యకరమైన వాతావరణమును నెలకొల్పేందుకు సమాజంలో ఉన్నటువంటి సంస్థల ద్వారా వ్యక్తులు తమ శక్తిసామర్థ్యాలను పెంపొందించుకునేందుకు వారిని సమర్థులుగా చేసే ప్రక్రియగా నిర్వహించేను

ప్రజలను సమీకరించి వారిని వివిధ చర్యలలో అధికంగా పాల్గొనేలా చేయటం వలన సామాజిక మార్పుకు దారితీసే సంస్థీకరణ మరియు సాంఘీకరణ ప్రక్రియలను జరపటం సంఘ సంక్షేమ శాస్త్రం యొక్క ముఖ్య అంశం.

సంఘ సంక్షేమ శాస్త్రం నిరోధకరమైన మరియు అభివృద్ధి సూచకంగా ఉండాలని భావిస్తారు. సాంప్రదాయబద్ధంగా ఈ శాస్త్ర ప్ర కారాలను గమనించినట్లైతే వ్యక్తిగత మరియు సామాజిక వనరులను సమీకరించుకుంటూ సామాజిక వికార్యాలను నిరోధించు కుంటూ కోల్పోయిన శక్తి సామర్ధ్యాలను కూడా గట్టుకోవడంగా చెప్పుకోవచ్చు. మొదటి సంక్షేమ శాస్త్రం సామాజిక సంస్కరణలు మరియు సామాజిక మార్పు అవసరాన్ని గుర్తించి సమాజ సమైఖ్యతకు నిరోధక చర్యలను సంబందించి ఉండేది. అయితే ఈ శాస్త్రం నిరోధక చర్యలకు మాత్రమే పరిమితమైందని కొందరి భావన. సామూహిక అవసరాలను గుర్తించి లక్ష్యాలను సాధించుటకు శాస్త్రీయ పద్ధతులను ఈ శాస్త్రం అవలంభిస్తుంది. ఒక వ్యవస్థ పనితీరు బాగుండటానికి సామాజిక ఇంజనీరింగ్ మానవ వనరుల సమీకరణ మరియు మానవ వివిధ కార్యకలపాల మేనేజ్మెంట్ రూపంలో సంఘ సంక్షేమ శాస్త్ర ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పవచ్చు. వ్యక్తి సేవ పద్ధతి మరియు సామాజిక సేవ పద్ధతుల ద్వారా వృత్తి పరమైన నైపుణ్యాలను పెంపొందించి సామాజిక సమస్యలను పరిష్కరించవచ్చు.

అయితే పై విషయాలకు భిన్నంగా రాబర్ట్ బైర్డ్ స్టెడ్ సమాజ శాస్త్ర తక్షణ లక్ష్యం మానవ సమాజ పరిజ్ఞానాన్ని సముపార్జించుకోవడమేకానీ దానిని అమలులో పెట్టడం కాదని వ్యాఖ్యానించాడు. సమాజశాస్త్రం ఒక నిర్దిష్టమైన శాస్త్రంగా సముపార్జించుకున్న పరిజ్ఞానం సంఘసేవ కార్యకర్తలకు, ఉపాధ్యాయులకు, పరిపాలకులకు, పౌరులకు ఉపయోగకరంగా ఉంటుంది. అయితే పరిజ్ఞానం ద్వారా సోషల్ వర్క్ సామాజిక సమస్యలను పరిష్కరించుకుంటూ సమాజాన్ని ఒక ఆర్డర్లో ఉంచుతుంది. అయితే పరిశోధనలలో

వస్తున్న మార్పులను బట్టి సమాజ శాస్త్రజ్ఞులు మరియు సంఘ సంక్షేమ శాస్త్రజ్ఞులు కలిసి సమాజంలోని సామాజిక సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తారని చెప్పవచ్చు.

**3.8 ముఖ్యపదాలు:**

**సాంఘీకశాస్త్రాలు** : మానవ ప్రవర్తణ యొక్క వివిధ అంశాలనుఅధ్యయనం చేసే సంబదిందిత సముధాయ శాస్త్రాలు

**ఉత్పాదక కారకాలు** : సమాజంలో ఉత్పత్తికి దోహదపడే కారకలైన భూమి, శ్రమ, మూలధనం మరియు వ్యవస్థాపన

**సామాజిక మనోవిజ్ఞానశాస్త్రం** : మానవ ప్రవర్తపై సమాజ ప్రభావాన్ని గురించి అధ్యయనం చేసే శాస్త్ర విభాగం.

**ఎథ్నోగ్రాఫర్** : మానవ సంస్కృతిపై అధ్యయనం చేసే వ్యక్తి

**పౌరపాలనా వ్యవస్థ** : సమాజంలో ఉండే కాజకీయ సంస్థలు, మరియు ప్రక్రియలు

**చారిత్రాత్మక పద్దతి** : గతానుభవాలనుపయోగించి ప్రస్తుత పరిస్థితిని తెలియజేసే విశ్లేషణా పద్దతి.

**సంఘ సేవాకార్యకర్త** : సమస్యలలో వుండే వ్యక్తులకు సహాయం చేయడానికిశిక్షణ పొందిన వ్యక్తి

## 3.9: చదవదగిన గ్రంధాలు

| | |
|---|---|
| Harlambos | Society- Themes and perspectives |
| Battomore. T.B | Sociology- A Guide to problems and literature |
| Jaganatha Shama.K | Sociology an introduction |
| Vijaykrishna naidu | A Telugu Academy M A. Text Book |
| Perry and Perry | Sociology |
| Roberi Bierstedt | Social order |
| Sutherland R.L | Introductory Sociology |
| Jhon M. Shepherd | Sociology |
| Peter I.Rose and others | Sociology - Inquiring into Society |
| Richard T. Schaefer | Sociology |
| Kendal. W.F | Sociology in action introduction to sociology |
| Ian Robertson | Sociology |

## 3.10 ప్రశ్నలుః

1. వివిధ సాంఘీక శాస్త్రాల మద్య సంబంధమును వివరింపుము?

2. సమాజశాస్త్రానికి సాంఘీక శాస్త్రాలతో గల సంబంధమును చర్చించుము ?

Dr. V. Venkateswarlu

# పాఠం-4

# సమాజము

విషయసూచిక

4.0 లక్ష్యాలు

4.1 పరిచయం

4.2 సమాజ-నిర్వచనం

4.3 సమాజము-మౌళికాంశాలు

4.4 సమాజము-లక్షణాలు

4.5 సమాజము- అవిర్భావం

4.6 జంతు మరియు మానవ సమాజాల మధ్య గల తేడాలు

4.7 సమాజము-రకాలు

4.8 సారంశం

4.9 చదవదగిన గ్రంధాలు

4.10 ప్రశ్నలు

## 4.0 లక్ష్యాలు:

సమాజమును నిర్వచించడం

సమాజ లక్షణాలను గురించి తెలుసుకోవడం

సమాజ స్వభావం మరియు ఆవిర్భావం గురించి చర్చించడం

సమాజ ప్రకార్యాలను గురించి అధ్యయనం చేయడం

సమాజము యొక్క వివిధ రకాలను మరియు మానవ సమాజం మరియు జంతు సమాజముల మధ్య తేడాలను గురించి తెలుసుకోవడం ఈ పాఠం యొక్క ముఖ్య లక్ష్యాలు

## 4.1 : పరిచయం

మానవుడు సంఘజీవి మానవుని యొక్క జననం మరియు మరణం రెండు కూడా సమాజంలోని జరుగుతాయి. సామాన్యంగా ఒంటరిగా నివసించడు. మెకైవర్ సమాజాన్ని సామాజిక సంబంధాల అల్లికగా వర్ణించాడు. సమాజమును వివిధ రకాలైన సమూహాలైన కుటుంబాలు సామాజిక వర్గాలు , లైంగిక, మరియు వయస్సు, సమూహాలు, సంస్థలు, సంఘాలు, సముదాయలు మిశ్రమముగా చెప్పవచ్చును. సమాజంలో విభిన్న వృత్తులు కులాలు, మతాలు, భాషలు, జాతుల వ్యక్తుల ఉండి వారు సామాజిక సంబంధాలను కలిగి ఉంటారు, సమాజం పునరుత్పత్తి ద్వారా కొత్త వ్యక్తులను తీసుకురావడం వ్యక్తుల యొక్క సాంఘీకీకరణ వారిలో విలువలనుస భాద్యతలను చొప్పించడం వారి భౌతిక అవసరాలను తీర్చడం మొదలగు ప్రకార్యాలను కూడా నిర్వహిస్తుంది. సమాజంలోని ప్రతి విభాగం స్వతంత్రమైన యూనిట్ గా ఉండి అది ఇతర భాగాల మీద ఆధార పడుతూ సమాజాన్ని సమతూకంలో ఉంచుతుంది. ఈ విధంగా ఆధారపడటం వలన సంస్థలు, సమూహాలు

మరియు వ్యక్తుల మద్య సామాజిక సంబదాల వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది. ఈ సామాజిక సంబంధాల వలన సామాజిక సమైక్యత మనమంతా ఒకటే అన్న భావన, సామాజిక నియంత్రణ, క్రమశిక్షణ, సామాజిక వ్యవస్థాపన మరియు పునర్ వ్యవస్థాపక సమాజంలో పెంపొందుతాయి. మానవ సమాజం నిరంతరమైన మార్పులు చెందుతున్న నిరంతరం కొనసాగే వ్యవస్థ. దానిలో సభ్యులైన వ్యక్తులు పుడుతుంటారు. మరణిస్తుంటారు. కానీ సమాజం శాశ్వతంగా కొనసాగుతూ ఉంటుంది. మానవ సమాజం అనగా దాని సభ్యులైన వ్యక్తుల మధ్య సామాజిక సంబంధాల అల్లిక అని అర్థం. అయితే ఈ సంబందాలు కొన్ని సామాన్యంగా ఉంటాయి. మరికొన్ని సంక్లిష్టంగా ఉంటాయి. అదే విధంగా కొన్ని తాత్కాలికంగా ఉంటాయి, మరి కొన్ని శాశ్వతంగా ఉంటాయి, సామాజిక సంబంధాలను అర్థం చేసుకోవడం ద్వారా సమాజాన్ని అర్థం చేసుకోవచ్చు

## 4.2: సమాజం- నిర్వచనం

**మైక్రె వర్** అంటే సామాజిక శాస్త్రవేత్త నిర్వచనం ప్రకారం మానవ సమాజమనగా ప్రమాణాలు, ఆచారాలు, ధర్మాలు, విధానాలు ఉన్న వ్యవస్థ. ఇది మానవ ప్రవర్తనను స్వేచ్ఛను అదుపులో ఉంచుతుంది. నిరంతరము పరివర్తన చెందడం దీని స్వభావం

**గిడ్డింగ్స్** అభిప్రాయం ప్రకారం సముదాయకమైన ప్రయోజనాల కోసం అభిప్రాయ సామరస్యమున్న వ్యక్తులు ఒకరినొకరు గుర్తించి కలసిమెలసి పనిచేయడమే సమాజము.

**లాఫియర్** అనే సామాజిక శాస్త్రవేత్త నిర్వచనం ప్రకారం కేవలం కొంతమంది వ్యక్తుల సముదాయం కాదు వారి మధ్య నిరంతరం నెలకొని ఉండే పరస్పర చర్యల ప్రమాణ సంక్షిప్త స్వరూపం అని అర్థం.

**డ్రెజ్లర్** ఒక ప్రత్యేకమైన నిరంతర జీవన విధానాన్ని లేదా సంస్కృతిని కలిగి తమను ఒక ఐక్య జాతిగా భావించుకునే ప్రజలతో కూడినదే సమాజమని నిర్వహించినాడు.

**లీకాక్** అభిప్రాయం ప్రకారం సమాజం అంటే కేవలం వ్యక్తుల మధ్య నెలకొని ఉండే రాజకీయ సంబదాలు కాదు. ఆసమాజంలోని వ్యక్తుల మధ్య ఏర్పడ్డ సంబంధాలన్నింటిని కలిపి సమాజంగా చెప్పుకోవచ్చును

**జాన్ ఎఫ్ క్యూబర్** ఎక్కువ కాలం కలసి మెలసి ఉండి సామూహిక సభ్యులు వ్యవస్థీకృతమవుతారు. సాధారణంగా వీరంతా ఒక యూనిట్ సభ్యులు గా భావిస్తూ మిగతా యూనిట్ల కన్నా తమను తాము భిన్నంగా భావిస్తారు.

**4.3 : సమాజము మౌలిక అంశాలు**

**1. ఇచ్చిపుచ్చుకునే ధోరణి**

వ్యక్తులలో ఇచ్చిపుచ్చుకునే ధోరణి వారి మధ్య సంబంధాలను పెంపొందిస్తుంది. వివిధ వ్యక్తుల మధ్య సంబదాల స్వభావం మానవుడు, ఆహారం, నిప్పు, పొగ మొదలగు వాటిలో సామాజిక అంశంగా ఉండకపోవచ్చు. ఎందువల్లనంటే ఇక్కడ మానసిక పరమైన అంశం లోపించింది. మానసికాంశం లేకుండా సామాజిక సంబంధాలు అర్థవంతంగా మనజాలవు.

**2. ఏకరూపత- వైవిద్యం**

సమాజంలో ఏకరూపత- వైవిద్యాలు ముఖ్యమైనవి. ఒక సమాజంలోని ప్రజలు అందరికీ ఒకే రకమైన సంస్కృతి సామాన్య స్వభావాలుంటాయి. ఇంచుమించు ఒకే విధమైన జీవనవిధానం రూపొందుతుంది ఇటువంటి విషయాలలో సమాజంలో ఏకరూపత ఉంటుంది. మరొక ప్రక్క అదే సమాజంలో వైవిద్యం ఉంటుంది. సమాజ వికాసానికి వ్యక్తుల శ్రేయస్సుకు ఈవైవిద్యం ఉండాలి. వ్యక్తుల శక్తి సామర్ధ్యాలలో వైఖరులు సాధారణంగా వైవిద్యాలుంటాయి, కుటుంబంలో లింగపరమైన వైవిద్యాలు కూడా ఉంటాయి, ఎఫ్ హెచ్ గిడ్డింగ్ conscIousness of kind మీద సమాజం ఆధారపడి

ఉంటుందని భావించాడు. అయితే సమాజానికి ఏకరూపత మరియు వైవిద్యం రెండు కూడా అవసరమే.

**3. పరస్పర ఆధారం**

సమాజంలో ఏకరూపత మరియు వైవిద్యంతోపాటు వ్యక్తులు, సమూహాలు, సంస్థలు మొదలగునవి పరస్పరం ఒకదాని మీద మరొకటి ఆధారపడి వాటి ప్రకార్యాలను నిర్వహిస్తాయి.

**4.. సహకారం**

సహకారం అనునది సమాజానికి ఉన్న మరొక ముఖ్య అంశం. మానవుడు తన తోటివారితో వారి సహకారంతో జీవించవలసి ఉంటుంది. ఈ విధమైన సహకారం లేనిదే మానవుడు సమాజంలో నివసించలేడు. ఈ సహకారం అనునది వ్యక్తి పుట్టిన దగ్గర నుండి మరణించేవరకు తప్పనిసరి అయ్యింది. ఈ సహకారం సమాజాలు అభివృద్ధి చెందుతాయి. దీని ద్వారానే వ్యక్తులు తమ భౌతిక అవసరాలను కూడా తీర్చుకుంటారు. దీని ద్వారానే వ్యక్తులు తమ భౌతికవసరాలను కూడా తీర్చుకుంటారు.

**4.4 సమాజము లక్షణాలు :**

**1. నిన్నే తమైన భూభాగము**

ఒక్కొక్క సమాజమునకు ఒక్కొక్క నిర్ణీత భూభాగం ఉంటుంది ఈ విధంగా ఒక నిర్ణీత ఎల్లలు గల ప్రదేశంలో నివసించే ప్రజలకు సంఘటిత భావం ఏర్పడుతుంది. అయితే సంచార చేసే సంచార జాతులను తెగలకు ఇటువంటి ప్రదేశం ఉండదు. అయినప్పటికీ ఎప్పుడూ వారు నివసించే ప్రదేశాన్ని బట్టి అదే సమాజం గా భావిస్తారు. ప్రతి భౌగిలిక ప్రదేశంలో అనేక సహజ వనరులు ఉంటాయి. నదులు, కాలువలు, సముద్రతీరము,

మొదలగునవి ప్రకృతి సిద్ధమైన వనరులు. ప్రజలు ఈ వనరులను ఉపయోగించుకుని జీవన విధానాలు ఏర్పరచుకుంటారు

## 2 జనాభా

మానవ సమాజంలో విభిన్న సమూహ ప్రజలైన చిన్న వయసు సమూహాలు పిల్లలు, పెద్దలు, స్త్రీలు. పురుషులు, ఉంటారు. సమాజంలో జననం పెరుగుదల అభివృద్ధి మరణం జరుగుతూ ఉంటాయి. మరణం మరియు వలసపోవటం వలన జనాభా పరిణామణం తగ్గుతున్నప్పటికీ అది జననాలు మరియు వలస వచ్చే వ్యక్తుల చేత పూరింపబడుతుంది.

## 3 సామాజిక పరస్పర చర్యలు

సమాజంలోని వ్యక్తుల మధ్య సామాజిక పరస్పర చర్యలు జరుగుతుండాలి. సహజీవనం పై ఆధారపడినప్పుడు పరస్పర సామాజిక చర్యలు తప్పనిసరి. వీటి ద్వారా వ్యక్తుల అవసరాలు తీరుతాయి. ఈ సామాజిక పరస్పర చర్యల వలన వ్యక్తులలో సామాజిక సంబంధాలు పెంపొందుతాయి. శ్రమ విభజన ఫలితంగా సమాజంలోని వ్యక్తుల మధ్య పరస్పర సంబంధాలు మరియు పరస్పర ఆదారం పెంపొందుతాయి. తద్వారా ఐక్యత మరియు సమైక్యత అభివృద్ధి చెందుతుంది.

## 4 విస్తృతమైన సంస్కృతి

ప్రతీ సమాజానికి ఒక విలక్షణ సంస్కృతి ఉంటుంది. ఎప్పుడైతే కొంతమంది వ్యక్తులు నిర్థిష్ట భౌగోళిక ప్రాంతంలో నివశిస్తున్నారో వారి మధ్య శాశ్వత సామాజిక సంబందాలు ఏర్పడ్డాయో అప్పుడు వారితో జీవనవిధానం రూపొందుతుంది. ఈ సంస్కృతి ద్వారానే విభిన్న సమూహాలవారు తమ అవసరాలను తీర్చుకుంటూ జీవనాన్ని గడుపుతారు. తరతరాలుగా సహజీవనం చేస్తున్నందువల్ల ఉమ్మడి సంప్రదాయాలు, విశ్వాసాలు సమోజిక కట్టుబాట్లు, విలువలు, కళారూపాలు, విద్యావిధానం నైతిక వర్తన ఏర్పడుతాయి.

వీటనన్నిటిని కలిపి ఆ సమాజ సంస్కృతి గా ముద్ర వేస్తాం. ఇది మానవ నిర్మితం. ఒక సమాజమునకు మరొక సమాజానికి సంస్కృతిలో తేడాలుంటాయి. ఉదాహరణకు భారతదేశ సంస్కృతి రష్యా దేశ సంస్కృతికి భిన్నంగా ఉంటుంది. ఈ భిన్నత్వం వారి భాష, ఆహారపు అలవాట్లు, బట్టలు వేసుకునే తీరు, నీతులు, జానపదరీతులు మొదలగు వానిలో ఉంటుంది. సంస్కృతే మానవునికి జంతువుకు మధ్య ఉండే ప్రధానమైన తేడా ఈ సంస్కృతి ఒక తరం నుండి మరో తరానికి వ్యాప్తి చెందుతుంది. అయితే ఒక్కొక్క తరంవారు సంస్కృతిలో కొన్ని మార్పులు చేర్పులు చేసుకోవచ్చు

### 5 స్వతంత్రత

సమాజము ఇతర సమూహం యొక్క ఉపసమూహం కాదు. ఒక్కొక్క సమాజంలో ప్రజలు ఎక్కువ కాలం పాటు అదే సమాజంలో ఉండటానికి ఇష్టపడుతుంటారు. ప్రజలు పరస్పర చర్యలు సమాజం చుట్టూకాని లేదా ఆ సమాజంలో మిగిలిన సాంఘిక వ్యవస్థ ల చుట్టూ తిరుగుతుంటాయి

### 6 ప్రత్యుత్పత్తి

సమాజంలో కొత్త సభ్యులు రావడానికి అంటే ప్రత్యుత్పత్తికి సమాజం ఆమోదించిన పద్ధతుల ద్వారా వీలు కల్పిస్తుంది. సాధారణంగా అన్ని సమాజాల్లోనూ వివాహ వ్యవస్థ ద్వారా వ్యక్తులు లైంగిక స్వేచ్ఛ పొందుతారు. సంతానాన్ని పొందేందుకు అర్హత సంపాదించుకొంటారు.

### 7 సామాజిక వ్యవస్థ

సామాజిక వ్యవస్థ అనగా సమాజంలోని వ్యక్తుల లేదా వివిధ భాగాల అమరిక. ఉదా: కుటుంబం, చర్చి, కళాశాల, కర్మాగారం, రాజకీయ సమూహం, సముదాయం మొదలగు వాటిని సామాజిక వ్యవస్థకు ఉదాహరణలుగా చెప్పవచ్చు. వ్యక్తుల లేదా వివిధ భాగాలు

పరస్పర సంబంధాలు కలిగి ఉండి, పరస్పర ఆధారఫలితంగా ఉంటాయి. లక్షసాధనకై అన్నీ కూడా పనిచేస్తాయి. ఈ విధమైన వ్యవస్థలోని సభ్యులందరూ వారి వారి పాత్రలను బట్టి తమ బాధ్యతలను నిర్వహిస్తారు

**సమాజము -స్వభావం**

సమాజం అమూర్తమైనది. కాబట్టి అది సామాజిక సంబంధాలు, ఆధారాలు, చట్టాలు మరియు ఇతర అంశాలను ఆధారంగా చేసుకొని రూపొందుతుంది. వ్యక్తుల మధ్య సాధారణంగా మంచి చెడు సరైన సరికాని సంబంధాలన్న చోట సమాజం ఆవిర్భవిస్తుంది. అయితే ఈసంబందాలకు ఒక మూర్తమైన రూపం ఉండదు. సమాజాన్ని మానవ సంబంధాలను సమూహంగాను వివిధ ప్రక్రియలుగాను పరస్పర చర్చలచేత జీవిస్తూ అభివృద్ధి చెందేదిగాను నిర్వహించవచ్చు.

క్లుప్తంగా చెప్పాలంటే సమాజాన్ని సామాజిక సంబంధాల అల్లికగా చెప్పవచ్చును. అయితే దీనికి ఒక నిర్ణీతమైన భౌగోళిక ప్రదేశం సాధారణంగా అవసరం లేదు. సమాజంలో ఒక దాని కంటే ఎక్కువ సముదాయాలుంటాయి. సముదాయ భావన సమాజానికి ఉండదు. ఉమ్మడి లక్ష్యాలు, ఆశయాలు సమాజ సభ్యులకు ఉండవలసిన అవసరం లేదు. వ్యక్తులలో సహకారం మరియు పోటి రెండు కూడా ఉంటాయి

**4.5: సమాజం -ఆవిర్భావం**

సమాజం ఆవిర్భవాన్ని తెలియజేసే సిద్ధాంతాలలో అనేకం ఉన్నాయి

**1 దైవదత్త ఆవిర్భావ సిద్దాంతం**

ఈ సిద్ధాంతం ప్రకారం సమాజాన్ని దేవుడు సృష్టించాడు. ప్రపంచంలోని మిగతా వస్తువులు ప్రాణులవలే సమాజాన్ని కూడా దేవుడు సృష్టించాడు

## 2 శక్తి సిద్ధాంతం

ఈ సిద్ధాంతం ప్రకారం అధిక శారీరక శక్తులు ఫలితంగా సమాజం ఆవిర్భవించింది. బలహీనునిపై బలవంతుడు విజయం సాధించటంతో సమాజం ఆవిర్భవించింది.పురాతన కాలంలో కూడా శారీరక బలశాలి ఇతరులపై అధికారాన్ని చలాయిస్తూ వారిపై పూర్తి నియంత్రణను కలిగి ఉండేవారు. ఇటువంటి భయాందోళనలో వున్నటువంటి వ్యక్తులు కలసి మెలసి ఉండాలని కోరుకోవడం తో సమాజం ఆవిర్భవించింది

## సామాజిక ఒడంబడిక సిద్ధాంతం

ఈ సిద్ధాంతం ప్రకారం వ్యక్తులు స్వేచ్ఛగా సమానంగా జన్మించారు. వ్యక్తులు పరస్పర ఒప్పందంతో సమాజం ఆవిర్భవించింది. ధామస్ హాబ్స్ ప్రకృతిలో చెడు పరిణామాలనుండి వ్యక్తులు తమను తాము రక్షించుకొనుటకు శాంతియుతంగా జీవనం గడపడానికి వ్యక్తులు చేసుకున్న ఒడంబడిక ఫలితంగా సమాజం ఆవిర్భవించింది.

## పరిణామ సిద్ధాంతం

ఈ సిద్ధాంతమును హెర్బర్ట్ స్పెన్సర్ మరియు ఆగస్టు కామ్టే ప్రతిపాదించారు. స్పెన్సర్ ప్రకారం పురాతన **ఆంత్రోపాయిడ్** కోతి రూపం నుండి **అస్ట్రోలోపిటికస్, పైతికాంత్రోపాస్ వీన్ జెర్తాల్ , క్రొమాగ్ నాన్,** మొదనైన వివిధ దశల ద్వారా ఆధునిక మానవుడు పరిణామం చెందాడు. ప్రస్తుత నాగరికత సమాజం ఆటవికదశ మిలిటెంట్ మరియు పారిశ్రామిక దశలుగా పరిణామం చెందింది. ఆగస్టు కామ్టే ప్రకారం సమాజం మతపరమైన దశ, అమూర్తమైన దశ మరియు పాజిటివిస్టిక్ దశలుగా పరిణామం చెందింది. అయితే ఈ పరిణామ క్రమంలో సమాజం నెమ్మదిగా ప్రగతిని సాధించింది. ఈ సిద్ధాంతం ప్రకారం సమాజం సృష్టించబడింది కాక పరిణామ ఫలితంగా ఏర్పడింది. బందుత్వ మరియు కుటుంబ సంబంధాలు కూడా ఈ విధంగానే అభివృద్ధి చెందానాయని చెప్పవచ్చు. అయితే

సమాజం వివిధ కాలాలలో వివిధ రకాలుగా అభివృద్ధి చెందటానికి అనేక కారకాలు దోహదం చేశాయి

5 **జైనిక సిద్ధాంతం** ఈ సిద్ధాంత ప్రకారం సమాజం ఒక జీవితం పోల్చబడింది

1 సమాజంలోని వ్యక్తులు మానవ శరీరంలోని కణాలతో పోల్చబడినారు.

2 సామాజిక సంస్థలు, సంఘాలు మానవ శరీరంలోని వివిధ భాగాలతో పోల్చబడినాయి

3 రవాణా వ్యవస్థ జీవిలోని నరాల వ్యవస్థాను పోల్చబడినాయి.

ఒక జీవివలనే సమాజం కూడా జననం మరణాలను కలిగి ఉంటుంది.

**సమాజం- ప్రఖ్యా రాలు**

**జనాభా పురాణం**

కొనసాగుతున్న మానవ సమాజంలో తగ్గిపోయిన సభ్యుల స్థానంలో కొత్తవారిని చేర్చుకోవలసిన అవసరం ఉంది. కొన్ని సమయాల్లో ఇతర సమాజాల నుండి ప్రజలు ఇష్టపూర్వకంగా ఈసమాజమునకు వలస రావడం వల్ల కాని లేక ఈ ఇతర సమాజాల పై దాడి వల్లన కానీ నూతన సభ్యులను పొందవచ్చు. సమాజాలలోని సభ్యుల సంతానోత్పత్తి ద్వారానే నూతన సభ్యులను పొందటం జరుగుతుంది.

**భౌతిక అవసరాలు సంతృప్తి**

సమాజంలోని వ్యక్తిగత సభ్యుల ప్రాథమిక అవసరాలైన ఆహారం వస్త్రాలు వసతులను సంతృప్తి పరచటమే కాక మానవ సమాజం వారిని వ్యాధుల అంతరంగిక ప్రమాదాల బాహ్య దురాక్రమాల నుండి రక్షించడం కూడా చేయాలి.

3 **లక్ష్యాలు**

జంతు సమాజం వలె కాకుండా మానవ సమాజంలో సభ్యుల లక్ష్యాలను సాధించుటకై సభ్యులను సమాజం అప్రమత్తం చేస్తుంది సామాజిక ప్రేరణలోనిదే ఇది సాధ్యపడదు.

4 **పరిజ్ఞానం**

మానవుడు తన అనుభవం ప్రయోగాల ద్వారా పరిజ్ఞానాన్ని సంపాదిస్తాడు

**5 భావ ప్రసార సౌకర్యాలు** మానవ సమాజానికి అవసరమైన సౌకర్యం సమాజంలోని సభ్యులందరికీ వార్తలను ఇచ్చిపుచ్చుకునే ఏర్పాట్లు కలిగించడం. తగిన విధంగా సమాచారం అందించడానికి ఏర్పాట్లు రవాణా సౌకర్యాలు లేకపోతే దైనందిన సాంఘిక జీవనం దెబ్బతింటుంది. మానవులు పరస్పరం సమాచారం అందించుకోవటం ప్రాథమిక అవసరాలలో ఒక్కటి ఈ అవసరాలను సమాజం సంతృప్తి పరుస్తుంది..

**6 ప్రత్యేక పని తరహా ఆధారంగా మానవ సమాజ ప్రకార్యాలు:** సమాజంలో వ్యక్తుల యొక్క విధులు వారి వారి వయస్సు మరియు లింగము ని బట్టి మారుతూ ఉంటాయి. వివిధ వ్యక్తులకు సమూహాలకు వివిధ రకాల పాత్రలుండుటం మరియు పాత్రల భిన్నత్వం ఉండటం వలన సమాజం తన **ప్రకార్యాములను** సమర్ధవంతంగాను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా నిర్వహిస్తుంది

**7. సాంఘీకీకరణము**

సాంఘీకీకరణము ప్రక్రియ ద్వారానే పుట్టుక దగ్గర నుండి సామాజిక జీవితానికి సంబందించిన అనేక విషయాలను నేర్చుకుంటారు.

### 8 సాంఘీక నియంత్రణ

**సాంఘీక నియంత్రణ** ద్వారానే వ్యక్తుల ప్రవర్తన క్రమబద్ధం అవుతుంది. వ్యక్తుల ప్రవర్తనను నియంత్రించుటకు సమాజం ఒక సాంఘిక నియంత్రణా సాధనం గా వ్యవహరిస్తుంది

### 9 ఉత్పత్తి ప్రకార్యం

వ్యక్తుల అవసరాలను తీర్చకుండా ఏ వ్యవస్థ కూడా తన **ప్రకార్యాలను** సక్రమంగా నిర్వహించలేదు. ఒక సమాజం యొక్క ఉత్పాదన సామర్థ్యం సభ్యుల అవసరాలు కోరికలు శక్తి సామర్థ్యాలపై ఆధారపడి ఉంటుంది

### 10 భౌతిక వస్తువుల పంపిణీ

ఉత్పత్తి పంపిణీ అనేవి ఆయా సమాజాల నిర్మితి ని బట్టి ఉంటాయి. సనాతన సమాజాల్లో ఉత్పత్తిదారులు మరియు వినియోగదారులు ఒక్కడే ఉండేవాడు. కానీ ఆధునిక సమాజంలో ఉత్పత్తిదారులు మరియు వినియోగదారులు వేర్వేరుగా ఉంటున్నారు. చిన్నపిల్లలు జబ్బుపడిన వైకల్యం పొందిన వ్యక్తులు తమ వినియోగార్ధం, వస్తువులు ఉత్పత్తి చేయలేరు. కాబట్టి వారికి సమాజం ప్రత్యేక సదుపాయాలు కల్పించింది.

## 4.6 జంతు మరియు మానవ సమాజాల మధ్య గల తేడాలు:

మానవ సమాజాల వల్లనే జంతువు సమాజాలు కూడా ఉంటాయి. అయితే ఈ క్రింద పేర్కొన్న విధంగా విభేదిస్తాయి.

మానవ సమాజానికి ఒక ప్రత్యేక సంస్కృతి ఉంటుంది. వ్యక్తులు తాము ఏర్పాటు చేసుకున్న ప్రమాణాలు కట్టుబాట్లు ప్రకారం నడుచుకుంటారు. ఈ కట్టుబాట్లు ప్రకారం నడుచుకుంటారు. ఈ కట్టుబాట్లు ఆప్రదేశము యొక్క చట్టాల నిర్ణయించబడతాయి

జంతువుల ప్రధాన అవసరాలైన భౌతిక అవసరాలు వాటి అనువంశిక లక్షణాంశములు చేత సంతృప్తి పరచపడతాయి. జంతువులలో సామాజిక చైతన్యం ఉద్దేశ్యపూర్వకమైన మరియు ప్రమాణాత్మకమైన సామాజిక జీవితం ఉండదు. ఉదాహరణకు మరియు చీమలు మరియు ఈగలలో జైనిక ప్రత్యేకతల వలన వచ్చే శ్రమ విభజన.

జంతు మరియు మానవేతర సమాజంలో సంస్కృతి ఉండదు. శిక్షణ ఇవ్వబడిన ఒక చిలుక కొన్ని మాటలు చెప్పగలిగినప్పటికి అది ఇతరలను మాట్లాడగలిగేలా చేయలేదు. జంతుసమాజం సహాజాతులు భౌతిక వ్యత్యాసాలు మరియు ప్రత్యక్ష అనుకరణల చర్యల మీద ఆధారపడితే మానవ సమాజం తర్కం మరియు హేతుబద్ధమైన ప్రవర్తన మీద ఆధారపడి ఉంటుంది.

మానవ సమాజంలో ప్రతీకాత్మక భావ ప్రసార వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది ఉంటుంది/ వ్యక్తులు బావ ప్రసారాన్ని నేర్చుకుని దానిని ఒక తరం నుండి మరొక తరానికి పంపుతారు

జంతు సమాజంలో హక్కులు బాధ్యతలు ఉండవు. అవి పూర్తిగా తమ శారీరక శక్తి మీదనే జీవిస్తాయి, కానీ మానవ సమాజంలో హక్కులు బాధ్యతలు నిధులు శాసన బద్ధమైన వ్యవస్థ ఉంటాయి.

ఎక్కవ జంతువులు ఒంటరిగా జీవిస్తే కొన్ని జంతువులు సమూహంగా జీవిస్తాయి. అయితే మానవలందురూ సముహంలో నివశిస్తారు. వారికి వున్న సమాజం సంక్లిష్టంగా ఉండి అది వ్యవస్థీకృతమైన యంత్రాంగం చేత నిర్మింపబడిన ఉంటుంది. మార్చుకోవడానికి వీలు గా ఉంటుంది. జంతు సమాజం సామాన్య రీతిలో ఉంటూ జైవిక పరిమాణం మీద ఆధారపడి ఉంటుంది.

## 4.7 సమాజాలు రకాలు

మానవ సమాజాలను ప్రధానంగా మూడు రకాలుగా విభజించవచ్చు. **అవి 1 గిరిజన సమాజాలు 2. వ్యవసాయం సమాజాలు మరియు 3.పరిశ్రమ సమాజాలు.** సామాన్య మరియు చిన్న సమాజాలు సామాజికంగా సాంస్కృతికంగా పరిణామం సంక్లిష్టమైన మరియు పెద్ద సమాజంగా రూపొందుతున్నాయి

### 4.7.1 గిరిజన సమాజం

ఉమ్మడి పేరు ఒక నిర్ణీత భూభాగం కలిగి ఒకే భాష మాట్లాడుతూ వివాహానికి మరియు వృత్తికి సంబంధించిన ఆంక్షలు కలిగి ఉన్న కుటుంబాల సమూహాన్ని గిరిజన సమాజం అంటారు. ఉదాహరణ చెంచులు, యానాదులు, ఇర్లాలు, తోడాలు, మొదలగువారు దక్షిణ భారతదేశంలోనూ బిల్లులు కమర్, కుకి, కొండ దొరలు మొదలగువారు మధ్య భారత దేశంలోనూ నాగాలు, కుకి మొదలగువారు ఈశాన్య భారత దేశంలోనూ ఉన్నారు

పర్వత ప్రాంతాలలో ఒంటరితనం కొండలు మరియు పట్టణ ప్రాంతాలలో జీవనం సామాన్యమైన జీవనం, ఆహారము మరియు బట్టలు మానవాతీత శక్తుల మీద నమ్మకం మూఢనమ్మకాలు వివాహానికి సంబంధించిన ప్రత్యేక ఆచారాలు మరియు సనాతన వ్యవసాయ పద్ధతులు మొదలగువాటిని గిరిజన సంస్కృతి ఈ యొక్క ప్రత్యేక లక్షణాల గా చెప్పవచ్చును. గిరిజన సమాజంలో యంత్ర విద్య ప్రధానమైన పాత్రను వహిస్తుంది. భారతదేశంలో అదిమ మతమును ఏనిమిలిజమ్ గా వర్ణించబడుతుంది. ఆదిమ తెగల వారు ఒక చెట్టును గాని ఒక జంతువులు గాని లేక ప్రకృతిలోని మరియు ఇతర వస్తువును తమ మూల విరాట్ గా భావించడం, దానిని ఆరాధించడం జరుగుతుంది, ఈ వస్తువు ఆ ఆదిమ సమాజం వారి యొక్క టోటమ్ అనబడుతుంది. మత ప్రభావం వలన గిరిజన సమాజంలో సామాజిక సమైక్యత పెంపొందుతుంది మతపరమైన నమ్మకాలు ఒక తరం

నుండి మరొక తరానికి అందచేయబడతాయి. సమాజ కట్టుబాట్లను ధిక్కరించి ఉన్న వ్యక్తులు శిక్షకు గురవుతారు. గిరిజన సమాజం లో ఎక్కువమంది నిరక్షరాస్యులు మరియు పేదవారు గా ఉంటారు. వారు సాధారణంగా వేటాడటం, చేపలు పట్టడం, వ్యవసాయం చేయడం. పండ్లు నూనె విత్తనాలను సేకరించడం మొదలైన పనులు చేస్తుంటారు.

ఆధునిక నాగరికత ప్రభుత్వపథకాల ప్రభావం వల్లన గిరిజనులు విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తిస్తున్నారు వీరు ఉన్నత ఉద్యోగాలను కూడా పొందుతూ తమ జీవన ప్రమాణాలను పెంపొందించుకుంటూ ఉన్నారు

**4.7.2 వ్యవసాయ లేదా గ్రామీణ సమాజం:**

భారత దేశం ప్రధానంగా వ్యవసాయక దేశం సుమారు 75 శాతం మంది భారతీయులు వ్యవసాయం మీద మరియు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తూ ఉంటే కేవలం 30 శాతం మంది పట్టణాలలోనూ నగరాలలోనూ నివసిస్తున్నారు. అయితే రాబోయే 20 సంవత్సరాలలో పట్టణాలలో మరియు నగరాలలో నివసించే వారి శాతం 50 శాతం వరకూ పెరగవచ్చని అంచనా, భారతీయ గ్రామీణ సమాజంలో సామాజిక స్తరీకరణ ప్రధాన పాత్ర వహిస్తుంది. సమాజంలోని ప్రతి వ్యక్తి ఏదో ఒక కులానికి చెంది ఉంటాడు. కులాన్ని బట్టి అతని యొక్క అపాదిత అంతస్తు మరియు ఇతరులతో ఉండే సంబంధాలు ఆధారపడి ఉంటాయి. వ్యవసాయ రంగంలో సనాతనమైనటువంటి పద్ధతులను ఉపయోగిస్తుంటారు. యంత్రాలను ఉపయోగించ గలిగే శక్తిగలవారు ఉపయోగించుకుంటూ అధికోత్పత్తిని పొందుతారు. రైతులందరూ ఒకరికొకరు సహకరించుకుంటూ వ్యవసాయ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

గ్రామీణ సమాజాలలోని వ్యక్తులు సాధారణంగా బతుకమ్మ, ఎల్లమ్మ, పోలేరమ్మ, మారెమ్మ, మొదలగు దేవతలను పూజిస్తూ ఉంటారు. వారు ఈ దేవతలను మెప్పించడానికి జంతువులను, పక్షులను, బలి ఇస్తూ జాతరను నిర్వహిస్తుంటారు.

అయితే పురాతన కాలంలో గ్రామీణ సమాజాలలో ఉన్న సామాన్యమైన పరిస్థితులు నేటి సమాజంలో సంక్లిష్టం అయిపోతున్నాయి. సామాజిక వ్యవస్థాపనలో బందుత్వం అతి ప్రధాన పాత్ర వహిస్తుంది. బంధువులందరూ ఒకరికొకరు సహకరించుకుంటూ తమ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. గ్రామీణ సమాజాలలోని వ్యక్తులలో ప్రకార్యపరమైన ఫ్యాక్షనల్ మతపరమైన కుటుంబ మరియు కుల సంఘర్షణలు తలెత్తుతూ ఉంటాయి. అయితే వాటిని పరిష్కరించుకుంటూ తమ గ్రామీణ జీవితాన్ని గడుపుతారు.

### 4.7.3 పారిశ్రామిక సమాజం

పారిశ్రామిక సమాజములో శాస్త్రీయ బద్ధమైన పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ అధికోత్పత్తి సాగిస్తారు. వ్యవసాయ సమాజంలో మానవులు మరియు జంతువులను ఉపయోగించి చేసే పనులను ఇక్కడ యంత్రాలను ఉపయోగించి చేస్తారు. సమాజంలోని వ్యక్తుల ప్రత్యేక నైపుణ్యం కారణంగా శ్రమ విభజన చోటుచేసుకుంటుంది. వ్యక్తులు కష్టపడటం మరియు తన తెలివితేటలను ఉపయోగించి తమ అంతస్తును పెంచుకునే అవకాశాలు మెండుగా ఉంటాయి. సాంప్రదాయకమైన ప్రకార్యాలు ప్రాధాన్యత తగ్గిపోవడంతో సామాజిక సంబంధాలలో కుటుంబ ప్రాధాన్యత తక్కువగా ఉంటుంది. బంధుత్వం మరియు మతపరమైన సంస్థలు క్షీణిస్తాయి. పారిశ్రామిక సమాజాలలో గౌణ సమూహాలైనా సంఘాలు, యూనియన్లు, కార్పొరేషన్లు, రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఉద్యోగ స్వామ్యము బాగా అభివృద్ధి చెందుతాయి, నవీన జీవన పోకడలు మరియు విలువలు సృష్టించబడతాయి.

### 4.7.4 నగర సమాజం

మొట్టమొదటి నగర కేంద్రం మెసపటోమియాలో సుమారు 400 bc కాలంలో ఉన్నట్లు గుర్తించారు. నైలు ఇంటాన్ వేలీ, టైగ్రిన్, మరియు యుఫ్రటీస్ లోయ మరియు నదుల

ప్రాంతాలలో నగర సమాజాలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. 18 వ శతాబ్దం చివరన జరిగినా పారిశ్రామిక విప్లవంతో 1770 మరియు 1850 సంవత్సరాల మధ్య అనేక ఆధునిక నగరాలు వెలుగులోకి వచ్చాయి. నగర సమాజములలో నివసించే ప్రజల లో భిన్నత్వం ఉంటుంది. వారు అనేక వర్గాలకు చెందిన వారై ఉంటారు వివిధ తరగతుల వారు వివిధ మతస్థులు వివిధ సాంస్కృతిక వర్గాలకు చెందిన వారై ఉంటారు. వివిధ తరగతులవారు వివిధ మతస్థులు, వివిధ సాంస్కృతిక వర్గాలకు చెందినవారు. వివిధ జాతుల వారు నగరాలలో నివసిస్తూ ఉంటారు. ఈ కారణాల వలన నగరాలలో శ్రమ విభజన ఎక్కువగా ఉంటుంది. అంతేకాదు దీనికి తోడు సాంఘిక ఆర్థిక రాజకీయ రంగాలలో కూడా పోట ఎక్కువగానే ఉంటుంది

నగరీకరణ వలన నగర సమాజాలలో అనేక సామాజిక సమస్యలు ఉత్పన్నమవుతాయి హౌసింగ్, బాల నేరము, నేరము, జూదము. వ్యభిచారము, మత్తు మందు, వ్యసనం మరియు నిరుద్యోగం మొదలైన సమస్యలు నగర సమాజాలలో ఉండే సమస్యలలో ముఖ్యమైనవి. అయితే ప్రభుత్వం ఈ సమస్యలు పరిష్కరించడానికి అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పవచ్చును.

## 4.8 సారాంశం

మానవుడు సంఘజీవి, వ్యక్తి జననమరణాలు రెండు కూడా సమాజంలోనే జరుగుతాయి. సమాజాన్ని సామాజిక సంబంధాలు అల్లికగా చెప్పవచ్చును. సమాజమును వివిధ రకాల సమూహాల, సంస్థల, సంఘాల, మరియు సముదాయాల సమాహారంగా చెప్పవచ్చును. సమాజ సభ్యులు వివిధ నిర్ణితమైన భూభాగంలో నివసిస్తూ విభిన్న వృత్తులు, కులాలు, మతాలు, జాతులు, మరియు భాషలను కలిగి ఉంటారు. సమాజము ప్రత్యుత్పత్తి సాంఘీకరణము విలువలను చొప్పించడం, మొదలగు బాధ్యతలను నిర్వహిస్తూ వ్యక్తుల

అభివృద్ధికి దోహదం చేస్తుంది సామాజిక సంబంధాలు సమాజంలో సామాజిక సమైక్యతను పెంపొందిస్తాయి.

సమాజ ఆవిర్భావాన్ని గురించి అనేక మంది శాస్త్రవేత్తలు అనేక రకాల సిద్ధాంతాలు ప్రతిపాదించారు అవి **1. దైవ దత్త సిద్ధాంతం 2. శక్తి సిద్ధాంతం3 సామాజిక ఒడంబడిక సిద్ధాంతం 4 పరిణామ సిద్ధాంతం 5 జైవిక సిద్ధాంతం.**

సమాజం జంతువులను మరియు మానవుల లోను ఉంటుంది జంతు సమాజం సహజాతుల మీద ఆధారపడి ఉంటుంది. జంతువులు చాలా వరకూ ఒంటరి జీవితాన్ని గడుపుతాయి. అయితే మానవులు సమూహంలో జీవిస్తూ శ్రమ విభజన ను కలిగి ఉంటారు. జంతువులలో శ్రమ విభజన జైనిక పరమైన ప్రత్యేకతను బట్టి ఏర్పడదు జంతు సమాజము జైవిక పరిణామ ఫలితంగా ఏర్పడితే మానవ సమాజం సామాజిక పరిణామం వలన ఏర్పడింది. మానవ సమాజంలో ఉండే అది ప్రధాన లక్షణం అయినా సంస్కృతి జంతు సమాజంలో ఉండదు

సామాజిక నిర్మితి వ్యవస్థాపన బట్టి సమాజాలను గిరిజన సమాజం కర్షక సమాజం పారిశ్రామిక సమాజం మరియు నగర సమాజం అని విభజించవచ్చు

## 4.9 చదవదగిన గ్రంధాలు


1. Kingsley Davis - Human Society

2. Koenlng, Hupper and Gross - Society a book of readings

3 Maclever - Society, An introductory analysls

4. Jayaram - Introductory Society

5 Jhonson - Sociology : Asystematic introduction

6. Sharma - Principies of Sociology


## 4.10 ప్రశ్నలు

1 మానవ సమాజ స్వభావాన్ని తెలియజేయము?

2 సమాజం అంటే ఏమిటి? మానవ సమాజ లక్షణాలను చర్చించుము?

3. మానవ సమాజ ప్రకార్యాలను పరీక్షింపుము?

4 మానవ సమాజం మరియు జంతు సమాజం మధ్యగల బేదాలను వివరింపుము. ?

Dr.V. Venkateswarlu

# పాఠం-5

# సంస్కృతి- భాగాలు

విషయసూచిక

5.0 ఉద్దేశ్యాలు

5.1 ఉపోద్ఘాతము

5.2 సంస్కృతి- నిర్వచనములు

5.3 సంస్కృతి-లక్షణాలు

5.4 సాంస్కృతి- ప్రకార్యాలు

5.5 సాంస్కృతి-విశ్వజనీనమైన కారకాలు

5.6 సాంస్కృతిక వైరుధ్యాలు-కారకాలు

5.7 సాంస్కృతిక లక్షణాలు

5.8 సాంస్కృతి-మిశ్రమం

5.9 సాంస్కృతి-భాగాలు

5.10 సారాంశము

5.11 చదవదగిన గ్రంధాలు

5.12 ప్రశ్నలు

## 5.0 ఉద్దేశ్యాలు

సంస్కృతి భావనను అర్థము చేసుకొనుట

సంస్కృతి యొక్క నిర్వచనాలను విశ్లేషించుట

సంస్కృతి యొక్క లక్షణాలను కార్యాలను తెలుసుకొనుట

సంస్కృతి యొక్క బిన్నత్వాన్ని పరిశీలించుట

సంస్కృతిలోని భాగాలను తెలుసుకొనుట

## 5.1 ఉపోద్ఘాతం

సంస్కృతి వ్యక్తి సరళీకృతమైన ప్రవర్తన సంస్కరించబడిన మేధా పరాకాష్ట మానవ సృజనాత్మకత మరియు లలితమైన జీవనంను సంస్కృతి అనవచ్చును.

ఏ వ్యక్తి అయితే మెరటుగా, మోటుగా, నిరక్షరాస్యుడో, చదువులేని వాడిగా ఉంటాడో సంస్కృతి లేనివాడిగా పరిగణించబడతాడు. మానవ శాస్త్ర భావనలో ఏ వ్యక్తి కూడా సంస్కృతి లేని వాడు కాదు. ప్రతి మానవునిలో సంస్కృతి ఉంటుంది. ప్రతి సమాజంలో సంస్కృతి ఉంటుంది. కొన్ని సంస్కృతులు సులభముగా కొన్ని క్లిష్టంగా ఉంటుంది. సంస్కృతి జీవనానికి రూపకల్పన ఇవి మానవుని జీవనం కు మూలం. మానవ జీవనం సామాగ్రి కనీస వస్తువులు లేక దుర్లభం అవుతుంది.

సంస్కృతి అనగా మానవుడు తన జీవనోపాధికి పరిసరాలను తన ఆధీనం లోనికి తీసుకోవడం మనో పరిపక్వం వలన మేధా పరిపక్వం వలన దీనిని చేయగలిగాడు

మానవులలో పరిణితి చెందిన జీవులు వారిలో సంస్కృతి కనిపిస్తుంది. అయినప్పటికీ మానవ మనవేతర సంఘాలు ఉన్నప్పటికీ పరిణితి చెందినమానవ సంఘాలలోనే

సంస్కృతి కనిపిస్తుంది. సంస్కృతి జన్యుపరమైనది కాదు సంస్కృతి సామాజిక నేర్పు వలన ఉద్భవిస్తుందే గాని జీవ పరిణామం వలన కాదు, సంస్కృతి ప్రసారం చేయబడుతుంది, వారసత్వం కాదు.

సంస్కృతి ఏకత్వం కాకుండా భిన్నత్వం కలిగి ఉంటుంది.భన్నమైన గుంపులకు మరియు సమాజాలకు భిన్నమైన సంస్కృతులుంటాయి. ఇది సంస్కృతిలో వైవిధ్యం చూపిస్తుంది. కానీ కొన్ని సమాజాలలో రెండు సంస్కృతులు ఒకేలాగ ఉండవచ్చు. సమాజ సాంస్కృతిక మానవ శాస్త్రం వివిధ సమాజాలలో ఉన్న వివిధ సంస్కృతులను అధ్యాయనం చేస్తుంది. వివరాలను వర్ణించి పోల్చి వాటిలో ఉండే వైవిధ్యాలను సారూప్యాలను వ్యక్తం చేస్తుంది. దీనివలన అన్ని సమాజాలలో ఉండే మామూలు లక్షణాలను విషయాలను తెలుసుకొనుటకు ఉపయోగపడుతుంది సంస్కృతి ఐక్యత వైవిధ్యం అవగతమౌతుంది

**5.2 సంస్కృతి -నిర్వచనాలు**

**హెరెస్కోవిల్ :** సంస్కృతి మానవుడు చేత తయారు చేయబడిన పర్యావరణంలోనిభాగము

**టైలర్ :** సంస్కృతి అనగా విభిన్నమైన సారముల కూడిక, అందులో నమ్మకములు, కళలు, కథలు, నీతులు, చట్టం ఆచారాలు, మరియు సామర్థ్యాలు సమాజంలో వ్యక్తి సంపాదించుట.

**మెలినొనిస్కీ :** సంస్కృతి మానవుడి చేతిపని దానిద్వారా వ్యక్తి తన అవసరాలను తీర్చుకొనును.

**లేఫియర్ :** సంస్కృతి సంప్రదాయముల ఆచారాల యొక్క ఆకృతిని సామాజిక సమూహాలు వంశ పారంశముగా నేర్చుకోవటం జరుగుతుంది.

**లన్ డబర్గ్** : సంస్కృతి సామాజిక యాంత్రిక ప్రవర్తనతో పోల్చను మరియు భౌతిక మరియు సంస్కృతిక చిహ్నములతో పోల్చెను.

**మైక్ వర్** : సంస్కృతి మానవుని జీవనంలోను ఆలోచనను వారి యొక్క కలయిను, భాష యందు, మతమందు, వినోదంలో మరియు వారి సంతోషంలో వ్యక్తమవుతుంది.

**కోంరింగ్** : సంస్కృతి మొత్తంగా చెప్పాలంటే పర్యావరణకు అనుకూలంగా అలవాటు పడటం దాని ద్వారా అభివృద్ధి చెందటం జీవించటం.

**ఇ.ఎ హోయిబెల్** : సంస్కృతి అనగా కొంత మొత్తాల సమీకృత చేయబడిన నేర్చ బడిన సంస్కృతిక వ్యక్తి లక్షణములు, ఈ లక్షణములు జన్యుపరంగా, వంశపారంశముగా వచ్చిన లక్షణము కావు.

**వాల్టర్ పౌలు A.F** : సంస్కృతి అనగా సమూహాల మొత్తం యొక్క ఆలోచన ఆచరణ వాటిని సమూహంలోని వ్యక్తుల సమిష్టిగా ఆచరణలో ఉంచటం పాటించటం.

**రాల్ఫ్ పిండింగ్** : ప్రజల సంస్కృతిని ఈ విధముగా నిర్వహించవచ్చును. సంస్కృతి అనగా కొంత మొత్తాల వస్తువులు మరియు మేధా సంపత్తి ద్వారా భౌతికమైన మరియు సామాజిక అవసరమును తీర్చు కోవడం మరియు ఉన్న వాతావరణం కు అలవాటు పడటం.

**హెచ్ టి మజుందార్** : సంస్కృతి అనగా కొంత మొత్తాల మాన విజయాలు వస్తు పరమైన, వస్తుపరంకానివి. కేబుల్ ద్వారా ప్రసారం సామాజిక పరంగా అనగా సంస్కృతి మరియు సంభాషణ నిలువుగా అడ్డంగా.

**బైర్ షీడ్** : సంస్కృతి విభజన సారము అందులో ప్రతి ఆలోచన ప్రతి పని సమాజంలోని సభ్యులు చేయునది.

**బొగార్డ్ స్ :** సంస్కృతి అనగా సమీకరించబడిన ఆచారాలు సంస్కృతి మరియు మానవ సమూహములు యొక్క ప్రస్తు నడవడిక.

సంస్కృతి, నీతి మరియు మేధా సంపత్తి కలిగిన ప్రవర్తనా సరళి సమూహాలతో ప్రారంభమవుతుంది. అవి అనాదిగా వస్తున్నటువంటి అమర్చిన సంస్కృతి సమూహాల యొక్క సామూహిక ఆలోచన మరియు కార్యం ను అందులోని వ్యక్తులు ఇష్టపడి దానిని ఆచరించడం, సంస్కృతి అనగా భావనల విలువల మరియు ఉద్దేశ్యముల సమీకరణ అది సమాజిక సంపద ఒక తరం నుంచి మరో తరం వారు నేర్చుకుంటూ ఉంటారు.

మానవుడు సంస్కృతిక విలంబనలో జన్మిస్తాడు. కానీ నాలుగు గోడల మధ్య పెరుగుతాడు. సంస్కృతి భౌతిక పరిసరాల హద్దుల మధ్య పెరుగుతుంది. అయినప్పటికీ నిమ్మజ్జనం అవుతుంది. ఏ సంస్కృతి విలంబనలో అభివృద్ధి గాని జీవించడంగానీ జరగదు. ప్రతి గొప్ప సంస్కృతి చలత్వం కలిగి ఉంటుంది. సంస్కృతి యొక్క మూలం చర్చించినా తెలుసుకోలేము. ఈ సంస్కృతి మూలం ఏ సంస్కృతి లో వెతికినా దొరకదు. సంస్కృతికి మూలం గత చరిత్ర మనం చూడగలుగుతాం ఇండస్ వేలీ మరియు వేదిక్ కాలంలో వున్నటువంటి సంస్కృతి ఇప్పటి సంస్కృతికి మూలం అని భావించవచ్చు.

### 5.3 సంస్కృతి- లక్షణాలు

1. సంస్కృతి అనగా నేర్చిన దత్తత తీసుకొనిన లక్షణాలు సంస్కృతిలో అన్ని లక్షణాలు అలవాట్లు మరియు ఆలోచనలు అన్నీ సామాజికీకరణ ద్వారా నేర్చినవే

2 సంస్కృతి మానవ సమాజంలో లభ్యమవుతుంది

3 సంస్కృతి ప్రసార లక్షణం కలది.

సంస్కృతి మానసికంగా ఒక తరం నుంచి ఇంకో తరం కు ప్రసారమవుతుంది సంస్కృతి క్రమంలో నడుస్తుంది అంతమొందదు. క్రొత్త తరం వారు, ముందు తరాల వారి అనుభవాలను లాభాలను పొందుతారు ఇవన్నీ కూడా సంస్కృతి ద్వారా ప్రసారం అవుతాయి

4. సంస్కృతి వ్యక్తి పరమైనది కాదు సామాజిక మైనది వ్యక్తి యొక్క ఆలోచన ప్రసారం ద్వారా సంస్కృతి పెరుగుతుంది. సంస్కృతి సామాజిక మైనది సమూహాల వెలుపల ఉన్న వ్యక్తులకు ఇది సాధ్యం కాదు.

**5. సంస్కృతి మార్గదర్శకమైననది :**

సంస్కృతి మార్గదర్శకమైనది. అందులోని వ్యక్తులు క్రమమైన పద్ధతులను నడవడికలను నేర్చుకుని ఆదర్శవంతంగా తయారవడానికి ప్రయత్నిస్తారు.

**6. సంస్కృతి కొన్ని అవసరాలను తీరుస్తుంది :**

సంస్కృతి మతపరమైన మరియు సామాజిక అవసరాలను లభ్యమయ్యేలా చూస్తుంది సామాజిక అలవాట్ల అందులో భాగం, అలవాట్లు అవసరాలు తీరడంపై ఆధారపడి ఉంటుంది. అవసరాలు తీర్చుకుండా సంస్కృతి ముందుకు వెళ్లలేదు.

**7. సంస్కృతి సరళీకృత మైనది :**

సంస్కృతి చాలా మార్పులకు గురవుతుంది. పర్యావరణంలో వస్తున్న మార్పులు బయట నుంచి వస్తున్న మార్పులు పొందుపరచడం జరుగుతుంది

**8. సంస్కృతి నాణ్యతను కలిగి ఉంటుంది :**

ప్రతి సంస్కృతి కి ఒక పద్ధతి ఉంటుంది కొత్త పద్ధతుల్ని సమీకరించడం జరుగుతుంది.

## 5.4 సంస్కృతి- ప్రకార్యాలు

సంస్కృతే వ్యక్తులుగా జంతువులుగా తయారు చేస్తుంది. వ్యక్తుల యొక్క ప్రవర్తనను నియంత్రిస్తుంది. మరియు వారిని సమూహ జీవనానికి తయారు చేస్తుంది. అందులోని వ్యక్తులను ఏ విధమైన ఆహారం తీసుకోవాలి, ఏ విధమైన అలవాట్లు నేర్చుకోవాలి, ఏ విధంగా ప్రవర్తించాలో మరియు ఏ విధంగా సంభాషణ చేయాలో తెలియజేస్తుంది. 2. 2.

**2. సంస్కృతి క్లిష్టమైన సమస్యలను విడదీస్తుంది**

ఒక బుకింగ్ కౌంటర్ వద్ద రద్దీగా ఉన్నప్పుడు సంస్కృతి అక్కడున్న వ్యక్తులను Q గా వెళ్ళుటకు తెలియజేస్తుంది

**3 సంస్కృతి సాంస్కృతిక విశ్లేషణ చేస్తుంది**

సంస్కృతిలో కొన్ని మూడాచారాలకు మూలమైన ఆలోచనలు రూపుమాపుతుంది ఉదాహరణ **: 1.** పిల్లి ఎదురైనప్పుడు ప్రయాణం ఆపుకోవడం

2. గుడ్లగూబ ఒక చెడుకు సంకేతం కానీ కొంతమంది పరిజ్ఞానం కు చిహ్నంగా భావిస్తారు సాంస్కృతిక పరమైన ఆలోచనలు సంస్కృతుల మధ్య మారుతూ ఉంటాయి

## 5.5 సంస్కృతి విశ్వ జీవన మైన కారకాలు :

**క్లార్క్ విస్లర్** సంస్కృతిలో మరియు వ్యక్తి సముదాయం గురించి విశ్వజనీనమైన కారణాలు తెలిపారు

1 భాష

2. స్థిరమైన వస్తువులైన ఆహారం ఇల్లు వాహనములు ప్రయాణ అందుబాట్లు, బట్టలు యుద్ధ సామాగ్రి, వంట సామాగ్రి, పరిశ్రమలు మరియు వృత్తులు

3. కళలు

4. చారిత్రకమైన ఘట్టాలు మరియు సాంకేతిక పరిజ్ఞానం

5. ఆచారాలు మరియు మూఢాచారాలు

6. కుటుంబం మరియు వివాహ వ్యవస్థ సామాజిక నియంత్రణ ఆటలు మరియు సామాజిక వ్యవస్థలు

7. ఆస్తులు విలువలు సర్దుబాట్లు మరియు వ్యాపారం

8. ప్రభుత్వం మరియు చట్టం

9. యుద్ధాలు

అన్ని కారకాలు సంస్కృతిలో ఏదో ఒక రూపంలో చూడగలము.

**5.6 సాంస్కృతిక వైరుధ్యాల కారకాలు :**

**1. చారిత్రక సంఘటనలు** : కొన్ని ఆచారాలు పుట్టుక తెలుసుకోవడం కష్టం. వ్యక్తులు కొందరు తెలియక చేసిన పనులను ఇతరులు వాటిని అనుకరించడం ద్వారా అది ఒక ఆచారంగా మారి సంస్కృతిలో భాగం అవుతుంది.

2. **ప్రాదేశిక పర్యావరణం** : సంస్కృతి **ప్రాదేశిక** పర్యావరణం మీద ఆధారపడి ఉంటుంది.

1. పెళ్లిళ్లు మామూలుగా పొలం పనులు పూర్తయిన తర్వాత తరుచుగా జరుగుతాయి

2. ఎస్కిమోలు వారి ఇల్లును మంచు పలకలతో నిర్మిస్తారు

3. కుండల యొక్క తయారి వాటిలో వినియోగించే మట్టిమీద ఆధారపడి ఉంటుంది విభిన్న సంస్కృతులకు విభిన్న సంస్కృత పద్ధతులను పరికరాలను వినియోగిస్తారు.

**3. మానవుల యొక్క సర్దుబాటు :** మానవుడు ఉన్న పర్యావరణం కు అనుకూలంగా సర్దుబాటు చేసుకుంటాడు పర్యావరణమే కాకుండా అక్కడ సమూహాలలో మరియు వ్యక్తులతో సర్దుబాటు చేసుకుంటాడు ఈ సర్దుబాటు ధోరణి వలన చరిత్రలో వ్యక్తి అనేకరకాలైన మలుపులు చోటు చేసుకున్నాము.

**4. కనిపెట్టుట :** సాంస్కృతిక విభిన్నమైన పద్ధతులకు సాంకేతిక కనిపెట్టుట ముఖ్య కారణాలు. కొన్ని దేశాల సాంకేతిక కనిపెట్టడం వలన ముందుంటాయి. సంస్కృతి కూడా సామాజిక పురోభివృద్ధి మీద ఆధారపడి ఉంటుంది.

**5. వ్యక్తి పరమైన విలక్షణాలు :** సంస్కృతిక ప్రవర్తనకు కొన్ని వ్యక్తి పరమైన ప్రవర్తనలు మూలం ఉదాహరణ : 1. గాంధీ ధరించిన టోపీ 2. జెజ్ టోపి ధరించిన జిన్నా

**6. ఉత్పాదక సాధనాతతో మార్పులు :** ఉత్పాదక సాధనాలలోని మార్పులు సంస్కృతీ వ్యక్తులను తెలియజేస్తుంది- కళలు, నీతి, కట్టుబాట్లు, చట్టం, మొదలగునవి ఉత్పాదకతలో మార్పులు సంస్కృతి లో మార్పు తెస్తుంది.

### 5.7 సాంస్కృతిక లక్షణాలు :

లెక్కించలేని నేర్పిన సాంస్కృతిక లక్షణాలను గమనించవచ్చు ఉదాహరణ ఒక వ్యక్తి ఎన్ని విధాలుగా టిఫిన్ చేస్తాడు ప్రతి వ్యక్తి నిద్ర లేవగానే స్నానం చేసి డ్రెస్ వేసుకొని టిఫెన్ చేస్తాడు, అతను ఒంటరిగా తినవచ్చు లేదా కుటుంబ సభ్యులతో తినవచ్చు లేక ఒకే వయస్సు వారితో తినవచ్చు లేక మొత్తం సమూహంతో తినవచ్చు అతని తొందరగా తినవచ్చు లేక మెల్లగా నిశ్శబ్దముగా తినవచ్చు లేక మాట్లాడుతూ తినవచ్చు మీరు టేబుల్ మీద కూర్చో వచ్చు లేక మంచం మీద పండుకోవచ్చు ప్రతి ఒక విషయం ను పలు పలు విధాలుగా చేయవచ్చు వంద రెట్లు వేరువేరు విధంగా చేయవచ్చు.

### 5.8 సాంస్కృతిక మిశ్రమం :

సంస్కృతి లో సాంస్కృతిక లక్షణం సూక్ష్మమైన భాగం సాంస్కృతిక లక్షణాలు దినదినా భివృద్ధి చెందుతాయి. మరియు అవన్నీ పుష్పగుచ్ఛం మాదిరిగా ఉండి వాటి ప్రాముఖ్యతను సంపాదిస్తాయి. మానవుని బుద్ధి వికాసం లో తోడ్పడతాయి వివిధ లక్షణాలు కలిగిన సంస్కృతినే సాంస్కృతిక మిశ్రమాన్ని చెప్పుకోవచ్చును సాంస్కృతిక మిశ్రమాలు వారి అవసరాల కనుగుణంగా ఏర్పరచుకుంటారు ఈవిధంగా ఆహారం అలవాట్లు గురించి రకరకాలైన వృత్తులను గురించి సాంస్కృతిక మిశ్రమంలో చెప్పుకోనవచ్చును. వివిధ సంస్కృతుల సాంస్కృతిక రీతులను చూడవచ్చు మనం వాడే వంట సామాగ్రి బట్టి కూడా సాంస్కృతిక మిశ్రమం తెలుసుకోవచ్చును సాంస్కృతిక మిశ్రమంలో కొన్ని త్వరగా అభివృద్ధి చెందుతాయి.

### 5.9 సంస్కృతి- భాగాలు

ముఖ్యమైన సంస్కృతిక భాగాలను మూడు విధములుగా వేరు చేయవచ్చు అధ్యయనం చేయవచ్చు

1. ఊహించని సంస్కృతి ఆశయం సాంస్కృతిక సంజ్ఞాపరమైన అంశం

2. మామూలు సాంస్కృతిక అంశం

3. వస్తు పరమైన సంస్కృతిక అంశం

### 5.9.2 సంస్కృతి- ప్రమాణాత్మకమైన అంశాలు :

విలువలు మరియు నిర్ధిష్టమైన నిబంధనలు ప్రమాణాలతో మనిషి తన నడవడికను ప్రవర్తనను పరిచేసుకొనవలెను.

**విలువలు :** విలువలు ప్రమాణములు ఏది మంచి, ఏది చెడు, ఏది గుణమైనది లేక ఏది ఉపయోగపడగలదు. విలువలు జీవనము, మనుషుల పరివర్తనకు దోహదం చేస్తాయి విలువలు సమాజంలో పంచుకున్న ఆలోచనలు ఏది మంచి ఏది చెడు ఏది ఉపయోగము విలువలకు ప్రమాణము లకు వైవిధ్యమునవున్నది. కట్టుబాట్లు మనిషి ప్రవర్తనను నిర్దేశిస్తుంది. విలువల ప్రమాణాల కంటే ఎక్కువగా పరిగణించబడుతుంది

**ప్రమాణాలు -కట్టుబాట్లు :** సామాజిక వ్యవస్థలో మనిషి ప్రమాణాలతో కట్టడి చేయబడతాడు ఏది ఆలోచించాలి ఏది కాకూడదు అనే విషయాల మీద ప్రమాణాలు ఉంటాయి సామాజిక శాస్త్రవేత్తలు భావిస్తారు ప్రమాణాలు సమాజానికి మారుతూ ఉంటాయి, సమూహాల మధ్య మారుతుంది. మరియు సందర్భమును బట్టి మారుతుంది, కొన్ని ప్రమాణాలు ఉన్న పరిస్థితులకు అనుగుణంగా తయారు చేయబడతాయి. ఉదాహరణ ఒక వ్యక్తి చర్చిలో ప్రార్థన చేస్తే అది మంచి చర్య, మరే విధంగా ఒక వ్యక్తి భోజనం చేస్తూ ప్రార్థన చేస్తే అది పిచ్చి చర్యగా భావించబడుతుంది. అదే విధముగా వ్యక్తుల యొక్క భావన ఏ విధంగా ఉంటుంది ఉన్న పరిస్థితులను బట్టి తెలుసుకోవచ్చు కుటుంబ వ్యక్తి చనిపోయినప్పుడు చాలా బాధాకరంగా ఉంటాడు.

ప్రమాణాలు సమాజంలో వ్యక్తులను నిర్దేశిత మార్గంలో వెళ్ళు ఈ విధంగా ఉపయోగపడతాయి ఉదాహరణ సమాజంలో వ్యక్తి ప్యాంటు, షర్టు దరిస్తాడు. అట్లా కాకుండా ఆఫీసుకు సగం చొక్కా సగం పాంటులో వెళితే యజమాని అతనిని సరిగ్గా డ్రెస్ చేసుకురమ్మని అడుగుతాడు. ఏ వ్యక్తి ప్రమాణాలను పాటించడో అతనిని చిన్న చూపు చూస్తారు. ఎవరైతే అతిక్రమిస్తడో శిక్షించ బడతాడు.

కొన్ని ప్రమాణాలు మతపరమైనవి పవిత్ర చట్టాలతో రూపొందించబడతాయి. ఎవరైతే వాటిని పెడచెవిన పెడతాడు అతను సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది. వ్యక్తి ఇంకో

వ్యక్తిని హతమార్చినప్పుడు. అతని చట్టపరంగా శిక్షించ బడతాడు. ప్రమాణాలను అతిక్రమించడం నేరంగా పరిగణించబడుతుంది

**సామాజిక నియంత్రణ :**

మనుషుల యొక్క సామాజిక జీవనం అక్కడ ఉన్న ప్రవర్తన మీద ఆధారపడి ఉంటుంది ఏ సమాజమైనా ముందుకు నడవాలన్న జీవించాలన్న అక్కడ ఉన్న మనుషులు నిర్దేశించబడిన నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. ఎవరైతే నిబంధనలను ఉల్లంఘిస్తున్నారో వాళ్ళు శిక్షించ బడతారు. దానికి ఒక పద్ధతి అవసరం అదే ఈ సామాజిక నియంత్రణ. సమాజం వ్యక్తులను సామాజిక నియంత్రణ ద్వారా కట్టడి చేయడం జరుగుతుంది

**వ్యవస్థలు :**

సమాజంలో వ్యవస్థలో ముఖ్య పాత్ర పోషిస్తుంది వ్యవస్థలు సమాజంను సరళీకృతం చేస్తుంది.

ఉదాహరణ కుటుంబ వ్యవస్థ ద్వారా వ్యక్తి మలచబడతాడు పిల్లల పెంపకం ఆర్థిక అభివృద్ధి ప్రముఖమైన వ్యవస్థ లైన విద్య, మతం, రాజకీయం చట్టం, ఆర్థిక వ్యవస్థలు, సమాజం సంస్కృతిని ముందుకు తీసుకు వెళతాయి.

వ్యవస్థలు ప్రమాణాలతో తయారు చేయబడతాయి వ్యవస్థలను ఒక క్రమంలో నడిపిస్తాయి, వ్యవస్థీకృతమైన నిబంధనలు నియమాలు ఆ సమాజంలో వ్యక్తుల పాటిస్తారు, ఈ ప్రమాణాలు వలన విలువలు పెంపొందించే బడ్డాయి. ప్రతి వ్యక్తి సమాజంలో ఉండే ప్రతి వ్యక్తి తెలుసుకుని ఉండాలి. ఉదాహరణ వ్యవస్థీకృతమైన ప్రమాణాల వలన కుటుంబంలో ఆధారపడే పిల్లలకు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుంది.

**ఆమోదాలు :**

సమాజంలో కట్టుబాట్లు ప్రమాణాలు వ్యక్తులను వారి ప్రవర్తనను నిర్దేశిస్తాయి. ఆ వ్యక్తికి ఇష్టం ఉన్నా లేకున్నా పాటించాలి ప్రమాణాలకు ఆమోదముద్ర అవసరం ఈ ఆమోదాలు అనుకూల వ్యతిరేకత ఉండవచ్చు అనుకూల ఆమోదాలు ఒక విధమైన బహుమానం వ్యతిరేక ఆమోదాలు శిక్షకు సంకేతాలు .

ఆమోదాలు అందరికీ వర్తిస్తుంది ఉదాహరణ ఏ వ్యక్తి ఇంటి దొంగతనానికి పాల్పడ్డ అతనికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించడం ఒక వ్యతిరేక ఆమోదం.

సామాజిక శాస్త్రవేత్తలు ఆమోదాలు భౌతిక హింస భయంతో ఏర్పడిందిగా భావిస్తారు.

**ధ్రువీకరణ మరియు విచలనం:**

ఏదైనా ఒక సందర్భంలో వ్యక్తి యొక్క ప్రవర్తన కట్టుబాట్లు మీద ఆధారపడి ఉంటుంది లేనట్లయితే అది విచలనం క్రిందకు వస్తుంది. ఏ సమాజంలోనైనా సామాజిక వ్యవస్థ ఆశయాలు కలిగిఉండాలి. సామాజిక నియంత్రణ వ్యవస్థ తో ఆశయ సాధనకు పాటుపడాలి ఆశయ సాధనలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుంది సమూహాలలో ని వ్యక్తులకు మంచి చెడ్డలమీద అవగాహణ వుంటుది. కాని చేసే వ్యక్తిని చూచినప్పుడే చెడు చేస్తున్నాడని గమనించవచ్చు. తెలియజేయవచ్చును.

విచలనంకు అనేక కారణాలు దోహదం చేస్తాయి పేదరికం నిరుపయోగమైన సామాజిక నియంత్రణ కొన్ని సందర్భాల్లో జరిమానాలు ఆమోదాలు తగినంతలో లేకపోవడం సమాజంలో ఉన్న విచలనం అక్కడ ఉన్న కట్టుబాట్లలో సర్దుబాటు లేక పోవడం వలన కూడా కలగవచ్చు ఒక వ్యవస్థీకృతమైన ఇతరులను చంపకూడదు అనే నియమం ఉంటుంది మరలా ఇంకొకరు చెప్తారు అది సమాజంలో వ్యక్తుల హక్కు యుద్ధ సమయాలలో శత్రువులను హతమార్చవచ్చు.

### 5.93 వస్తు సంబంధమైన సంస్కృతి :

సంస్కృతిని వస్తువులను బట్టి ఇ కూడా గుర్తించవచ్చు మిషన్ల ద్వారా పనిముట్లు ద్వారా బట్టల ద్వారా ప్రధాన మార్గములు ద్వారా వాహనాల ద్వారా అధునాతనమైన గృహములు ద్వారా వస్తుపరమైన సంస్కృతిని చూడవచ్చు. పురావస్తు శాఖ వారు పాత నగరాల వెలికితీత కార్యక్రమం లో ఉంటారు. వారు ఆ నగరవాసులు ఉపయోగించిన వస్తువులను పనిముట్లను గమనించి వారి యొక్క సంస్కృతిని అభివృద్ధిని గుర్తిస్తారు.

వస్తు పరమైన ఆధారాలను బట్టి సంస్కృతిని గుర్తించడం కష్టం ఒక వస్తువును వివిధ సమాజాలలో విభిన్న రీతిలో వాడటం జరుగుతుంది ఉదాహరణ మన జాతీయ జెండా భారతీయులకు గౌరవం భక్తి భావన కానీ అదే సమాజాలలోని అదిమ జాతివారు జెండాను ఒక గుడ్డా భావిస్తారే తప్ప జెండాగా ఒక గుర్తు చిహ్నంగా భావించారు వస్తు పరమైన సంస్కృతి మానవుడు చేతిలో ఉంటుంది మార్పు చెందుతుంది.

సమాజాల యొక్క అభివృద్ధి వారు వాడే ముడి పదార్థాల మీద వారి వస్తు సంపద ఆధారపడి ఉంటుంది సమాజాలలో ని అభివృద్ధి యాంత్రికీకరణ మరియు సాంకేతికమైన అభివృద్ధి మీద ఆధారపడి ఉంటుంది సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి మానవుని అనుభవమునకు చిహ్నం.

**సాంస్కృతిక విలంబన :**

అగ్ బర్న్ అనే సమాజ శాస్త్రవేత్త సాంస్కృతిక విలంబన అనే పదమును ఉపయోగించాడు అతని ప్రకారం సంస్కృతి రెండు రకాలు, ఒకటి పరమైన సంస్కృతి రెండవది వస్తుపరంగా కానిది. వస్తు పరం కానీ సంస్కృతి కన్నా వస్తువు పరమైన సంస్కృతి చేసే అభివృద్ధి ఎక్కువ. వస్తు పురంకానీ సంస్కృతి వెనక పడిపోవడమే సాంస్కృతిక విలంబన.

## 5.10 సారాంశము :

సమాజ శాస్త్రవేత్తలు సంస్కృతిని నమ్మకము లతో విలువలలో నియమము క్రమశిక్షణ మరియు మౌతిక పరమైన వస్తువులను సమాజంలో ఉన్న అందరూ పంచుకోవటం అని నిర్వహించారు ప్రపంచంలో ప్రజలు వివిధ వైవిధ్యాలు విస్తృత సాంస్కృతిక రీతులు పాటించినప్పటికీ సంస్కృతికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. సంస్కృతి సమాజం లో ఉన్న ప్రతి వ్యక్తినీ తాకుతుంది మార్పు పరివర్తన తీసుకొని వస్తుంది.

సంస్కృతి మానవుడి ఆవిర్భావంతోనే క్రమంగా మొదలైంది. అది ఒక జీవశాస్త్రం మరియు సాంస్కృతిక ఆవిర్భవం అన్ని కోణాల్లోంచి చూడవచ్చు. సంస్కృతి క్రొత్తవి కనిపెట్టడం ద్వారా అభివృద్ధి చెంది సమాజంలో ఇనుండుంబడుతుంది సంస్కృతుల యొక్క సమ్మేళనం ద్వారా సంస్కృతితో మార్పు అభివృద్ధి గమనించగలం, సంస్కృతి పూర్తిగా నేర్చిన ప్రవర్తన దానిలో విలువలు కట్టుబాట్లు మరియు భాషా సమాజంలో ప్రతి వ్యక్తిని ఒక మార్గం లో నడిపిస్తుంది. వస్తు పరమైన సంస్కృతి వస్తు పరం కానీ సంస్కృతులలో చాలా మార్పులు చోటు చేసుకోవచ్చు దానిని సంస్కృతి విలంబణగా గుర్తించాము.

సంస్కృతిలో ఉన్న చిన్న భాగం లక్షణంగా భావించవచ్చు. ఏవి లేని చోట ఈ లక్షణం కనిపించదు. విలభనమైన లక్షణాలు కూడా మనం చూడగలం ఈ లక్షణాల కూడిక సాంస్కృతి లక్షణాలు విలంబన.

## 5.11 Books:

1. Peter I.Rose, Myron Glazer and Penina Middal Glaser, Sociology : Inquiring into society, Canfleid Press. New York, 1976

2. Gerid R. Leslie, Rocjard F.Larson and Benjamin L. Gorman. Introductory Sociology: Order and change in society Oxford University press, New York, 1976

3. William F. Ogburn and Meyer F. Nimkoff Sociology. The Riverside press, Cambridge, 1956

4. Palayam M. Bala sundaram. An Indroduction to Sociology. Macmillan India, 1981

5. Herskavits, M.J. Man and his works. The Science of Cultural anthopology, Alfred A. Knopf. New York 1948

6. Tylor, R.B. Cultural Ways : A Concise editon of introduction to Cultural Anthropology Ajlyn and Bacon Inc. Boston, 1980

5.12 ప్రశ్నలు

1. సంస్కృతి నిర్వర్తించి చర్తించుము

2. సంస్కృతి యొక్క ముఖ్య లక్షణములను సిశదకరింపుము.

3. సంస్కృతి యొక్క విధులను చర్చించుము

4. సంస్కృతి ఏవిధంగా అర్థం చేసుకుంటావు వస్తుపరమైన సంస్కృతికి వస్తుపరం కాని సంస్కృతికి వ్యత్యాసము ఏమి

5. ఈక్రింది వానిని క్లుప్తముగా వ్రాయము

(ఎ) సాంస్కృతి విలంబణ

(బి) ప్రమాణాలు

(సి) సంక్లిప్త సాంస్కృతి

Dr. Y. Ashok Kumar

## పాఠం-6

## సామాజిక సమూహాలు- రకాలు

విషయసూచిక

6.0 లక్ష్యాలు

6.1 పరిచయం

6.2 సామాజిక సమూహా- లక్షణాలు

6.3 సమూహాలు- రకాలు

6.4 సారాంశం

6.5 చదవదగిన గ్రంధాలు

6.6 ప్రశ్నలు

### 6.0 లక్ష్యాలు

సమూహము అన్న భావన గురించి చర్చించడం

సమూహా లక్షణాల గురించి అధ్యయనం చేయటం

సమూహా రకాల గురించి అధ్యయనం చేయటం

ఆదర్శ సమూహం మొదలగు విషయాలను గురించి చర్చించడం ఈ పార్టీ ముఖ్య ఉద్దేశం

## 6.1 పరిచయం

మానవుడు సంఘజీవి మానవుడు ఒంటరిగా జీవించడం ఊహాజనితమైన విషయంగా పరిగణించవచ్చు. వ్యక్తుల మధ్య ఖచ్చితమైన సంబంధాలు ఉన్నప్పుడు ఆ సంబంధాలు వ్యక్తుల్లో ఇతరులను సానుభూతిని పెంపొందించే విధంగా ఉన్నప్పుడే సమూహం అన్న మాటకు అర్థం చేకూరుతుందని సమాజ శాస్త్రజ్ఞులు భావిస్తారు

సామాజిక సమూహం మానవులను గుమిగుడేలా చేస్తుంది మెకై వర్ సామాజిక సంబంధాలను కలిగి కలిసి ఉండే మానవులను సమూహం అని నిర్వహించాడు. షెరిన్, మరియు షెరిఫ్ ప్రకారం ఇద్దరు లేదా అంతకుమించి వ్యక్తులుఉండి వారు ఉమ్మడి లక్ష్యంతో పని చేస్తూ ఒకరినొకరు చూసుకుంటూ ఉమ్మడిగా సామీప్యమైన చర్యలలో పాల్గొనేటప్పుడు వారిని సమూహం అని భావించవచ్చు. బొగార్డస్ అంతర్ సంబంధ పాత్రలను పోషిస్తూ వారు తమంతట తాము మరియు ఇతరుల చేత గుర్తింపు పొందిన ప్రజా సముదాయమును సమూహం అని నిర్మించెను విలియమ్స్ పరస్పర చర్యలు మరియు ఆత్మ చైతన్యవంతమైన సభ్యత్వం కలిగి ఉండే వివిధ వర్గాల ప్రజలను సమూహం అని నిర్వహించినాడు. హర్బన్ మరియు హంట్ ప్రకారం వ్యవస్థీకృతమైన మరియు ఒకటి లేదా అంతకు మించి ఉమ్మడి చర్యలను కలిగి ఉన్నటువంటి వ్యక్తుల మొత్తాన్ని సమూహం అని అంటారు.

## 6.2 సామాజిక సమూహాల లక్షణాలు

సామాజిక సమూహాల లక్షణాలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు

**1.. వ్యక్తులతో గుమిగూడి ఉంటుంది** : ప్రజలు ఒంటరిగా జీవించరు. సమూహంతో నివసిస్తారు వ్యక్తి లేనిదే సమూహం లేదని చెప్పవచ్చును

**2 వ్యక్తుల మధ్య పరస్పర చర్చలు :** సమూహంలోని వ్యక్తులు తరచుగా పరస్పర చర్యలు జరుపుతారు. పరస్పర చర్యలలో ఇద్దరూ లేదా అంతకుమించి వ్యక్తులు ఒకరినొకరు ప్రభావితం చేసుకుంటారు. ఇచ్చిపుచ్చుకునే సంబంధాలు సమూహాన్ని పటిష్ఠం చేస్తాయి.
**3 పరస్పర అవగాహన:** సామాజిక సమూహంలో ఇద్దరు లేదా అంతకు మించి వ్యక్తులు కలుసుకుంటూ ఉండి వారు ఒకరినొకరు ఎరిగివుంటారు.

**4 మనము అనే భావన:** సమూహంలోని సభ్యులంతా ఒకరినొకరు సహాయం చేసుకుంటూ సామూహిక లక్ష్యాలకు పాటుపడతారు. వారు ఇతరులపై సానుభూతిని కలిగి ఉంటారు వ్యక్తులలో సహకారం పెంపొందుతుంది ఇది సామూహిక ఆశయాలను సాధించుటకు ప్రేరేపిస్తుంది.

**5 సామూహిక ఐకమత్యం సమైక్యత :** సమూహ సభ్యులు వీరంతా ఒకే సమూహానికి చెంది ఉండటం వలన వారు ఐక్యమత్యంతో ఉంటారు వారిలో ఐకమత్యం సమైక్యత లోపించినప్పుడు సమూహం తన స్థిరత్వాన్ని కోల్పోతుంది.

**6 ఉమ్మడి ఆభిరుచి:** సాధారణంగా ఒక సమూహం లక్ష్యాలు, అభిరుచులు ముందుగానే పొందుపరచబడి ఉంటాయి. ఈ రకమైన అభిరుచులు లక్ష్యాలు కలవారు సమూహంలో సభ్యులుగా చేరతారు.

**7. పార్యూప్యంగల ప్రవర్తన:** సమూహంలోని సభ్యులకున్న ఉమ్మడి లక్షణాలు, ఉమ్మడి అభిరుచులు, సమైక్యత వలన వారిలో ఒకే రకమైన మనస్తత్వం దృక్పథాలు ప్రవర్తన పెంపొందుతాయి.

**8 సామూహిక ప్రమాణాలు:** ప్రతి సమూహానికి సొంత నియమాలు ప్రమాణాలు ఉంటాయి. వాటిని సభ్యులు పాటిస్తారు. ఈ ప్రమాణాలను వ్రాయబడిని శాసనాలుగా

చెప్పవచ్చును. ఆచారాలు, జానపద రీతులు, సాంప్రదాయాలు, మోర్స్ మొదలగు వాటిని సామూహిక ప్రమాణాలకు ఉదాహరణలుగా చెప్పవచ్చు.

**9. సమూహ పరిమాణం:** ఒక సమూహానికి మరొక సమూహానికి పరిమాణంలో తేడాలుంటాయి. ఒక సమూహం కుటుంబం లాగా చిన్నదిగా ఉండవచ్చు. అదేవిధంగా రాజకీయ పార్టీ వలె పెద్దదిగాను ఉండవచ్చును. సామాజిక సమూహము యొక్క పరిమాణము అ నమూహ లక్షణాలను నిర్ణయించడంలో అతి ముఖ్యమైన అంశంగా పరిగణించవచ్చు. ఈ పరిమాణమును ఆధారంగా చేసుకొని సమూహాలు వివిధ రకాలుగా విభజించబడతాయి.

**10. సభ్యులు చర్యలపై సమూహ నియంత్రణ:** సమూహంలోని పెద్దల చేత ఇతర సభ్యులు నియంత్రించబడతారు. సభ్యులు ఎవరైనా ఏదైనా తప్పు చేసినట్లయితే దానిని సవరించుకునే విధంగా వారు సలహాలివ్వబడతారు.

నిర్దిష్టమైన లక్ష్యాలను, ఆశయాలను సాధించటానికి సమూహాలు ఆవిర్భవించవచ్చు. ఈ లక్ష్యాలను సాధించుటకు సమూహాలు ఎక్కువ కాలం ఉండవచ్చు లేదా తక్కువ కాలం ఉండవచ్చు. లక్ష్యాలను బట్టి ఆ సమూహాల సభ్యుల మధ్య పరస్పర చర్యలు ఆధారపడతాయి. మరియు మారుతూ ఉంటాయి. ఎక్కువ కాలం వుండాలనుకునే సమూహాలు, నియమాలను, లక్ష్యాలను, మార్పు చేసుకుంటూ కొత్త సభ్యులను ఆకట్టుకుంటాయి. ఆ వ్యక్తులను ఆ సమూహాన్ని విడనాడ కుండా ఈ మార్పులు చేసుకుంటాయి.

కుటుంబంలో సమూహ లక్షణాలను గమనించవచ్చు. కుటుంబంలో భర్త, భార్య, తండ్రి, కొడుకు, అన్నా- చెల్లి మొదలగు వ్యక్తుల మధ్య సత్సంబంధాలు ఉంటాయి. కుటుంబ ఆశయాలకై వీరందరూ కలిసి పని చేస్తారు. కుటుంబ సభ్యులందరి అభిరుచులలో

తేడాలున్నా లేకపోయినా వారు మేమంతా ఒకటే అని భావిస్తారు. కుటుంబం ఒక ప్రత్యేకమైన విభాగం గా పనిచేస్తుంది. సభ్యులు ఎవరైనా కుటుంబ ప్రమాణాలను పాటించకపోతే వారు మందలింపు గురవుతారు. ఈ విధమైన కుటుంబం యొక్క లక్షణాలు ఇతర సమూహాలలో కూడా చూడవచ్చు

6.3 సమూహాలు- రకాలు:

సామాజిక సమూహాలను అనేక రకాలుగా విభజించవచ్చు. అయితే అన్ని రకాల సమూహాలను అధ్యయనం చేయటం వాటిని గుర్తుంచుకోవటం కష్టమైన విషయం. ఒక వ్యక్తి కుటుంబం, పాఠశాల మొదలగున అనేక సమూహాలలో సభ్యుడై ఉంటాడు. సామాజిక సమూహాలను కుల, లింగ, వృత్తి, నమ్మకం, జాతి, మతం, పరిమాణం సమూహాల ఆశయాలు లక్ష్యాల ప్రాతిపాదికన వివిధ సమూహాలుగా విభజించవచ్చును.

సమూహాలు పరిమాణంలో వివిధ రకాలుగా ఉంటాయి కొన్ని సమూహాలలో ఇద్దరి కంటే ఎక్కువ మంది సభ్యులు లేకుండా ఉంటే కొన్ని సమూహాలలో మిలియన్ ల వ్యక్తులు సభ్యులుగా ఉంటారు. కొన్ని సమూహాలు రహస్యంగా ఉంటే మరికొన్ని తమ ఉనికిని బహిరంగ పరుచుకుంటాయి. కొన్ని సమూహాలు అందరినీ సభ్యులుగా చేర్చుకుంటే కొన్ని కొంత మందిని మాత్రమే సభ్యులుగా ఆమోదింస్తాయి. కొన్ని సమూహాలు నియమ నిబంధనలను పాటిస్తే కొన్ని సమూహాలు వాటిని పాటించకపోవచ్చు. సమాజ ప్రాధాన్యత గురించి ఇంకా అధ్యయనం చేస్తున్నారని చెప్పవచ్చు.

వివిధ అంశాలను దృష్టిలో ఉంచుకుని వివిధ రకాల శాస్త్రవేత్తలు సమూహాలను ఈ క్రింది విధంగా విభజించారు.

**1. అంతస్సమూహాలు మరియు బహిస్స సమూహాలు**

**2 సమ వయస్సు సమూహాలు**

**3. ఆదర్శ సమూహాలు**

**4. ప్రాథమిక మరియు గౌణ సమూహాలు**

**5. ప్రత్యేక సమూహాలు**

**6.3.1 అంతస్సమూహాలు మరియు బహిస్సమూహాలు**

**అంతస్సమూహాలు : పన్నర్** అంతస్సమూహం మరియు బహిస్సమూహాలు మధ్య గల వ్యత్యాసాన్ని వివరించాడు. ఒక వ్యక్తికి ఏ సమూహానికి చెందుతాడో అది అతని అంత స్సమూహమవుతుంది. అంతస్సమూన సభ్యులంతా మన అను భావము కలిగి ఉంటారు. వారి మధ్య ప్రేమ, ఆప్యాయతలు, సానుభూతి కలిగి ఉండి సాధారణంగా ఒకే విధమైన పనులు చేస్తుంటారు.

ఒకే కులం, వర్గం, మతం, రాజకీయ భావాలు, కుటుంబం, తెగకు చెందిన వ్యక్తులను అంత సమూహ సభ్యులు గా పరిగణించవచ్చును.

**బహిస్సమూహాలు** : ఒక వ్యక్తి అన్ని సమూహాలలో సభ్యుడు అవ్వలేడు. వ్యక్తికి ఏ సమూహాలలో సభ్యత్వం లేదో ఆసమూహాలు అతనికి బహిస్సమూహాలవుతాయి. ఆధునిక సమాజంలో వ్యక్తులు అనేక సమూహాలలో సభ్యులుగా ఉండుటవలన **అంతస్సమూహాల మరియు బహిస్సమూహాల** సంబంధాలు ఒకదానితో ఒకటి కలిసిపోయి ఉంటాయి. పై తరగతి సభ్యులు క్రింది తరగతి వారిని **బహిస్సమూహంగా** భావిస్తారు. అయితే స్టేడియంలో జరిగే పోటీలలో ఒకే జట్టును సమర్థిస్తూ వీరిద్దరూ **అంతస్సమూహంగా** వ్యవహరిస్తారు. అదేవిధంగా ఒక మతానికి చెందిన

**అంతస్సమూహాంగా** భావిస్తున్న సభ్యులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారై ఉండి ఒకరికొకరు **బహిస్పమూహా** సభ్యులవుతారు.

**అంతస్సమూహా, మరియు బహిస్పమూహాల మధ్య తేడా**

| **అంతస్సమూహాం** | **బహిస్పమూహాం** |
|---|---|
| a) అంతస్సమూహా సభ్యుల మధ్య సంబందాలుంటాయి. | **a)** బహిస్పమూహాల సభ్యుల మధ్య స్వభావ రీత్యా దూరసంబందాలుంటాయి. |
| b) సభ్యుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని సమూహాం పనిచేస్తుందన్న భావం సభ్యులలో ఉంటుది | b) సభ్యులు ఇతర సభ్యుల పట్ల వ్యతిరేఖ వైకరాలను ప్రదర్శిస్తాడు. ఉదా:ముస్లింల పట్ల హిందువుల వైఖరి. |
| c) సభ్యుల మధ్య సంబందాలు ఒకరినొకరు సహాకరించవలెను. పరస్పర సహయం చేసుకునే విధంగా ఉంటాయి. ఇతురల హక్కులను గౌరవించుట జరుగుతుంది. | c) బహిస్పమూహాల సభ్యులు ఇతర సభ్యుల పట్ల ఉదాసీనిత పోటీ లేదా సంఘర్షణా పూర్వకమైన ప్రవర్తణను ప్రదర్శిస్తారు. |
| d) సభ్యుల మధ్య మేమంతా ఒక్కటే అన్న భావన బలీయంగావుండుట వల్లన వారిలో సౌభ్రాతృత్వం పెంపొంది త్యాగపూర్వకమైవ ప్రవర్తణను అలవరుచుకుంటారు. | d) సభ్యుల మధ్య సొంతవారమనే భావన ఉండదు. సభ్యుల పట్ల పరాయి భావాన్ని ప్రదర్శిస్తారు. |

### 6.3.2 సమవయస్సు సమూహాలు :

ఒకే వయసు వారు స్నేహితులు కలిసి అంత **అంతస్సమూహాంగా** రూపొందిస్తారు ఈ సమూహంలో ఎన్నుకోబడిన నాయకులు ఎవరూ ఉండరు. అయితే సమూహ సభ్యులందరికీ కూడా సమానమే అన్న ప్రమాణానికి కట్టుబడి ఉంటారు.

### 6.3.3 అధర్మ సమూహాలు :

హేమన్ అధర్మ సమూహ భావనను ప్రతిపాదించాడు తర్వాత టర్నర్, మోర్బన్ మరియు షెరీఫ్ ఈ భావన అభివృద్ధి పరిచారు. సమాజంలో కొన్ని సమూహాలు మనకి అధర్మ వంతమైనవి గా కనిపిస్తాయి. వాటిలో మనం సభ్యులు కాకపోయినా వాటిని మనం ఆదర్శంగా తీసుకోవచ్చు ఇటువంటివి అధర్మ సమూహాలు అంటారు వీటిలో సభ్యులు ప్రతి ఒక్కరూ తన ప్రవర్తనను లక్ష్యాలను, భావాలను ఇతరులతో పోల్చుకుంటారు దీని ఫలితంగా అతని వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుంది.

ఈ క్రింద పేర్కొనిన పరిస్థితులు నెలకొని ఉన్నపుడు ఏ సమూహ సభ్యులకైనా ఇతర సమూహం ఆదర్శ సమూహం అవుతుంది.

1. మొదటి సమూహంలోని కొంతమంది లేదా అందరు సభ్యులు రెండవ సమూహంలో సభ్యత్వం పొందాలి కోరుకున్నప్పుడు ఆ రెండవ సమూహం ఆదర్శ సమూహం అవుతుంది.

2. మొదటి సమూహ సభ్యులు కొన్ని విషయాలలో రెండవ సమూహా సభ్యులు వలె ఉండాలి అనుకున్నప్పుడు.

3. మొదటి సమూహ సభ్యులు రెండవ సమూహ సభ్యుల వలె కాకుండా ఉండుట వలన కొంత సంతృప్తిని పొందుతారు ఈ రెండు సమూహాల మధ్య తేడా కూడా కొంత మేరకు ఉండాలని కోరుకుంటారు.

4. మొదటి సమూహా సభ్యులు రెండవ సమూహాన్ని పోలిక ప్రమాణముగా తీసుకుంటారు

**6.3.4 అనైచ్ఛిక సమూహాలు ఐచ్ఛిక సమూహాలు మరియు ప్రాతినిధ్య సమూహాలు:**

డ్వైట్ శాండర్సన్ ఈ ముడంచెల విభజనను ప్రతిపాదించినాడు. శాండర్సన్ ప్రకారం **అనైచ్ఛిక** సమూహాలు కుటుంబం వలె బంధుత్వ ప్రతిపాదికన రూపొందుతాయి పుట్టుకతోనే ఒక వ్యక్తి కుటుంబ నమూన సభ్యుడవుతాడు.

సొంతగా ఐచ్ఛికంగా ఒక వ్యక్తి ఐచ్ఛిక సమూహ సభ్యుడు అవుతాడు అయితే అతను ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు సమూహం సభ్యత్వం నుండి వైదొలగుతాడు. ఉదాహరణ సంఘాలు యూనియన్లు ఐచ్ఛిక సమూహాలుగా పిలువబడతాయి కొంతమంది వ్యక్తుల చేత ఎన్నుకోబడిన లేదా నామినేట్ చేయబడిన వ్యక్తి వారి ప్రతినిధిగా ప్రాతినిధ్య సమూహంలో సభ్యుడు అవుతాడు.

**6.3:5 జన్యు సంబంధమైన మరియు కాంగ్రిగేట్ సమూహాలు :**

గిడ్డంగ్స్ సమూహాలను జన్యు సంబంధమైనవి. మరియు కాంగ్రిగేట్ సమూహాలు గా విభజించాడు. గిడ్డంగ్స్ ప్రకారం జన్యు సంబంధమైన సమూహంలో అనైచ్ఛికంగా పుట్టుక ద్వారా సభ్యుడు అవుతాడు. ఉదాహరణ కాంగ్రిగేట్ సమూహంలో వ్యక్తి స్వచ్ఛందంగా సభ్యుడు అవుతాడు.

### 6.3:6 సముదాయాలు మరియు సంఘాలు:

టోనిస్ సమూహాలను జెమినిషాస్ట్ మరియు జెసెల్ షాస్ట్ అను రెండు రకాలుగా విభజించాడు వాటిని ఇంగ్లీషులోకి తర్జుమా చేసినాడు జెమినిషాస్ట్ అనగా సముదాయము, మరియు జెసెల్ షాస్ట్ అనగా సంఘము అని అర్థం.

సముదాయమును ఒక నిర్ణీత భూభాగం లోని నివసిస్తూ ఉమ్మడి ఆధార పూరితమైన జీవితాన్ని గడుపుతున్న సమూహం అని సంఘమును ఒక ప్రత్యేక లక్ష్యంతో లేదా కొద్దిపాటి లక్ష్యాలతో వ్యవస్థీకృతమైన సమూహమును సంగమం అని చెప్పవచ్చును.

సముదాయము ప్రత్యేకమైన ఆసక్తులతో ఏర్పడదు. ఐచ్ఛికంగా గా సృష్టించబడదు. అయితే సంఘము కొన్ని ప్రత్యేక లక్ష్యాలు సాధనకై ఏర్పడుతుంది సముదాయం ప్రకృతి బద్ధం గానూ మరియు సంగం కృత్రిమంగా నూ ఏర్పడతాయి. సముదాయంలో సభ్యత్వం నిర్బంధం అయితే సంఘంలో సభ్యత్వం పొందటం స్వచ్ఛంద మైనది. సముదాయంలో సముదాయం భావము అనే ముఖ్య లక్షణం వ్యక్తులలో ఉంటే అది సంఘ సభ్యులలో ఉండదు, సముదాయం, ఆచారాలు, సాంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తే సంగం రాయబడినటువంటి చట్టాలు నియమాలకు ప్రాధాన్యత ఇస్తుంది.

**మిల్లర్** సామాజిక సమూహాలను సమస్తరీయ సమూహాలు మరియు విషమస్తరీయ సమూహాలు గా విభజించారు. సమస్తరీయ సమూహాలు చాలా పెద్దవిగా ఉండి విశాలమైన పరిధిని కలిగి ఉంటాయి. మత వ్యవస్థాపకులు కులవ్యవస్థాపనలు, జాతులు రాజకీయ పార్టీలు మొదలైనవి సమస్తరీయ సమూహాలకు ఉదాహరణగా చెప్పవచ్చు విషమ స్తరీయ సమూహాలు విభిన్న అంతస్తులను సూచిస్తాయి విషమ స్తరీయ సమూహాలు సమస్యరీయ సమూహాంలో ఉంటాయి.

**6.3.7** చార్లెస్ **ఎ ఎల్ వుడ్ :**

సమూహాలను 1. అనైచ్చిక మరియు ఐచ్చిక సమూహం

2. తాత్కాలిక మరియు శాశ్వత సమూహాలని రెండు రకాలుగా విభజించాడు ఉదాహరణ
1 కుటుంబం : అనైచ్చిక మరియు శాశ్వత సమూహం

2. సంగం- యూనియన్ : **ఐచ్చిక** మరియు తాత్కాలిక సమూహం

**6.3.8 లియోపోల్డ్**

**మానవ సమూహాలను 1 గుంపులు 2 సమూహాలు మరియు3 అమూర్తంగా గుమిగూడి వారు అను మూడు రకాలుగా విభజించాడు.**

**1 గుంపు** : సినిమా హాల్ వద్ద గుమిగూడి వారు

**2 సమూహం** : కొన్ని ఉద్దేశాలతో ఒకచోట కలిసేవారు ఉదాహరణ సంగం కుటుంబం పాఠశాల

3 అమూర్తంగా **గుమిగూడి వారు**: ప్రమాదం జరిగిన చోట గుమిగూడి వారు

**6.3.9 ప్రాథమిక మరియు గౌణ సమూహాలు :**

చార్లెస్ హెచ్ కూలే సమూహాలను ప్రాథమిక మరియు గౌణ సమూహాలుగా విభజించాడు కూలే ప్రాథమిక సమూహాన్ని సన్నూర్ యొక్క అంతస్సమూహంతో పోల్చ వచ్చును.

**ప్రాథమిక సమూహము** :ప్రాథమిక సమూహం సమాజానికి న్యూక్లియస్ వంటిది సమాజంలో అన్ని సమూహాలలో ప్రాథమిక మొట్టమొదటి గాక అత్యంతావశ్యకము ముఖ్యము అయినది ప్రాథమిక సమూహం అతి చిన్నది ఇందులోని సంఘ సభ్యుల

సంఖ్య చాలా పరిమితంగా ఉంటుంది సభ్యులు పరస్పర సహాయ సంపత్తులను అందజేసుకుంటారు. వారు ముఖా ముఖి సంబంధాలతో ఉండి మిగతా సభ్యుల సహవాసాన్ని మిత్ర త్వాన్ని మనసారా కోరుకుంటారు ఈ సమూహంలోని సభ్యులు సమిష్టి విధానాల ద్వారా తమ లక్ష్య సాధనకు ఉమ్మడి గానే కృషి చేస్తారు.

ఉదాహరణ: కుటుంబం సమ వయసు సమూహం క్రీడాకారుడు చిన్నపిల్లల సమూహం ఇరుగు పొరుగు వారు.

**ప్రాథమిక సమూహ లక్షణాలు :**

ప్రాథమిక సమూహ లక్షణాలనూ బాహ్య మరియు అంతర లక్షణాలుగా విభజించవచ్చును.

**బాహ్య లక్షణాలు:**

**1- పరిమితమైన చిన్న పరిమాణం :** ఈ సమూహ ప్రధాన లక్షణం దీని పరిమితమైన చిన్న పరిమాణం సభ్యుల సంఖ్య చాల తక్కువగా ఉంటుంది అందుచేతనే వ్యక్తులందరూ అన్ని కార్యక్రమాలలో పూర్తిగా పాల్గొనటానికి ఈ అవకాశం ఎక్కువగా ఉంటుంది దీనివలన సభ్యుల మధ్య ఉమ్మడి అభిరుచి పెంపొందుతుంది.

**2- భౌతిక సామిప్యం:** ఈ సమూహంలో సభ్యులు చాలావరకూ భౌతికంగా ఒకరికొకరు చాలా దగ్గరగా ఉంటారు కాబట్టి మనసు విప్పి కష్టసుఖాలను మాట్లాడుకోవడానికి వాటిని పాలు పంచుకోనడానికి ఆపదలో పరస్పరం ఒకరినొకరు ఆదుకోవడానికి అవకాశం ఉంటుంది.

**3-- స్థిరత్వం:** ఈ సమూహంలో సభ్యుల మధ్య స్నేహపూర్వకమైన సంబంధాలు పటిష్ఠ మవ్వాలంటే సమూహం స్థిరంగాను శాశ్వతంగాను నుండాలి కాలానుగుణంగా సభ్యుల మధ్య సంబంధాలు మెరుగుపడతాయి.

**4- అవిచ్ఛమైన సంబంధాలు : అవిచ్ఛమైన** సంబంధాలు సభ్యులలో ఒకరి ఆలోచనలు మరొకరితో పంచుకోవడం ద్వారా సన్నిహిత సంబంధాలను పెంపొందింప చేస్తాయి సంబంధాలు విచ్ఛిన్నమైనప్పుడు సన్నిహిత్యం కనుమరుగవుతుంది.

**అంతర్ లక్షణాలు :** సమూహ భాహ్య లక్షణాలను బట్టి అంతర్ లక్షణాలు అభివృద్ధి చెందుతాయి అవి :

**1- ఉమ్మడి లక్ష్యాలు:**

ఈ సమూహ సభ్యులు సమూహ ఆశయాలు లక్ష్యాలపై ఉమ్మడిగా పని చేస్తారు సభ్యులు ఒకరికొకరు తమ ఆనందాన్ని బాధలు పంచుకుంటారు.

**2-సాధవసంపత్తిగా గా సంబంధాలు:**

వ్యక్తుల ఆసక్తుల పై ఆధారపడి ప్రాథమిక సమూహాలు ఉండవు సభ్యుల మధ్య సంబంధాలు వారిలో ఆనందాన్ని సంతృప్తిని పెంపొందింప జేసే సాధనాలుగా ఉపయోగ పడతాయి.

**సామీస్యత:** ఈసమూహంలోని సభ్యులందరూ కూడా సన్నిహితంగాను దగ్గరగా ఉండటమే కాకుండా అనుభవంలోనూ తెలివితేటలలోను సమానంగా ఉంటారు.

**4-- వ్యక్తిగత సంబంధాలు:**

సభ్యుల మధ్య సంబంధాలు పూర్తిగా వ్యక్తిగతంగా ఉంటాయి మరియు ఒక వ్యక్తి స్థానాన్ని మరొక వ్యక్తితో పూరించలేని గా ఉంటాయి.

**5 పరిమితమైన స్వయం ఆసక్తి:**

సభ్యులు తమ సొంత లక్ష్యాలు సంతృప్తి కన్నా సమూహ సంతృప్తికి లక్ష్యాలపై పని చేస్తారు.

**6 కలుపుగోలు సంబంధాలు :**

ఈ సమూహ సభ్యులకు సంబంధాలు ఇతరులను కలుపుకుపోయే ఏవిధంగా చొరవగా ఉంటాయి.

**7- సమూహ నియంత్రణ:** సభ్యులపై సమూహం పూర్తి నియంత్రణ కలిగి ఉంటుంది వ్యక్తులు తప్పు దోవలో పోతున్నారని భావించినప్పుడు సమూహ ఉన్నత ఆశయాలకు వ్యతిరేకంగా సభ్యులు పోతున్నప్పుడు వారిని వారిస్తుంది.

**ప్రాథమిక సమూహం- ప్రాధాన్యత**

వ్యక్తిగతంగా సాధించలేని ప్రయోజనాలను ప్రాథమిక సమూహంలోని సభ్యులు పొంది ఈ సమూహంలోని ఈ క్రింది సామాజిక ప్రయోజనాలను పొందుతారు

**1) మూర్తి మధ్య అభివృద్ధి:**

ఫ్రాయిడ్ మరియు ఇతర మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు పేర్కొనిన ఈ విధంగా ఒక వ్యక్తి యొక్క మూర్తిమత్వం కుటుంబం మరియు క్రీడా సమూహం లోనే అభివృద్ధి చెందుతుంది

**2) సామర్థ్యంలో పెరుగుదల:** ప్రాథమిక సమూహంలోని వ్యక్తిమత్వాభివృద్ధి వల్లన అతని సామర్థ్యం కూడా పెరుగుతుంది ఒక కుటుంబంలో ఒక వ్యక్తి సంతానానికై ఎంతో సమర్థవంతంగా పని చేస్తాడు కానీ అదే సమర్థవంతమైన రీతిలో తన కోసం పని చేయడు
**3) మానసిక అవసరాలు సంతృప్తి :** ఈ సమూహం వ్యక్తి యొక్క మానసిక అవసరాలను తీరుస్తుంది సభ్యులు ఇతరులపై ప్రేమ, ఆప్యాయతలు ప్రకటించుకుంటూ రక్షణ కల్పించుకుంటూ మానసికమైన కోర్కెలను సంతృప్తి పరుచుకుంటారు.

**4) సాంఘికీరణ :** వ్యక్తులలో సాంఘికీకరణ ప్రక్రియ సరియైన రీతిలో జరిగేటట్లు సహాయపడుతుంది తద్వారా వ్యక్తుల సమూహం నియమాలకు కట్టుబడి ఉండేలా ప్రోత్సహిస్తుంది గౌన సమూహనియమాలకు కట్టుబడి వుండేలా ప్రొత్సహిస్తుంది.

**5) గౌణ సమూహం:** గౌణ సమూహాలు అన్ని విషయాలలోను ప్రాథమిక సమూహాల కంటే భిన్నంగా ఉంటాయి. **గౌణ సమూహం** పరిమాణంలో ప్రాథమిక సమూహం కంటే చాల పెద్దదిగా ఉంటుంది ఈ సమూహంలో సభ్యుల మధ్య పరిచయాలు అటు వచ్చి ఇటు పోయినా చందంగా ఉంటాయి వ్యక్తులు తమ అవసరాలను తీర్చుకోవడానికి పనులను నెరవేర్చుకోవడానికి మాత్రమే ఇతర వ్యక్తులతో సంబంధాలను ఏర్పరచుకుంటారు ఈ సంబంధాలన్ని తాత్కాలికమైనవి అవసరాలు పనులు నెరవేరగానే ఆ సంబంధాలు కూడా తెగిపోతాయి.

**లాండిస్: గౌణ సమూహ** సభ్యులు తాత్కాలికంగా కలుసుకుంటూ ఉంటారు వారి మధ్య వ్యక్తిగతం కాని సంబందాలుంటాయి. సాధారణంగా వారిలో పరస్పరం సహాయం దానికన్నా చేసుకునే పోటీపడే సంబంధాలు ఎక్కువగా ఉంటాయి.

**గౌణ సమూహ లక్షణాలు :**

**1- పరోక్ష సహకారం:** ఈ సమూహ సభ్యుల మధ్య సంబంధాలు వ్యక్తిగతంగా ఉండవు. వారి మధ్య ఉద్వేగభరితమైన మరియు ముఖాముఖి సంబంధాలు ఉండవు. సభ్యుల మధ్య చిన్నచిన్న ప్రకార్యాలు భిన్న అధికారాలు భిన్న హక్కులు ఉంటాయి ఒకరినొకరు పరోక్షంగా సహకరించు కుంటారు.

**2- పెద్ద పరిమాణం :** గౌణ సమూహాలు సాధారణంగా పెద్దగా ఉంటాయి దీన్ని సభ్యులు రాష్ట్రం దేశం ప్రపంచమంతటా వ్యాప్తి చెంది ఉంటారు ఉదాహరణ తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ దేశంలోనూ మరియు రెడ్ క్రాస్ సొసైటీ ప్రపంచమంతటా వ్యాప్తి చెంది ఉన్నాయి.

**3. ఒడంబడిక సంబంధాలు:** గౌణ సమూహ సంబంధాలు స్వభావరీత్యా ఒడంబడిక పూర్వకంగా ఉంటాయి ప్రతి ఒడంబడిక పార్టీ ఏదో ఒక ప్రత్యేకమైన ఉద్దేశంతో ఒప్పందానికి వస్తుంది. వ్యక్తి ఏమి చేయాలి, ఎంత కాలం చెయ్యాలి, ఏ పరిస్థితులలో ఎలా మెలగాలి ఏ ప్రయోజనాలు పొందుతాడు అన్న విషయాలు స్పష్టంగా ఉంటాయి.

**4. అ వైయుక్తిక సంబంధాలు:** గౌణ సమూహ సభ్యులు అనైయుక్తమైన మరియు ఫార్మల్ సంబంధాలు కలిగి ఉంటారు. సమూహ నియంత్రణ సభ్యుల పై అంతగా లేకపోవడం వలన వారు స్వేచ్ఛగా ఉంటారు సభ్యులు ముఖాముఖి కలుసుకోరు. సభ్యులు తమ బాధ్యతలు నిర్వహిస్తారు కానీ ఇతరుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండరు.

**5. స్వచ్ఛంద సభ్యత్వం :** ఈ సమూహంలో సభ్యత్వం పొందాలనే ఆసక్తి కలిగిన వ్యక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ్యత్వ రుసుము ఉంటే దానిని కట్టి సమూహ సభ్యులు గా నమోదు చేసుకుంటారు.

**6. స్వయం ఆధార పూరితం:** ఈ సమూహ సభ్యులు వారి మీద వారు ఆధారపడి వారి హక్కులను రక్షించుకుంటారు.

**7. వ్యక్తిత్వ అభివృద్ధి:** వ్యక్తి తన సొంత లక్ష్యాలతో ఈ సమూహంలో సభ్యుడు అవుతాడు వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకుంటాడు వ్యక్తులు తమ ఉద్దేశాలను తృప్తి పరుచుకున్న తర్వాత ఈ సమూహం నుండి విడిపోతారు.

**8. వ్యక్తి పాత్రను బట్టి అంతస్తు:** ఎత్తు ఒక వ్యక్తి పుట్టుకలను ఆధారం చేసుకొని కాకుండా అతను నిర్వహించే పాత్రను బట్టి అతను అంతస్థులు పొందటం జరుగుతుంది.

**9. చురుకైన మరియు చురుకుగానే సభ్యులు:** ఈ సమూహంలో సభ్యుల మధ్య సన్నిహిత సంబంధాలు లేకపోవుట వలన కొంతమంది చురుకుగా ను మరి కొంతమంది చురుకుదనం లేకుండా ఉంటారు.

**10. లక్ష్య సాధన:** ఈ సమూహ సభ్యులు ముఖ్య ఉద్దేశం తమ లక్ష్యాలను సాధించడం కార్మిక సంఘం తన సభ్యులైన శ్రామికుల పని పరిస్థితులను మెరుగుపరచడానికి ఏర్పడుతుంది.

**గౌణ సమూహ ప్రాధాన్యత:**

ఆధునిక మరియు పారిశ్రామిక సమాజాలలో గౌణ సమూహాలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. వేలమంది ప్రజలు తమ గ్రామాలను వదిలి ఉద్యోగాన్వేషణకై నగరాలను ఆశ్రయిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో వ్యక్తి తన అవసరాలను తీర్చు కొనుటకు గౌణ సమూహాల అయినా సంఘాలు యూనియన్ల మీద ఆధార పడుతున్నాడు.

గౌణ సమూహం వలన ఈ క్రింది ప్రయోజనాలన్నీ చెప్పవచ్చును.

**1. సామర్థ్యం:** గౌణ సమూహం శ్రమ విభజనకు పేరుగాంచింది ప్రతి వ్యక్తి తన ప్రత్యేక పాత్రను నిర్వహించవలసి ఉంటుంది సామర్థ్యానికి ప్రాధాన్యత ఉంటుంది.

2. **సామర్థ్యాన్ని తెలివితేటలను నిరూపించుకునే మార్గాలు:** వ్యక్తి శ్రమించి పని చేయుట ద్వారా తన తెలివితేటలను సామర్థ్యాన్ని నిరూపించుకోవచ్చు మంచి సామర్థ్యం తెలివితేటలు కలిగిన వ్యక్తులు ఉన్నత స్థానాలను పొందుటకు అవకాశాలు ఉంటాయి.

**3. విస్తృతమైన దృష్టి:** ప్రాథమిక సభ్యులు మానవత్వం అంతా సంకుచితంగా ఉంటుది. కానీ సభ్యులు మానవత్వం విస్తృతంగా ఉంటుంది ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించి ఉండుటవలన గౌణ సమూహంలో ప్రాంతీయ తత్వానికి కులతత్వానికి సంకుచితత్వాన్ని కి తావు లేదు.

| **ప్రాథమిక సమూహం** | **గౌణ సమూహాం** |
|---|---|
| **పరిమాణం** | |
| 1. **పరిమాణం చిన్నది** | 1. పరిమాణం పెద్దది |
| 2. సభ్యత్వం పరిమితంగానే చిన్న సంఖ్యతో ఉంటుంది | 2. సభ్యత్వం విస్తృతంగా ఉంటుంది |
| 3. చిన్న మరియు పరిమిత ప్రదేశంలో విస్తరించి ఉండే సభ్యులు తక్కువగా ఉంటారు. | 3 ప్రపంచంలో వివిధ ప్రదేశాలలో విస్తరించి సభ్యులు ఎక్కువ సంఖ్యలో ఉంటారు |
| ఉదాహరణ అధ్యయన సమసమూహం సమూహం కుటుంబం మొదలైనవి | ఉదాహరణ సంఘాలు యూనియన్ నగరం |

**సంబంధం :**

| | |
|---|---|
| 4. సభ్యుల సంబంధాలు వైయుక్తికంగా ముఖాముఖి సన్నిహిత ప్రత్యక్షంగానూ ఉంటాయి | 4. సభ్యుల సంబంధాలు అనైయుక్తికంగా పరోక్షంగానో ఫార్మల్ గా ఉంటాయి |
| 5. ఒక సభ్యుని స్థానాన్ని వేరే వ్యక్తితో పూరించుట కష్టమైన విషయం | 5. ఒక స్థానాన్ని వేరే వ్యక్తి తో స్థానాన్ని సులువుగా పూరించవచ్చు |

**సహకారం :**

| | |
|---|---|
| 6. సభ్యులు కలిసి చర్చించుకుంటూ నిర్ణయాలు తీసుకుంటూ ప్రత్యక్ష సహకారాన్ని కలిగి ఉంటారు. | 6. సభ్యులలో పరోక్ష సహకారం వుంటుది. సమూహ లక్ష్యాలను సాధించే విధంగా వుంటుది. |

**లక్షణాలు**

| | |
|---|---|
| 7. లక్ష్యాలలో తాదాత్మ్యం | 7. లక్ష్యాలలో వైవిధ్యం |
| 8. సమాజానికి పునాది వంటివి | 8. సమాజానికి అంత ముఖ్యమైనవి కావు |
| 9. సాధారణంగా సాంప్రదాయక మరియు గ్రామీణ సమాజాలలో చూడవచ్చు | 9. నగర ప్రాంతాలలో ఉంటాయి |
| 10. వేరే సమూహాలను చేర్చుకోవడం జరగదు | 10. ఇతర సమూహాలను చేర్చుకోవచ్చు. |

| | |
|---|---|
| 11. ఒక వ్యక్తి అంతస్తు పుట్టుకను బట్టి వయసును బట్టి ఉంటుంది | 11. వ్యక్తి అంతస్తు అతను నిర్వహించే పాత్రను బట్టి ఉంటుంది. |
| 12. వ్యక్తి మూర్తిమత్వాన్ని మొత్తంగా అభివృద్ధి చేస్తోంది | 12. మూర్తిమత్వానికి సంబంధించిన ఒక ప్రత్యేక ఆంశాన్ని అభివృద్ధి చేస్తుంది. |
| 13. ప్రేమ, సానుభూతి గుణాలు పెంపొందుతాయి | 13. వ్యక్తిత్వం స్వయం ఆసక్తి పెంపొందుతాయి |
| 14. ఆచారాలు సంప్రదాయాలు చేత నియంత్రించబడుతుంది | 14. చట్టాలు పోలీస్ చేత నియంత్రించబడుతుంది ఉంటాయి |
| 15. వ్యక్తి గతమైన మరియు అనంతమైన సంబంధాలు ఉంటాయి. | 15. సంబందాలు అటువచ్చి ఇటుపోయిన చందంగా ఉంటాయి. |

**6.4 సారాంశం:**

మానవుడు సమూహంలో జీవిస్తాడు సమూహం వ్యక్తి మూర్తి అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తుందని చెప్పవచ్చును చిన్నతనంలో వ్యక్తి మూర్తిమత్వాన్ని సమూహం తీర్చిదిద్దుతుంది యుక్తవయసులో కుటుంబం క్రీడా సమూహం ఇరుగుపొరుగు వారితో ఉన్న సన్నిహిత సంబంధాలు అతని అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయి ఇంకా సంతృప్తి కూడా వ్యక్తి మూర్తిమత్వ అభివృద్ధి లో మంచి పాత్ర వహిస్తుంది.

ఆదర్శ సమూహాలు అంతాస్సమూహాలు బహిస్సమూహాలు హాలు జెమిని స్టాఫ్, జే సెల్ స్టాఫ్ ప్రాథమిక, గౌణ సమూహాలు ప్రత్యేక సమూహాలు సమ వయసు సమూహాలు మొదలైన సమూహాలు సమాజంలో వ్యక్తుల అవసరాలను సంతృప్తి పరుస్తూ వారి మూర్తిమత్వాన్ని అభివృద్ధి చేస్తూ పాత్ర పోషిస్తున్నాయని చెప్పవచ్చును

6.4 చదవదగిన గ్రంధాలు

1. Charies H. Coolay Social Organization, New York, 1920.

2. Robert. M. Maciver Society Rinehart New York, 1937.

3. Kimball Young Sociology: A Study of Sociology and Culture.

American book company: New York,1942.

4.Willam F.Ogbum and Mayer. F. Nlmkoff, A hand book of Sociology

Routledge and Kegan Paut, London, 1964.

5.Willam J. Goode Principles of Sociology Mc Graw Hill Book company 1977.

6. Leonard Broom and Phillp Selznick; Sociology.: A text with adopted readings

Harper, Canada

7. Lawrence Ross, H: Perspectives on the Social Order : readings in sociology

MC Graw Hill Book Company, New York.

8. Harry M. Jhonson : Sociology; A Systematic Introduction, Allied Publishers, New Delhi

| | |
|---|---|
| Jaganatha Sharma. K | Sociology- An Introductio |
| Vijay Krishna Naidu. R | (A Telugu Academy M.A Text book) |
| C. Lakshmanne | Sociology in India |
| A.M. Shah | Some reflections on Sociological research and Teaching in India (In Sociological Bulletin) |
| Oommen T.K and Partha N | Inidan Sociology Reflections and Introspection |
| Dhanagare, D.N | Themes and Perspectives in Indian Sociology |
| Srinivas, M.N | Sociology in India and its future (In Sociological Bulletion) |

## 6.5 ప్రశ్నలు :

1 సామాజిక సమూహంను నిర్వహించుము? దాని లక్షణాలను వివరింపుము ?

2. ప్రాధమిక మరియు గౌణ సమూహాల మధ్య వున్న భేదాలను వివరింపుము ?

3. ఆదర్శసమూహాలు అంటే ఏమి ?

ఈక్రింది వాటి గురించి సంక్లిప్తంగా వ్రాయము.

ఎ) జెమిని షాస్ట్ మరియు జెసెల్ షాస్ట్

బి) అంతవ్యమూహం మరియు బహిస్యమూహం

Dr. V. Venkateswarlu

# పాఠం- 7

# సముదాయము

విషయసూచిక

7.0 లక్ష్యాలు

7.1 పరిచయం

7.2 సముదాయము-నిర్వచములు

7.3 సముదాయము-లక్షణాలు

7.4 సముదాయము-మరియు సమాజముల మద్యగల తేడాలు

7.5 సముదాయము మరియు సంఘము మధ్యగల భేదాలు

7.6 సముదాయము మరియు సంస్థ మధ్య తేడాలు

7.7 సముదాయ రకాలు

7.8 సారాంశము

7.9 చదవదగిన గ్రంధాలు

7.10 ప్రశ్నలు

## 7.0 లక్ష్యాలు

సముదాయము అర్థము భావన మరియు లక్షణాలను గురించి తెలుసుకోవడం సముదాయ రకాలను గురించి అధ్యయనం చేయడం.

సముదాయం యొక్క మౌళిక అంశములను అధ్యయనం చేయడం.

**ఈ పాఠ్య ముఖ్య లక్ష్యాలు.**

## 7.1 పరిచయం:

సముదాయము అన్నమాటను సాధారణంగా వృత్తిపరమైన సమూహాలకు (ఉపాద్యాయులు, డాక్టర్లు, కర్మాగార శ్రామికులు) కులానికి(వెనుకబడిన కులాలు , ఉన్నత కులాలు) వ్యవస్థలకు(విశ్వవాద్యాలయ సముదాయము) మతపరమైన సమూహాలకు మొదలగు వాటికి ఉపయోగిస్తుంటారు అయితే సమాజ శాస్త్ర దృక్పథంలో సముదాయానికి ప్రత్యేక అర్థం ఉంది.

ఉమ్మడి జీవితాన్ని గడుపుతూనిర్ణీతమైన అపక్తులతో భక్తులతో కలిసి నివసించే చిన్న లేదా పెద్ద సమూహాన్ని సముదాయం అంటారు. ఈసముదాయ సభ్యులందరి మధ్య సామాజిక సంబంధాలు ఉంటాయి.

సముదాయము అనే పదం రెండు లాటిన్ పదాలు అయినా com మరియు mumls నుండి ఉద్భవించింది. ఆంగ్లంలో com అనగా కలిసి అని మరియు mumls అనగా సేవ చేయడం అని అర్థం సముదాయము అనగా కలిసిమెలిసి పని చేయుట మరియు సేవ చేయుట అని అర్థం.

నిర్దేశిత భౌగోళిక సరిహద్దుల మధ్య ఉన్న ప్రాంతంలో నివశిస్తూ ఒకే సంస్కృతిని కలిగి ఉండి పరస్పర ఆధారాలైన శ్రమ విభజన ను సంతరించుకొని తామెల్లరు ఆ ప్రత్యేక

సమూహానికి చెందిన వారమనే భావనతో సమైక్యంగా జీవిస్తూ వ్యవస్థాయుతంగా చర్యలను జరుపుకుంటూ ఉండే ప్రజా సమూహాలను సముదాయాలుగా పేర్కొనవచ్చు.

### 7.2 సముదాయము- నిర్వచనాలు:

సముదాయం గురించి సామాజిక శాస్త్రవేత్తల తో ఏకాభిప్రాయం లేదు పలువురు సామాజిక శాస్త్రజ్ఞులు సముదాయము గురించి వేర్వేరుగా అభిప్రాయపడ్డారు. మెకైవర్ పేజ్ ఒక చిన్న లేదా పెద్ద సముదాయంలోని వ్యక్తులు ఒకే చోట ఏదో ఒక ప్రత్యేకమైన ఆసక్తిని మాత్రం కాక సాధారణ జీవితంలోని అన్ని పరిస్థితులను పాలుపంచుకుంటూ సమూహాన్ని సముదాయంగా నిర్వహించారు.

**ఫెర్డినాండ్ టోన్నిస్** ప్రకారం సముదాయంలో మానవసంబంధాలు సఖ్యమైనవిగా ఉంటాయి అవి సాధింప బడినవి కన్నా ఎక్కువగా ఆపాదించబడినవే అయి ఉంటాయి సముదాయ సభ్యులు స్థిరంగా ఉంటారు, ఏక జాతీయమైన సాంస్కృతిక ఉంటుంది సభ్యుల్లో సంఘీ భావం ఐక్యత హెచ్చుగా ఉంటుంది. ప్రాంతీయమైన సాంఘీకమైన భావాలు దృడంగా ఉంటాయి. సముదాయం గురించిన భావనను లోతుగా అధ్యయనం చేసి సముదాయాన్ని జెమిని స్టాఫ్ తో జెసిల్ స్టాఫ్ ని పోల్చిచూచిన వారిలో మొదటి వాడు **ఫెర్డినాండ్ టోన్నిస్.**

లేబర్ సముదాయానికి సంబంధించిన స్థలసామీప్యం అన్నది ఒక తప్పనిసరి నియమం కానక్కరలేదని మనుషుల సామాన్య ఆసక్తులే అవసరమైన నియమం అని భావించారు. **బొగార్డస్** ప్రకారం మనసు అన్న భావనను కలిగి ఉండి ఆ నిర్ణీతమైన ప్రదేశంలో నివశిస్తున్న సామాజిక సమూహాన్ని సముదాయం అంటారు.

**కింగ్స్ లీ డెవిస్** సాంఘిక జీవనంలో అన్ని అంశాలను చుట్టి వేయగల చిన్న ప్రాంతీయ సమూహం ను సముదాయంగా వర్ణించాడు.

**అర్నాల్డ్ గ్రీన్** ఉమ్మడి జీవితాన్ని గడుపుతూ చిన్న ప్రదేశంలో అవిచ్ఛన్నంగా నివశిస్తూ ఉన్నటువంటి ప్రజా సమూహాన్ని సముదాయం అని నిర్వహించారు.

**లూన్ బర్గ్** ఉమ్మడి అంతర ఆధార పూరితమైన జీవితాన్ని గడుపుతూ ఒక నిర్ణీత మైనటువంటి ప్రదేశం లో నివసిస్తూ ఉండే మానవ అ ప్రజా సమూహాన్ని సముదాయంగా నిర్మించాడు.

**మాన్ హైమ్** ఉమ్మడి లక్ష్యాలకై పనిచేస్తూ కలిసిమెలిసి నివసించే ప్రజా సమూహాన్ని సముదాయంగా వర్ణించాడు.

**7.3 సముదాయ లక్షణాలుః**

సముదాయ లక్షణాలు క్రింది విధంగా పేర్కొనవచ్చును.

**1 నిర్ణీతమైన ప్రదేశం :**

ఒక సముదాయంలోని వ్యక్తులందరూ ఒక ఒక నిర్ణీతమైన ప్రదేశాన్ని కలిగి ఉంటారు వారందరూ కలిసి జీవించుట వలన వారిలో సమైక్యతా భావం పెంపొందుతుంది.

**2 ప్రజా సమూహం :**

సముదాయమును ప్రజా సమూహంగా చెప్పవచ్చును వ్యక్తులు కలిసి జీవించే టప్పుడు ఒకరి విషయాలను మరొకరు పాలు పంచుకుంటూ ఐక్యతను ప్రకటించుకుంటున్నారు

**3 సముదాయ భావనః**

సముదాయ భావనను సముదాయం యొక్క ముఖ్య లక్షణాలుగా చెప్పవచ్చు సముదాయంలోని సభ్యులలో తామందరూ ఒకేవిధమైన జీవన రీతిని కలిగి ఉన్నామన్న గుర్తింపు ఉన్నప్పుడు మనము మనది అన్న భావనకు దారితీస్తుంది అయితే నగర

సముదాయంలో భావన లోపించిందని చెప్పవచ్చును. ఉదాహరణకు మహానగరాలలో లో నివసించే ఒక వ్యక్తికి తన ఇరుగు పొరుగు వారి గురించే తెలియక పోవడం.

**షాధర్మ్యం :** సముదాయ సభ్యులు సాధారణంగా ఒకే భాషను వైఖరి భావాలు మరియు ఒకే విధమైన లక్షణాలను కలిగి ఉంటారు అందువల్ల సముదాయ సభ్యుల మధ్య పాదర్మత ఏర్పడుతుంది.

**5 శాశ్వతమైనది :**

సంఘం వలె సముదాయం ఒక నిర్మితమైనటువంటి లక్ష్యంతో ఏర్పాటు అవ్వదు సముదాయం ఒక నిర్ణీత మైనటువంటి ప్రదేశంలో శాశ్వతమైన జీవితాన్ని కలిగి ఉంటుంది లక్ష్యాలను సాధించిన తర్వాత కనుమరుగైతే సముదాయం మాత్రం నెలకొని ఉంటుంది.

**6. ప్రకృతి బద్ధ మైనది:**

సముదాయము ఒక కమిటీ చేత గాని లేదా సమూహం చేతగాని లేదా ఒక చర్య చేతగాని సృష్టించబడినది కాదు. సముదాయము ప్రకృతి బద్ధంగా అభివృద్ధి చెందింది సముదాయాలు వాటంతట అవే ప్రకృతి విరుద్ధంగా ఏర్పడుతున్నాయి.

**7 ప్రత్యేకమైన వామ కరణం:**

సమాజానికి ఒక ప్రత్యేక నామకరణం ఉండదు. అయితే సముదాయానికి ఒక ప్రత్యేక నామకరణం ఉంటుంది దానికి ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా భావించడం జరుగుతుంది ఉదాహరణకు భాషా ప్రతిపాదక మీద ఆంధ్రప్రదేశ్ లో నివసించే ప్రజలను ఆంధ్రాస్ అని తమిళనాడు లో నివసించే వారిని తమిలయన్లు అని పిలుస్తారు.

**8 ఉమ్మడి జీవితం:**

సముదాయంలోని సభ్యులు ఒకే విదమైనటు వంటి జీవనాన్ని గడుపుతారు వ్యక్తుల జీవన విధానంలో అంతగా మార్పు ఉండదు ఆహారపు అలవాట్లు బట్టలు ధరించడం భాష మొదలగునవి అన్ని కూడా ఒకే విధంగా ఉంటాయి సభ్యులందరూ ఒక నిర్ణీతమైన అటువంటి ప్రదేశంలో నివసించుట వలన ఉద్వేగపూరితమైన మరియు సాంస్కృతిక ఐక్యతను కలిగి ఉంటారు.

**7.4 సముదాయము మరియు సమాజముల మద్య గల తేడాలు**

| సముదాయము | సమాజము |
| --- | --- |
| 1. సముదాయము వ్యక్తుల సమూహము | 1 సమాజం సామాజిక సంబందాల అల్లిక |
| 2. మూర్తమైనది | 2. అమూర్తమైనది. |
| 3. వ్యక్తుల సముదాయ సభ్యులుగా ఉంటారు. | 3. ఒక నిర్ణీతమైన ప్రదేశం అవసరం లేదు |
| 4.ఒక సముదాయంలో ఒకటి కన్నా ఎక్కువ సమాజాలుండవు | 4. ఒక సమాజంలో అనేక సముదాయలుంటాయి |
| 5. సమూదాయ భావన ముఖ్యమైన లక్షణము | 5. సమాజానికి సముదాయ భావన అంతగా అవసరం లేదు |

| | |
|---|---|
| 6.ఊమ్మడి లక్ష్యాలు తక్కువగా సమన్యయ పరచబడతాయి. | 6. ఊమ్మడి లక్ష్యాలు సమన్యయ పరచబడవు. |
| 7. ఊమ్మడి లక్ష్యాలు ఒడింబడిక అవసరం. | 7. ఊమ్మడి లక్ష్యాలు ఒడింబడిక అవసరం లేదూ. |

**7.5** సంఘం సముదాయం కాదూ. అయితే దానిని సముదాయంలోని ఒక సమూహాంగా పేర్కోనవచ్చును. ఇప్పుడు సముదాయనికి, సంఘానికు మధ్య గల భేదాలను ఆక్రింది విధంగా పరిశీలిద్దాము.

| **సముదాయము** | **సంఘం** |
|---|---|
| 1. ప్రకృతి పరంగా అభివృద్ధి చెందింది. | 1. కృత్రిమంగా సృష్టించబడింది |
| 2. ఒక ప్రత్యేకమైన లక్ష్యం ఉండదు. | 2. ఒక ప్రత్యేకమైన లక్ష్యం ఉంటుది. |
| 3. మానవ మూర్తిమత్వాభివృద్ధికి ఎక్కువ అవకాశం ఉంటుది. | 3. మానవ మూర్తిమత్వాభివృద్ధికి తక్కువ అవకాశం ఉంటుది. |
| 4 సభ్యత్వానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుది. | 4. సభ్యత్వానికి తక్కువ ప్రాధాన్యత ఉంటుది. |
| 5. సభ్యత్వం నిర్భంధమైనది. | 5. సభ్యత్వం స్వచ్ఛంధమైనది. |
| 6. సముధాయ భావన ముఖ్యమైనది. | 6. సముధాయ భావన ముఖ్యమ కాదు. |
| 7. ఆచారాలు సాంప్రదాయాల ద్వారా పనిచేస్తుంది. | 7. చట్టాలు, నియమాలు ద్వారా పనిచేస్తుంది. |

## 7.6 సముదాయము మరియు సంస్థ మధ్య తేడాలుః

మానవ సమాజంలో సామాజిక సంస్థలు విశిష్టతను కలిగి ఉన్నాయి. జంతు సమాజంలో లేని కొన్ని వ్యవస్థలు మానవ సమాజంలో మాత్రమే ఉన్నాయి. సామూహిక కార్యక్రమాలను అములు చేయడానికి ఏర్పడ్న పద్ధతులను లేదా విధానాలను సంసల్ని మెకైవర్ నిర్వహించినాడు. సముదాయానికి, సంస్థకు మధ్య గల భేదాలను ఆక్రింది విధంగా పరిశీలిద్దాము

| సముదాయము | సంస్థ |
|---|---|
| 1. సముదాయము ఒక మానవ సమూహం | 1. సంస్థను ఒక వ్యవస్థీకరమైన నియమాలుంటాయి. |
| 2. మూర్తమైనది. | 2. అమూర్తమైనది. |
| 3. వ్యక్తులు సముదాయ సభ్యులుగా ఉంటారు. | 3. వ్యక్తులు సంస్థల సభ్యులు కారు. |
| 4. సామాజీక జీవితాన్ని మొత్తముగా పరిగణిస్తుంది. | 4. జీవితం యొక్క ప్రత్యే ఆంశమును గురించి పరిగణిస్తుంది |
| 5. పరస్పర సంబందాలు మీద ఆధారపడి ఉంటాయి. | 5. మానవుల లక్ష్యాల మీద ఆధారపడి ఉంటాయి. |
| 6. సమదాయం దానంతటనే అభివృద్ధి చెందుతుంది. | 6. సంస్థ సముదాయంతో ఆవిర్భవిస్తుంది. |

| | |
|---|---|
| 7. ఒక నిర్ణితమైన ప్రదేశంలో సముదాయ భావనతో నివసిస్తున్న ప్రజాసమూహం. | 7. ప్రత్యేక అవసరాలను తీర్చడానకి ఏర్పడిన సమాజం యొక్క నిర్మతి |

**7.7 సముదాయ రకాలు:**

మానవ సముదాయాలను ఈ క్రింది పేర్కొన్న నాలుగు అంశాలను ఆధారంగా చేసుకొని వివిధ రకాలుగా విభజింపవచ్చును.

1. జనసాంధ్రత పరిమాణము
2. జనసంఖ్య తక్కువ ఉన్న ప్రాంతాలలో జనాభా మరియు సంపన్న విస్తరణ
3. మొత్తం సమాజంలో సముదాయము యొక్క ప్రత్యేకమైన ప్ర కార్యాలుమరియు

4 వ్యవస్థ రకం (సామాజిక ఆర్థిక రాజకీయ మరియు మతపరమైన వ్యవస్థ ) సముదాయమును క్రింది విధంగా విభజించవచ్చును

**a గిరిజన సముదాయము**

**b గ్రామీణ సముదాయము మరియు**

**c పట్టణ సముదాయము**

**7.7.1 గిరిన సముదాయము:**

మొదట సమాజంలో గిరిజన సముదాయం ఆవిర్భవించి తర్వాత కాలను గుణంగా గ్రామీణ సముదాయము మరియు పట్టణ సముదాయము అభివృద్ధి చెందినాయు.

భారత దేశ పరంగా గిరిజన సమూహాల అంటే కేంద్రం చేత, రాష్ట్రం చేత గుర్తించబడి 1950 వ సంవత్సరంలోని షెడ్యూల్ తరగతులకు సంబంధించిన అధ్యక్షుని ఆదేశం ప్రకారం అందులో చేర్చుకోబడిన కొన్ని సమూహాలు గిరిజన సముదాయం అనగా ఉమ్మడి నాయం కలిగి ఉండి ఒక నిర్ణీతమైన భూభాగంలో నివసిస్తూ ఒకే భాష

మాట్లాడుతూ వివాహానికి వృత్తికి సంబంధించిన ఆంక్షలు కలిగినటువంటి కుటుంబాల సమూహం. డి ఎన్ మజుందార్ ప్రకారం గిరిజన తెగ ప్రాదేశకమైన సంబంధం కలిగిన ఒక సామాజిక సమూహం. ఇది అంతర్వివాహ పద్ధతిని కలిగి ఉంటుంది ఏకార్యం లోనూ ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉండదు వంశపారంపర్యంగా గాని మరో విధంగా గాని గిరిజన అధికారుల చేతగాని పాలింప బడుతుంది. ఒకే భాషను లేదా మండలికానీ కలిగి ఉంటుంది. కానీ కుల స్వరూపంలో గల సాధారణమైన చెడు లక్షణాలను కలిగి ఉండదు. గిరిజన సాంప్రదాయాలను నమ్మకాలను ఆచారాలను పాటిస్తుంది. తమవి కానీ పరాయి భావాలను తన స్వభావం లోనివి గా స్వీకరించే విషయాలలో మాత్రం నికచ్చిగా ఉంటుంది జాతి భేదాల కి సంబంధించినంత వరకు ఏక జాతీయతను గురించి ప్రాదేశకమైన వ్యవస్థ గురించిన స్రృహను కలిగిఉంటుంది.

భారతదేశంలో నివసిస్తున్న కొన్ని గిరిజన సముదాయాలు తోడ, బడగ, ఇరుల, ఎరుకుల యానాది (దక్షిణ ఇండియా) కమీర్ బిల్లులు గోండులు (మధ్య ఇండియా) నాగ కుకి garo మరియు కాశి (ఉత్తర మరియు ఈశాన్య భారత దేశము).

**గిరిజన సముదాయ లక్షణాలు :**

**అల్ప పరిమాణం:** సంపూర్ణ పరిమాణం దృష్ట్యా భారతదేశంలో గిరిజన సముదాయాలు ఒకదానితో ఒకటి విభేధిస్తాయి. అల్ప పరిమాణానికి కేవలం 25 మంది సభ్యులు మాత్రమే ఉన్న అండమాన్ నీయులు అధిక పరిమాణం మిలియన్లు సభ్యులు గల మధ్య భారతదేశంలోని గోండులు చెప్పవచ్చు.

**2. ప్రాదేశిక సంబంధం- భౌగోళిక ఏకాకిత్వం:**

గిరిజన సముదాయాల గమన శీలత తక్కువగా ఉంటుంది బయటి ప్రపంచంతో వారి సంబంధం పరిమితంగా ఉంటుంది వారు ప్రపంచంతో సంబంధం లేకుండా ఏకాకిత్వంలో కొనసాగుతూ ఉంటారు.

**3. ఏక జాతీయత :**

గిరిజన సముదాయాలు భాష మతం సంస్కృతి మరియు ఆర్థిక వ్యవస్థ దృష్ట్య ఎక్కువ జాతీయతను కలిగి ఉంటారు.

**4. సామాజిక వ్యవస్థ :**

గిరిజన సామాజిక వ్యవస్థ తెగ ఏక జాతీయ సంతతి అయితే అన్నీ తెగలు ఆరాధన ప్రతీకలు కలిగి ఉంటాయి ఆ ప్రతీకలు ఒక ప్రత్యేకమైన మృగజాతికో వృక్షజాతి కో లేదా ప్రకృతి సంబంధమైన వాటికో సంబంధించి ఉంటాయి గిరిజన జాతి ఎప్పుడూ అంతర్వివాహ పద్ధతినే కలిగి ఉంటుంది వ్యక్తులు ఆపాధిత అంతస్తును కలిగిఉంటారు.

**5 రాజకీయ వ్యవస్థ:**

గిరిజన సముదాయం లలో ఒక ప్రత్యేకమైన రాజకీయ వ్యవస్థ ఉంటుంది వారికి కూడా పంచాయితీ వ్యవస్థ లు నాయకులు మరియు ఒక పెద్ద ఉండి సభ్యులందరినీ నియంత్రిస్తూ ఉంటారు.

**7.7.2 గ్రామీణ సముదాయం:**

గ్రామీణ సముదాయమును చిన్నదైనా తక్కువ జనసంద్రంతో కలిగిన సామాజిక ఆర్థిక భాష సంస్కృతుల మధ్య ఎక్కువ ఏక జాతీయత ఉన్నా మానవత్వం నివాసస్థానం పట్టణ సముదాయాల కన్నా అటు గిరిజన సముదాయాల కన్నా భిన్నమైన స్వరూపం కలిగి ఉంటుంది.

గ్రామీణ సముదాయాభివృద్ధికి అనేక కారకాలు దోహదం చేశాయని చెప్పవచ్చు

గ్రామీణ సముదాయాభివృద్ధికి దోహదం చేసే కారకాలు

**1. టోసో గ్రాఫికల్ కారకాలు:**

**టోసో గ్రాఫికల్ కారకాలైన** భూమి నీరు మరియు వాతావరణం కారణంగా కుటుంబాలు వలస పోయి ఒక నిర్ణీతమైన ప్రాంతంలో నివాసం ఉంటూ గ్రామీణ సముదాయాభివృద్ధికి దోహదం చేస్తున్నాయి.

**a) భూమి:** సారవంతమైన భూమి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతుంది తద్వారా సముదాయాలు ఆవిర్భవిస్తాయి సారవంతమైన భూమి లేని చోట సాధారణంగా ప్రజలు నివాసం ఉండక సముదాయాలు ఆవిర్భవించవు. సారవంతమైన భూమి ఉన్న చోట అనేక గ్రామాలు రూపొందుతాయి.

**బి) నీరు :** గ్రామీణ సముదాయాల అభివృద్ధికి నీటి వసతి కూడా చాలా అవసరం. వీరు వ్యక్తుల యొక్క అవసరాలను త్రాగుట స్నానం చేయుట శుభ్రపరచుట తీర్చడమే గాక భూమిని సాగు చేయడానికి కూడా తోడ్పడుతుంది భారతదేశంలో చాలా గ్రామాలు నది తీరాన ప్రాంతాలలోనే ఏర్పడుట వలన అక్కడ వ్యవసాయం బాగా అభివృద్ధి చెందినది అని చెప్పవచ్చు.

**c) వాతావరణం :** గ్రామ సముదాయాభివృద్ధికి దోహదం చేసే కారకాలలో వాతావరణం కూడా ప్రధానమైనది వాతావరణం వ్యక్తి యొక్క ఆరోగ్యాన్ని మరియు వ్యవసాయాన్ని బాగా ప్రభావితం చేస్తుంది అతివృష్టి అనావృష్టి కరమైన పరిస్థితులు వాతావరణంలో నెలకొన్న చోటా మనిషి ప్రశాంతంగా జీవించలేడు.

**2. ఆర్థిక కారకాలు :** వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ మరియు కుటీర పరిశ్రమల అభివృద్ధిని గ్రామీణ సముదాయాల అభివృద్ధికి దోహదం చేసే ఆర్థిక కారకాలలో ముఖ్యమైనదిగా చెప్పవచ్చును.

**a వ్యవసాయం :** గ్రామీణ సముదాయాభివృద్ధి పూర్తిగా ఆ ప్రాంత వ్యవసాయాభివృద్ధి మీద ఆధారపడి ఉంటుంది ఒక ప్రాంతంలో ఉత్పత్తి రాబడి ఎక్కువగా ఉంటే అక్కడ గ్రామీణ సముదాయాలు బాగా ఫలవంతము గా ఉంటాయి. సాంకేతిక అభివృద్ధిని ఉపయోగించిన ప్రాంతాలలో గ్రామీణ సముదాయాలూ బాగా అభివృద్ధి చెందుతాయి కొండ ప్రాంతాలలోనూ మరియు సారవంతమైన భూములు లేని చోట పేదరికం తాండవిస్తోందని చెప్పవచ్చు.

**b గ్రామీణ ఆర్థిక వ్యవస్థ :** గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరొక ప్రధానమైన ఆర్థిక కారకం ఉత్పత్తిని ఎక్కువ సాధించాలంటే రైతులు నాణ్యమైన విత్తనాలను మంచి ఎరువులను భూమిని లోతుగా దున్నించడం చేయవలసి ఉంటుంది. రైతు కు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా సహకార బ్యాంకులు సహకార విత్తన నిల్వలను సహకారం గిడ్డంగులను ప్రభుత్వం ఏర్పాటు చేసి రైతులకు చేయూత నిస్తుంది. గ్రామీణ సముదాయం లో చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి వ్యవస్థీకృతమైన ఆర్థిక వ్యవస్థ అవసరమవుతుంది చిన్న తరహా పరిశ్రమలకు అవసరమైన సామాగ్రిని మరియు ముడిసరుకులను కొనుగోలు చేయడానికి మరియు ఉత్పత్తిని విక్రయించడానికి సరి అయిన వసతులు ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంటుంది.

**c ) కుటీర పరిశ్రమలు :** గ్రామీణ సముదాయeభివృద్ధి లో కుటీర పరిశ్రమలు ప్రధాన పాత్రను వహిస్తాయి భూమిలేని వ్యక్తులకు కుటీర పరిశ్రమలు ఉపాధిని కల్పిస్తాయి. కుటీర పరిశ్రమల ద్వారానే బొమ్మలు, బుట్టలు బెల్లం మొదలగు వస్తువులు తయారు చేయడం ద్వారా పేద వారు కూడా ఉపాధిని పొందుతారు.

**d) సాంఘిక కారకాలు :** గ్రామీణ సముదాయాల అభివృద్ధిలో సాంఘిక కారకాలైన ప్రశాంతత, సహకారం ప్రజ్ఞ మరియు రక్షణ ప్రధాన పాత్ర వహిస్తాయి.

**a) ప్రశాంతత :** గ్రామీణ ప్రాంతాలు ఆర్థికంగా మరియు ఆరోగ్య పరంగా అభివృద్ధి చెందాలంటే అక్కడ అంతర్ మరియు బాహ్యా పరమైన ప్రశాంతత ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**b) సహకారం:** గ్రామీణ ప్రాంతాలలో వ్యక్తులు ఒకరినొకరు సహకరించుకోవడం ద్వారా ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందుతాయి.

**c) ప్రజ్ఞ మరియు శ్రమ :** ప్రజ్ఞ మరియు శ్రమ లేకుండా ఏ వ్యక్తి కూడా వ్యవసాయ పరమైన సమస్యలను ఎదుర్కొన లేడు అధికముగా శ్రమించుట ద్వారా మరియు ప్రజ్ఞ ద్వారా సాంకేతిక ప్రగతిని సాధిస్తూ మరియు దానిని వ్యవసాయరంగంలో అమలు చేస్తూ తద్వారా అధిక లాభాలను గడించవచ్చు. ఈ రెండు లక్షణాలు ద్వారానే పాశ్చాత్య దేశాలలోని అనేక గ్రామాలు అభివృద్ధి చెందాయని చెప్పవచ్చు.

**ఆవరణాత్మక కారకాలు :**

స్టీఫర్ ప్రకారం గ్రామీణ సముదాయాభివృద్ధికి ఒక ప్రాంతం యొక్క ఆవరణామత్మాక పరిస్థితులు ముఖ్యమైనవి రవాణా సౌకర్యాలు పరిశ్రమలు భూమి ఉపరితలం మొదలగునవి సముదాయ సామాజిక వ్యవస్థను ప్రభావితం చేస్తాయి

గ్రామీణ సముదాయమును ప్రభావితం చేసే ఆవరణాత్మక మౌళిక అంశాలను క్రింది విధంగా పేర్కొనవచ్చును

**a జనాభా :** గ్రామీణ ప్రాంతాలలోని సామాజిక జీవితాన్ని ప్రభావితం చేసే అంశాలలో జనాభా ముఖ్యమైనదని చెప్పవచ్చు జనాభా పెరిగేకొద్దీ గ్రామాలు పట్టణాలు గాను నగరాలుగాను రూపొందుతాయి ఈ విధంగా గ్రామీణ ప్రాంతాలు పట్టణాలుగా నగరాలుగా మారేటప్పుడు వ్యవస్థాపన సౌకర్యాలూ కూడా బాగా అభివృద్ధి చెందుతాయి అక్కడ విభిన్నమైన సంస్కృతులూ కులాలూ మరియు మతాల ప్రజలు ఉండుటవలన అది విభిన్న సామాజిక ప్రక్రియలకు దారితీస్తుందని చెప్పవచ్చును.

**b వృత్తి:** వృత్తి కూడా గ్రామీణ జీవనాన్ని ప్రభావితం చేస్తుంది గ్రామాలలో వ్యక్తుల యొక్క విభిన్న సామాజిక మరియు ఆర్థిక అంతస్తులు వారి యొక్క వృత్తిని బట్టి ఆధారపడతాయి.

**c పట్టణము నుండి దూరం:** గ్రామీణ ప్రాంతాల లోని వ్యక్తుల యొక్క జీవన విధానం ఆ గ్రామం పట్టణం నుండి ఎంత దూరంలో ఉన్నది అన్న అంశం మీద కూడా ఆధారపడి ఉంటుంది పట్టణం నుండి ఎక్కువ దూరం ఉన్నటువంటి గ్రామాలు బట్టలు ఫర్నిచర్ కాస్మోటిక్స్ మొదలగు వసతులు లేక అసౌకర్యానికి గురవుతాయి అటువంటి గ్రామీణ జీవనం పురాతన మతం ప్రభావానికి లోబడి ఉంటుంది అయితే పట్టణాలకు దగ్గర ఉన్నటువంటి గ్రామాలు అన్ని మౌలిక వసతులు కలిగి సౌకర్యవంతంగా ఉంటాయి పట్టణ ప్రభావం గ్రామాలపై పడటం వలన గ్రామాలు వ్యాపార పూర్వకంగా ప్రగతి పూర్వకంగా పయనిస్తాయి హేతువాద దృక్పథం పెంపొందుతుంది.

d **సామాజిక వ్యవస్థాపన:** గ్రామీణ సముదాయాన్ని ప్రభావితం చేసే అంశాలలో సామాజిక వ్యవస్థను ప్రధానమైన అంశంగా చెప్పవచ్చు గ్రామాలలో సామాజిక వ్యవస్థ కుల వ్యవస్థ మీద ఆధారపడి ఉంటుంది అయితే ఇది గిరిజన వ్యక్తుల ఉమ్మడి కుటుంబాలలోని సామాజిక వ్యవస్థకు భిన్నంగా ఉంటుంది.

గ్రామాలలో వృత్తి అంతస్తు ఎత్తు ఆర్థిక పరిస్థితులు మరియు జీవన ప్రమాణ స్థాయి అన్ని కూడా కుల వ్యవస్థను బట్టే ఉంటాయి వ్యక్తుల మధ్య ఉన్నటువంటి సంబంధాలు కూడా కుల వ్యవస్థను బట్టే ఉంటాయి.

e. **భౌగోళిక ప్రదేశం:** గ్రామంలోని భౌగోళిక ప్రదేశం అక్కడ నివసించే వ్యక్తుల యొక్క సామాజిక జీవనాన్ని ప్రభావితం చేస్తుంది. అడవులు పర్వతాలు మైదానాలు ఎడారులు లేదా పోలార్ ప్రాంతాలలో ఉన్నటువంటి ఇ గ్రామాలలోని సామాజిక ఆర్థిక సంస్కృతిగా మతపరమైన మరియు రాజకీయ జీవన విధానంలో అనేక తేడాలుంటాయి ఇవే గాకుండా వ్యక్తుల యొక్క అలవాట్లు వృత్తులు ఆహారపు అలవాట్లు బట్టలు ధరించడం మొదలైన విషయాలలో కూడా భిన్నత్వం ఉంటుంది మైదాన ప్రాంతాలలో ఉన్న గ్రామాలలోని వ్యక్తులు ఎక్కువగా వ్యవస్థీకృతం గాను మరియు ప్రగతి పూర్వకంగా నూ ఉంటారు అయితే అడవులు మరియు పర్వత ప్రాంతాలలో గ్రామాలలోని వ్యక్తులు ఎక్కువగా మూఢనమ్మకాలతో పేదరికంతో మగ్గుతూ ఉంటారు ఈ విధంగా ఆవరణాత్మక పరిస్థితులు ఒకే విధంగా ఉండక గ్రామీణ సముదాయాల సామాజిక జీవనాన్ని ప్రభావితం చేస్తాయని చెప్పవచ్చును.

### 7.7.3 నగర సముదాయం:

దేవుడు గ్రామాన్ని సృష్టిస్తే మనిషి నగరాన్ని నిర్మించాడన్న సూక్తి అన్ని చోట్లా వినబడుతుంది ప్రస్తుతం భారతదేశంలో 75 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తూ ఉంటే కేవలం 25 శాతం నగరాలలో నివసిస్తున్నారు. మిగులు ఆహార పదార్థాలు మరియు ముడిసరుకుల లభ్యం తక్కువ ధరతో రవాణా సౌకర్యాలు మరియు కమ్యూనికేషన్ల సౌకర్యం నర్తక వ్యాపారుల పారిశ్రామిక విప్లవం రాజకీయ మిలటరీ ప్రకార్యాలు ఆరోగ్య విద్యకు సంబంధించి వృత్తిపరమైన సేవ మొదలగు అంశాలు ఆధునిక నగర సముదాయాలను ఎంతో ప్రభావితం చేస్తున్నాయని చెప్పవచ్చు.

పురాతన యుగంలో సుమారు 4000 బీసీ లోనే నగరాలైన నైలు టై గ్రీన్ యూఫ్రేటస్ మరియు ఇండస్ ఆవిర్భవించాయి మధ్యయుగంలో సాంకేతిక అభివృద్ధి ఖనిజాలు చేతి వృత్తులు రచనలు మరియు ప్రింటింగ్ లను ఉపయోగించుట ద్వారా నగరాలు అభివృద్ధి పడటానికి తోడ్పడ్డాయి ఆధునిక యుగంలో పారిశ్రామిక విప్లవం ఫలితంగా నగరాలు ఆవిర్భవించాయని చెప్పవచ్చును అధికోత్పత్తిని సాధించుట ద్వారా నగర మార్కెట్ వ్యవస్థ బాగా అభివృద్ధి చెందింది. ఆధునిక విద్య టెలిఫోన్ రేడియో విద్యుత్ రైలు విమానం కంప్యూటర్ ఆటోమొబైల్ ప్రెస్ మొదలగునవి నగర సముదాయాలను బాగా ప్రభావితం చేశాయి ఈ విధమైనటువంటి నగర సముదాయాలకు ఢిల్లీ కలకత్తా బొంబాయి మద్రాసు కాన్పూర్ అహ్మదాబాద్ హైదరాబాద్ బెంగళూర్ త్రివేంద్రం మొదలైన నగరాలను ముఖ్య నగరాలుగా చెప్పవచ్చును.

### నగర సముదాయం యొక్క ప్రధాన లక్షణాలు:

1. జన సాంద్రత చదరపు మైలు కి ఒక వెయ్యి లేదా ఒక చదరపు కిలోమీటర్ కి 400 తగ్గకుండా ఉండాలి

2. మంచి రవాణా సౌకర్యాలు

3. 5000 మరియు అంతకన్నా ఎక్కువ జనాభా ఉన్నటువంటి సముదాయం

4. సౌర, అణు,. విద్యుత్. శక్తి. మొదలగు వాటిని ఉపయోగించుట

5. సమాచార వ్యాప్తి కేంద్రాలు ఉండుట

6. మూడొంతుల మంది సముదాయ సభ్యులు వ్యవసాయేతర వృత్తుల పై ఆధారపడ్డట

7. వ్యక్తులు ఎక్కువగా ఒకచోట నుంచి మరొక చోటుకు తరలి పోవడం.

8. దూరపు సంబంధాలు

9. వై ధర్మ్యం

10. ఆ వైయుక్తిక సామాజిక సంబంధాలు

11. సంకీర్ణ మైన సామాజిక జీవనం

నగరాల అభివృద్ధికి ఈ క్రింద పేర్కొన్న అంశాలను కూడా ముఖ్యమైన కారణాలుగా చెప్పవచ్చును

1. పవిత్ర స్థలాలు 2 అనుకూల వాతావరణం 3. రవాణా మరియు కమ్యూనికేషన్ సౌకర్యాలు 4. వ్యవసాయ పరమైన వసతులు 5. కంటోన్మెంట్ లు 6. మూలధన స్థాయి 7.సాంస్కృతిక కేంద్రాలు 8.విద్యా కేంద్రాలు 9. కళా కేంద్రాలు 10. వాణిజ్య కేంద్రాలు నగరాల అభివృద్ధికి ఈ క్రింద పేర్కొనబడిన కారకాలు ఎంతో దోహదం చేశాయని చెప్పవచ్చు.

**1. పారిశ్రామిక విప్లవం:**

పారిశ్రామిక విప్లవం ఫలితంగా పరిశ్రమలకు దగ్గరలో పెద్ద మార్కెట్లు నివాసాలు మరియు షాపింగ్ కాంప్లెక్స్ లు అభివృద్ధి చెందుతాయి.

**2. పరిసరాల కారకం:** పరిశ్రమల సాంకేతిక సంపత్తి వలన పరిసరాల నగరాల అభివృద్ధి లో తమ పాత్రను తగ్గించుకున్నాయి. కృత్రిమ వర్షాలు సృష్టించడం ఏసీ బిల్డింగ్ లు మరియు రవాణా సౌకర్యాల వల్లన ప్రజలు ఒకచోట నుండి అన్ని సదుపాయాలు ఉన్న మరొక చోటకు తరలిపోతున్నారు. అన్ని సౌకర్యాలు ఉన్న చోట ప్రజలు కేంద్రీకృతం అవుతున్నారు తద్వారా నగరాలు అభివృద్ధి చెందుతున్నాయి. ఉదాహరణ గల్ఫ్ దేశాలలో వాతావరణం చాలా వేడిగా ఉన్నప్పటికీ వారి బిల్డింగ్ ఏసి ఉండటం వలన సౌకర్యవంతంగా గడుపుతున్నారు.

కొన్ని ప్రాంతాలలో ప్రకృతి పరమైన పరిసరాల కారణంగా పరిశ్రమలు మరియు నగరాలు అక్కడ అభివృద్ధి చెందుతున్నాయి.

1. ఎయిర్ క్రాఫ్ట్ మాన్యు ఫాక్షరింగ్ ఇండస్ట్రీ -బెంగళూరు

2 ది సన్ సైన్ ఫ్లోరిడా, అమెరికా

3. టెక్స్ టైల్ ఇండస్ట్రీ- అహ్మదాబాద్ ఈ విధంగా వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్న చోట్ల పరిశ్రమలు అభివృద్ధి చెంది కాలక్రమేణా ఆ ప్రాంతాలు నగరాలుగా అభివృద్ధి చెందాయి.

**3. సాంకేతికపరమైన కారకాలు:**

సాంకేతికమైన ప్రగతి ఫలితంగా రవాణా, కమ్యూనికేషన్ సౌకర్యాలు మాన్యుఫాక్చరింగ్ మొదలగులవి అభివృద్ధి చెందటం వలన నగరాలు అభివృద్ధి చెందాయి.

**4. వ్యవసాయం విప్లవం:**

వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను ప్రవేశపెట్టిన వలన ట్రాక్టర్ల ను ఉపయోగించుట విత్తనాలు చల్లే మిషన్ ఉపయోగించుట భూమిని దున్నటకు మిషన్ ఉపయోగించుట మొదలగు పనులను చేయుటకు తక్కువ శ్రామికులు అవసరమవుతారు. అనగా గ్రామాలలో నివసించే వారు నిరుద్యోగులుగా మారతారు వారు తక్కువ వేతనాల కే పని చేస్తారు వీరిని ఉపయోగించుకోవటానికి పెట్టుబడిదారులు మరిన్ని పరిశ్రమలు స్థాపిస్తారు.

**5. రవాణా సౌకర్యాలలో పెరుగుదల:**

నగరాల అభివృద్ధిలో రవాణా సాధనాలు ప్రధాన పాత్రను వహిస్తాయి రైలు బస్సు లారీ విమానం మొదలగు సౌకర్యాలు లేకుండా ఏ ప్రాంతాలు కూడా వ్యాపార కేంద్రాలుగా అవ్వవు .

గతంలో ఎద్దుల బండి ని రవాణా సాధనంగా ఉపయోగించే రోజులలో అది అధిక ఖర్చు మరియు అధిక కాలం వృథా అయ్యేది ఇప్పుడు కాలం చాలా ఆదా అవుతుంది వ్యాపార కేంద్రాలున్న చోట మహానగరాలు కూడా అభివృద్ధి చెందుతాయి ఉదాహరణ బొంబాయి కలకత్తా ఢిల్లీ మద్రాసు మొదలగునవి.

**6. ప్రసార సాధనాల అభివృద్ధి:**

ప్రసార సాధనాల అభివృద్ధి ఎంతో దూరంలో ఉన్న వ్యక్తులను కూడా చేరువ చేస్తుంది వీటి ద్వారా వ్యాపారాలు అభివృద్ధి చెంది తద్వారా నగరాలు అభివృద్ధి చెందుతాయి.

**7. విద్యాపరమైన కారకం :**

విద్యా కేంద్రాలన్న చోటా పట్టణ ప్రాంతాలు పెరుగుతాయి అక్కడ ఉపాధ్యాయులు విద్యార్థులు కలుసుకుంటారు వీరి అవసరాలు తీర్చుటకు హోటళ్ళు, రెస్టారెంట్లు సినిమా హాళ్లు మొదలగునవి ఆవిర్భవిస్తాయి. తద్వారా నగరాలు అభివద్ధి చెందుతాయి.

**8. జనాభా పెరుగుదల :**

నగరాలు అభివృద్ధి చెందటం లో జనాభా పెరుగుదల కూడా ఒక ముఖ్యమైన కారణం పెరిగే జనాభా అవసరాలు తీర్చుటకు హోటళ్లు, మార్కెట్ సినిమా హాల్ మొదలగునవి ఆవిర్భవిస్తాయి తద్వారా నగరాలు అభివృద్ధి చెందుతాయి.

**9. మునిసిపల్ సౌకర్యాలు మరియు వినోద సౌకర్యాలు :**

విద్యా వసతులు శిక్షణ కేంద్రాలు ఆరోగ్య వసతులు రెస్టారెంట్లు సినిమా హాలు మొదలగు సౌకర్యాలు ఉన్నా చోటా ప్రజలు ఎక్కువగా కేంద్రీకృతమై ఉంటారు తద్వారా నగరాలు కూడా అభివృద్ధి చెందుతాయి.

**10. రాజకీయ కారకాలు:**

పరిపాలనా పరమైన విధానాలు నిర్ణయాలు కూడా నగరాలు అభివృద్ధికి దారితీస్తాయి విశాఖపట్టణంలో, తమిళనాడు సేలంలో, కర్ణాటక హాస్పెటల్ లో స్టీల్ సిటీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయం తీసుకోవటంతో ఆ ప్రాంతాలు నగరాలుగా అభివృద్ధి చెందాయి

**11. వర్తక వాణిజ్యం:** పారిశ్రామికరణ ఫలితంగా అనేక వస్తూత్పత్తి జరుగుతుంది ఈ ఉత్పత్తిని విక్రయించడానికి మార్కెట్లు నెలకొంటాయి తద్వారా నగర అభివృద్ధి జరుగుతుంది.

**12. రక్షణ :** నగరాలభివృద్ధి లో రక్షణ ఉన్న ప్రాంతాలలోనే పెట్టుబడిదారులు పరిశ్రమలు వ్యాపారాలు నెలకొల్పటానికి ముందుకు వస్తారు తరచు వాణిజ్యపరమైన వివాదాలు జరిగే ప్రాంతాలలో నగరాలు అభివృద్ధి చెందవు. రక్షణ కరువు అవ్వటంతో కలకత్తా నుండి హైదరాబాదుకు కొన్ని పరిశ్రమలు తరలి వచ్చాయి హైదరాబాద్ ప్రజలు కొంతమంది తమ ఆస్తులను అక్కడే అమ్మి విజయవాడ మరియు విశాఖపట్టణం లో వ్యాపారస్తులు గా మారటం కేవలం రక్షణకు సంబంధించే జరుగుతుంది. టూరిస్టులను ఆకర్షించే ప్రాంతాలు కూడా అధిక జనాభా తో నిండి ఉంటాయి ఉదాహరణ కాశ్మీర్లో దాల్ సరస్సు ఊటీ డార్జిలింగ్ సిమ్లా నైనిటాల్ నీలగిరి కొడైకెనాల్ మొదలైన స్థలాలు టూరిస్టులను ఆకర్షిస్తాయి ఇక్కడ సౌకర్యాలు మెరుగు పడుట తద్వారా నగరాలు అభివృద్ధి చెందుతున్నాయి.

**7.8 సారాంశం :** ప్రజల ఒకరికొకర సహాయ సహకారాల అంద క నే ఉద్దేశంతో వారందరూ కలిసి ఏర్పాటైన వ్యవస్థనే సముదాయం అంటారు వారందరిలోను మనము అన్న భావన ఉంటుంది ఈ సముదాయ సభ్యులందరూ ఒక నిర్ణీత భూభాగంలో నివసిస్తూ ఉంటారు.

సముదాయము యొక్క మౌలిక అంశాలు 1. ప్రజా సమూహం 2. నిర్ణీత భూభాగం 3. సముదాయ భావన 4. ప్రకృతి అందమైనది 5. ఏక జాతీయత 6. ప్రత్యేకమైన నామం 7. చట్టబద్ధమైన అంతస్తులు ఉండదు 8. సముదాయ పరిమాణం మరియు 9.శాశ్వత త్వం సముదాయం సంఘంతో సమాజం సమస్యలతోనూ అనేక విషయాలలో విభేదిస్తుంది.

సముదాయమును మూడు రకాలుగా విభజించవచ్చు 1. గిరిజన సముదాయం 2.గ్రామీణ సముదాయం మరియు 3.నగర సముదాయం. ప్రతి సముదాయమునకు కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉంటాయి మొత్తం జనాభాలో 75 శాతం వరకూ గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తారు అయితే ప్రారిశ్రామికీకరణ, నగరీకరణ ఫలితంగా ప్రజలు

గ్రామాల నుండి అధిక సంఖ్యలో ఉపాధి కోసం నగరాలకు వలస పోతున్నారు తద్వారా పట్టణాలలో నివసించే ప్రజల శాతం పెరుగుతూ ఉందని చెప్పవచ్చు.

## 7.9 చదవదగిన గ్రంధాలు:


Brown, Robert : Explanation in Social Science 1963

Johnson, Harry.M : Sociology : A S ystrmatic Intrduction, Allied Publishers. New Delhi 1983

Goode, Willam.J : Principles of Sociology, Mc Graw-Hill Book Company New Delhi 1977

Ogbum, Willam F and Meyr F Nlmkoff: A hand book of Sociology


## 7.10 ప్రశ్నలు

1. సముదాయమును నిర్వహించుము సముదాయ లక్షణాలను చర్చించుము

2. సముదాయ వివిధ రకాలను వ్వరించుము.

3. సముదాయము మరియు సమాజమల మధ్య గల తేడాలను వివరింపుము.

4. గిరిజన సముదాయం యొక్క లక్షణాలను చర్చించుము

5. గ్రామీణ మరియు పట్టణ సముదాయల లక్షణాలను వివరింపుము.

6. పట్టణ సముదాయము వివిధ కాలలలో ఏవిధంగా అవిర్భవించి అభివృద్ధి చెందినదో తెలియజేయము.

7. ఆధునిక నగరాభివృద్ధిని ప్రభావితం చేసేఆంశాలను గురించి వివరింపుము.

8. సముదాయము అనగానేమి? సముదాయము సంఘం సమాజం, మరియు సంస్థలలో ఏవిధంగా విభేదిస్తుందో తెలియజేయుము.

Dr. V. Venkateswarlu

# పాఠం-8

# సామాజిక నిర్మతి- సామాజిక వ్యవస్థ

విషయసూచిక

8.0 ఉద్దేశ్యాలు

8.1 పరిచయం

8.2 సామాజిక వ్యవస్థ- అర్థం

8.3 సామాజిక వ్యవస్థలో నిర్మతి పాత్ర

8.4 సామాజిక వ్యవస్థ నిధి నిర్వహణలో సమస్యలు

8.5 విలువలు

8.6 సారాంశము

8.7 చదవదగిన గ్రంధాలు

8.8 ప్రశ్నలు

## 8.0 ఉద్దేశ్యాలు

ఎ) సామాజిక వ్యవస్థను చర్చించుట

బి) సామాజిక వ్యవస్థ నిర్మాణమును వివరించుట

**సి)** సామాజిక నిర్మితి దాని ఆర్థిక నిర్వచనాన్ని అధ్యయనం చేయటం

**డి)** సామాజిక వ్యవస్థలోను సాధారణ లక్షణాలను అధ్యయనం చేయటం

ఇ) సామాజిక వ్యవస్థ లోని ప్రాముఖ్యతను చర్చించుట

**8.1 పరిచయం :**

పద్ధతి అంటే విధానము సంబంధం కల్గిన ప్రతులు సామాఖ్య. ఈ సమాఖ్యలో వివిధ భాగాలు కలిసి ఉంటాయి. సూక్ష్మంగా చెప్పాలంటే పద్దతి క్రమంలో చెప్పబడినదే. ఈ పద్ధతి ఈ క్రింది లక్షణాలను కలిగి ఉంటుంది.

1. పద్ధతి వివిధ భాగాల యొక్క సమ్మేళనం.

2. కేవలం ఈ భాగాలను దగ్గర చేయడమే పద్ధతి అనిపించుకోదు.

3. తల్లిదండ్రులు ఆశించే ప్రవర్తన పిల్లల నుండి ఆశించే ప్రవర్తన భిన్నంగా ఉంటుంది.

4. భౌతిక పర్యావరణం నుంచి సామాజిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది.

5. భౌతిక వాతావరణంలోని లక్షణాలు గురుత్వాకర్షణ శక్తి ప్రాణవాయువు నిష్పత్తి సూర్యరశ్మి ఇవి అన్ని సామాన్యంగా సామాజిక వ్యవస్థకు దోహదం చేస్తాయి.

6. సామాజిక వ్యవస్థ లోని అవకాశాలు దాని యొక్క పరిధి పర్యావరణం పై ఆధారపడి ఉంటుంది.

7. సమాజంలో ఉన్నటువంటి భౌతిక పర్యావరణం వలన అక్కడ నివసిస్తున్నటువంటి ప్రజల యొక్క లైంగిక సంబంధాలను తద్వారా శిశు జననాల వలన ఈ సామాజిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది.

8. సామాజిక విధానంలో ప్రజల యొక్క వయస్సు వారి యొక్క స్త్రీ పురుష నిష్పత్తి గూడా వ్యవస్థ అభివృద్ధికి దోహదం చేస్తుంది.

9. సామాజిక వ్యవస్థ లోని వ్యక్తుల యొక్క భేధాభిప్రాయాలలో పాల్గొనే విధానం మీద అభివృద్ధి ఆధారపడి ఉంటుంది.

10. భౌతిక పర్యావరణం లో ఉన్నటువంటి మార్పులకు అనుగుణంగా సామాజిక వ్యవస్థకు మార్పు అవసరం స్థిరత్వం సర్దుబాట్లు సామాజిక విధానాన్ని బ్రతికించడానికి దోహదం చేస్తాయి.

11. సామాజిక వ్యవస్థ పూర్తిగా పరస్పర చర్య నుంచి జన్మిస్తుంది.

12. ఈ పరస్పర చర్య అర్థవంతంగా ఉండాలి అర్థంలేని పరస్పర చర్య వ్యవస్థను రూపొందించదు.

13. సామాజిక వ్యవస్థ ఒక ఐక్యత ఇందులో భాగంగా సంస్థలు కట్టుబాట్లు నియమాలు పద్ధతులు మరియు చట్టం ఈ వ్యవస్థను కట్టడి చేస్తుంది.

14. విధి నిర్వహణలో సామాజిక వ్యవస్థ ముఖ్య పాత్ర పోషిస్తుంది.

15. సామాజిక వ్యవస్థ సంస్కృతి పరస్పర చర్యల మీద ఆధారపడి ఉంటుంది సాంస్కృతిక విధానం సమాజంలో ఉన్న విభేదాలను అసమానతలను తొలగిస్తుంది

16. సామాజిక వ్యవస్థ పర్యావరణంలో ఒక భాగం

## 8.2 సమాజిక వ్యవస్థ అర్థం:

**టాల్ కాట్ పర్సన్స్** ప్రకారం సామాజిక వ్యవస్థలోని ఒక అంతర్ భాగమే, సామాజిక వ్యవస్థ, సామాజిక నిర్మితి, కంటే చాలా విశాలమైన భావన అనీ, వ్యవస్థ అనే భావన లోనే నిర్మితి వ్యవస్థాపన ప్రకారం అనే భావాలు ఉన్నాయని ఈయన చెప్పాడు అందుచేతనే సామాజిక ప్రకార్యాలకంటే సామాజిక నిర్మితికి ఎక్కువ ఉన్నదని పార్సన్స్ చెప్పాడు.

సామాజిక వ్యవస్థ సాంస్కృతిక కట్టుబాట్లు మరియు పరస్పర చర్యల మీద ఆధారపడి ఉంటుంది. ఈవ్యవస్థలో వ్యక్తి ముఖ్య పాత్ర పోషిస్తాడు. వ్యక్తి యొక్క ప్రవర్తన ఇతరులను ప్రభావితం చేస్తుంది ఈ ప్రవర్తన సామాజిక సంస్థల ద్వారా నిర్దేశిస్తుంది లేదా అదుపుచేస్తుంది.

సామాజిక వ్యవస్థ ఒక సంస్థ అది అభివృద్ధి చెందడానికి క్రమశిక్షణ అవసరం. క్రమశిక్షణతో పాటు పరస్పరచర్య మరియు విధి నిర్వహణ సంబందమైనటువంటి విధానం కావాలి.

సామాజిక నిర్మితి లో సామాజిక పరస్పర చర్య ముఖ్య పాత్ర పోషిస్తుంది. సామాజిక నిర్మితికి, సామాజిక వ్యవస్థకు చాలా దగ్గర సంబంధాలు ఉన్నాయి. అందులో భాగంగా రాజకీయ వ్యవస్థ మతపరమైన వ్యవస్థ విద్యా వ్యవస్థ ఆర్థిక వ్యవస్థ ఈ వ్యవస్థలన్నింటిలోను వ్యక్తి పరస్పర చర్య ద్వారా ముఖ్య పాత్ర పోషించగలడు.

సామాజిక పద్ధతిలో ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులు ప్రత్యక్షంగా లేక పరోక్షంగా కట్టుబడి ఉంటారు. సామాజిక వ్యవస్థ అధ్యయనంలో సామాజిక శాస్త్రవేత్త వ్యక్తి మరియు సమూహం యొక్క ప్రవర్తనను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సామాజిక శాస్త్ర వేత్తలకు చాలా విషయాలు కనబడవు. అన్ని సామాజిక వ్యవస్థలు వాటి యొక్క

అభివృద్ధి వ్యక్తుల మీద ఆధారపడి ఉంటుంది. ప్రతి వ్యక్తి సామాజిక వ్యవస్థ ఏదో ఒక పాత్ర పోషించవలిసి ఉంటుంది.

సామాజిక పరస్పర చర్య వ్యక్తుల యొక్క ప్రవర్తణ మీద ఆధారపడి ఉంటుది. వ్యక్తుల మధ్య పరస్పర చర్య జరిగినప్పుడు క్రొత్త విషయాలు బయటకు రావడం జరుగుతుంది. సామాజిక వ్యవస్థ ఒక వయస్సుకు, ఒక ప్రదేశానికి ఒక సమాజానికి సంబదించిన విషయం ఈసామాజిక వ్యవస్థ అన్ని చోట్ల సమాజంలో ఎప్పుటిలాగా ఉండదు.

ఈసామాజిక వ్యవస్థ సమాజంలో ఉన్నటువంటి వయసునకు ఆధారంగా సరిహద్దుల మీద మరియు సమాజాల మీద ఆధారపడి కాలానుగుణంగా మార్పు చెందుతుంది ఈ సామాజిక వ్యవస్థ నిత్యము మారుతూ అస్థిరత్వానికి దూరంగా ఉంటుంది. కొన్ని సమాజాలలో సామాజిక వ్యవస్థలు ఎక్కువగా అభివృద్ధి చెందుతూ అసమానతలకు దారి తీస్తుంది ఈ అసమానతలు కొంత కాలం వరకు ఉంటుంది ఈ సామాజిక వ్యవస్థ వలన సమాజం నిరంతరం నడుస్తూ ఉంటుంది.

## 8.3 సామాజిక వ్యవస్థలో నిర్మితి పాత్రః

సామాజిక నిర్మితి వ్యక్తుల యొక్క సంబంధాల మీద ఆధారపడి ఉంటుంది సామాజిక నిర్మితి లో సమాజ అభివృద్ధి ఇది దోహదం చేస్తాయి.

1. సామాజిక వ్యవస్థలో చిన్నచిన్న సమూహాలు వివిధ రకాల సంబంధాలను కలిగి ఉంటాయి.

2. వివిధ రకాల పాత్రలు అనేక రకాల స్థూల వ్యవస్థలోనూ భాగాలలోనూ వీటిని మనము చూడగలుగుతాము ప్రతి పాత్ర ఈ ప్రమాణాలతో ముడిపడి ఉంటాయి.

3. అదుపు చేసే ప్రమాణాలు చిన్న భాగాలను పాత్రలను నడిపిస్తాయి.

4. సాంస్కృతిక విలువలు సమూహాలు భాగాలు ప్రమాణాలు విలువలు ఇవి అన్ని నిర్మితి లోని భాగాలు.

**8.4 సామాజిక వ్యవస్థ విధినిర్వహణలో సమస్యలు:**

ప్రతి సామాజిక వ్యవస్థ నాలుగు రకాల అయినటువంటి సమస్యలను పరిష్కరించాలి

1 విధాన అజమాయిషీ ఉద్రిక్తత అజమాయిషీ

2. అనుసరించడం

3. లక్ష్య సాధన

4. సమైక్యత

5. సామాజిక నిర్మితి ఈ సమస్యలను చాలా వరకు పరిష్కరిస్తుంది పరిష్కరించుకోలేని పరిస్థితులలో వ్యవస్థ ప్రతిపత్తిని తన ఉనికిని కోల్పోయి అంతరించిపోతుంది

6. సామాజిక నిర్మితి లో సమస్యల పరిష్కారంలో భాగంగా వ్యవస్థ యొక్క అవసరాలను సామాజిక ప్రమాణాలు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సామాజిక నిర్మితి లో వీటిని పరిష్కారం చేయడం జరుగుతుంది

**1. విధాన అజమాయిషీ ఉద్రిక్తత అజమాయిషీ:**

సామాజిక వ్యవస్థ విధానాన్ని సామాజిక నిర్మితి నిర్వహించడం సామాజిక వ్యవస్థలో భాగంగా చెప్పవచ్చును ఆ వ్యవస్థలో ఉన్న పాత్రలు ఉపభాగాలు అచ్చట జరుగుతున్న మార్పులకు అనుగుణంగా గౌరవ స్వభావమును పెట్టుబడిగా పెట్టవలసిన అవసరం ఉంది సామాజికరణ పద్ధతిని ఈ సామాజిక వ్యవస్థ అవలంబించాలి దానిలో భాగంగా సాంస్కృతిక విధానాన్ని వ్యక్తిత్వాలను చెప్పించాలి.

సామాజిక విధానాలు సాంఘికరణ ద్వారా నేర్చుకోవడం ద్వారా పునశ్చరణ విధానాల ద్వారా పద్ధతుల ద్వారా మత సంబంధమైన సంస్కరణల ద్వారా మార్పు తీసుకురావడం జరుగుతుంది.

ఈ సామాజిక వ్యవస్థలో వ్యక్తిగతమైన సమస్యలు తలెత్తినప్పుడు సామాజిక వ్యవస్థ వాటిపై ఫలిస్తుంది.

ఉదాహరణకు కుటుంబ వ్యవస్థ లో కుటుంబ వ్యక్తుల యొక్క సమస్యలు మానసిక ఒత్తిడులకు తగ్గిస్తూ వారికి ప్రోత్సాహాన్ని అందిస్తూ వారికి ఏర్పడిన చిన్నచిన్న భౌతిక సమస్యలను కూడా ఈ వ్యవస్థ ద్వారా నయం చేయబడుతుంది.

**అనుసరించడం :** ఏ సామాజిక వ్యవస్థ అయినా కూడా సామాజిక మరియు ఆ సామాజిక పర్యావరణం ను అనుసరిస్తుంది.

**3. లక్ష్య సాధన :** ప్రతి సామాజిక వ్యవస్థ ఒకటి లేదా మరిన్ని లక్షణాలను సాధించడానికి సహకారాన్ని వినియోగించడం జరుగుతుంది లక్ష్య సాధనలో భాగంగా అనుసరించడం సామాజిక వ్యవస్థ కూడా సామాజిక మరియు ఆ సమాజిక పర్యావరణం ను అనుసరిస్తుంది.

**4. సమైక్యత :** విధాన అజమాయిషీ ఉద్రిక్తత అజమాయిషీ ఇవి రెండూ కూడా సమైక్యత లో భాగాలు వీటి మధ్య సంబంధాలతో సమైక్యత ముడిపడి ఉంటుంది ఈ వ్యవస్థలో ఉన్న సభ్యులు ఒకరికి ఒకరు పై నమ్మకంతో వ్యవహరించాలి.

**5. సామాజిక నిర్మితి:** సామాజిక సంస్థలు సామాజిక నిర్మితి ఉపయోగించి మనం సమాజంలో ఉన్న వ్యక్తల యొక్క ప్రవర్తనను అధ్యయనం చేయవచ్చు సామాజిక నిర్మితిని అధ్యయనం చేసేటప్పుడు సామాజిక సంస్థలతో పోల్చి అధ్యయనం చేయాలి సామాజిక నిర్మితి లో వ్యక్తుల మధ్య సంబంధాలు పరస్పర చర్యలు ముఖ్యం.

ప్రతి సమాజానికి ఒక నిర్మితి ఉంటుంది. అందులో భాగంగా జటిలమైన సంస్థలు శక్తి నిర్మాణం అంతస్తు ఇవి అన్నీ కూడా పరిగణలోకి తీసుకోవలసి వస్తుంది.

ఉదాహరణకు భారతదేశంలో కుల వ్యవస్థ

**సామాజిక నిర్మితి ఒక ముఖ్యమైన భాగం** అందులో మానవ సమాజం సామాజిక సమాజం ఉంటుంది జన్ సన్ ప్రకారం సామాజిక నిర్మితి వ్యక్తుల మధ్య సత్సంబంధాలు కలిగి ఉంటుంది అందులో భాగంగా ఈ సామాజిక నిర్మితికి వ్యక్తుల సమూహాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. టాల్ కాట్ పా ర్సెన్ ప్రకారం సామాజిక నిర్మితి లో సంస్థలు అనుసంధాన భాగాలు సామాజిక అనుసరణ మరియు అంతస్తులు విధులు ప్రతి వ్యక్తి అవలంబించవలసిన అవసరం ఉంది.

సామాజిక నిర్మితి క్రమమైన నిర్మాణం, వ్యక్తుల సామాజిక సంబంధాల కలయిక అందులో భాగంగా వ్యక్తులు విభిన్న పాత్రలు పోషిస్తారు సామాజిక నిర్మితి లో ముఖ్యమైన నిర్వచనాలు.

1. ఈవెన్స్ ప్రకారం సామాజిక నిర్మితి అనగా సమూహాల మధ్య ఉన్నటువంటి సంబంధాలు మరియు వ్యక్తిగత సంబంధాలు

2. నోడల్ ప్రకారం నిర్మితి భాగాల యొక్క క్రమబద్ధీకరణ రవాణా చేయగలిగినటువంటి భాగాలుగా విభజించవచ్చును

3. కారల్ మార్క్సిజం ప్రకారం సమాజ నిర్మితి అనగా పరస్పర చర్యలు కూడిక పరిశీలన ద్వారా ఆలోచన ద్వారా ఉత్పన్నమైనటువంటివి

4. టాల్ కాట్ పర్సన్స్ ప్రకారం సామాజిక నిర్మితి అనే పదం సంస్థల మధ్య సంబంధాలను సంస్థలకు సత్ సంబంధమైన మరికొన్ని సంస్థలకు సామాజిక ప్రతిపాదనపై ఉత్పన్నమైన అంతస్థులు మరియు పాత్రలు వ్యక్తి యొక్క ప్రతిపాదన పై ఆధారపడి ఉంటుంది.

5. Daryll Forde and Rad Cliffbrown ప్రకారం సామాజిక వ్యవస్థలో ఉన్నటువంటి భాగాలలో భాగంగా మానవుడు ముఖ్యభాగం ఈ వ్యవస్థ మనుషుల యొక్క సత్ సంబందాలమీద అపదలో ఉన్నటువంటి సమస్యల మీద ఆధారపడి ఉంటుంది క్రమబద్ధీకరించబడి ఉంటుంది.

**8.5 విలువలు:** విలువ అనగా క్రమబద్ధీకరించబడినటువంటి సంస్కృతిక కట్టడి వ్యక్తులు. ఈ విలువలను సమాజం చేత ఆమోదముద్ర వేయడం జరుగుతుంది.

ఈ విలువలు అనేవి సమాజంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. వ్యవస్థలను సరళీకృతం చేయడానికి పెంపొందించడానికి సామాజిక స్పృహ కలిగించడానికి ఈ విలువలు తోడ్పడతాయి. ఈ విలువల వలన చాలా వరకు ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించగలము.

ఈ విలువలు సామాజిక జాగృతి దోహదపడతాయి విలువలు సామాజిక కట్టడాలకు భిన్నంగా ఉంటాయి విలువలు చాలా వరకు సామాన్యంగా ప్రతి సమాజంలో ఉంటాయి ఈ విలువలు రెండు రకాలు.

1. వ్యక్తి విలువలు

2. సామాజిక విలువలు

1. **వ్యక్తి విలువలు** : ఈ విలువలను ప్రతి వ్యక్తి తాను సొంతంగా వినియోగించడం జరుగుతుంది. ఇది సొంత విలువ, ధనము, అధికారం, శక్తి కూడా వ్యక్తిగత విలువలు.

**2 సామాజిక విలువ** : సామాజిక విలువలను వ్యక్తులు మరియు మూర్తిమత్వం ద్వారా మనం వీక్షించవచ్చును. ఈ సామాజిక విలువలు వ్యక్తి యొక్క ఆలోచనను ప్రవర్తనను నియంత్రిస్తుంది సామాజికీకరణాలలో సామాజిక విలువలకు ముఖ్య పాత్ర పోషిస్తూ సామాజిక విలువలను వ్యక్తుల ద్వారా పెంపొందిస్తుంది అలా ఉత్పన్నమయ్యే విలువలు కొన్ని సందర్భాలలో ప్రక్క దోవ పట్టిన సామాజిక విలువల వలన స్థిరత్వం కోల్పోవడం జరుగుతుంది.సామాజిక విలువల పెంపొందించటం వ్యక్తుల యొక్క ప్రవర్తన పై ఆధారపడి ఉంటుంది.

**3. శక్తి:** శక్తి అనగా ఒక వ్యక్తి యొక్క సామర్థ్యం చేత ఇతరులను నియంత్రించబడు లక్షణం. సామాజిక వనరులను ఉపయోగించి జనజాగృతి దోహదం చేస్తుంది. శక్తి యొక్క సంబంధాలు సమాజంలో ప్రతి మూలకు చేరుతుంది సామాజిక వ్యవస్థలో సుస్థిరత్వానికి సమన్వయం చేయుటకు ఈ శక్తిని వినియోగిస్తారు. ఈ శక్తి సమాజం మార్పు చెందడానికి ఉపయోగపడుతుంది. సమాజంలో ఉన్నటువంటి వ్యక్తుల మీద పరిసరాలపై వారి ఆలోచనలపై ఆధారపడి ఉంటుంది. శక్తి అనేటువంటిది అచట ప్రజలు వారి పరిసరాలు మీద ఆధారపడి శక్తి కేవలం సమాజంలో కొందరి వద్దనే ఉంటుంది. క్రింది వర్గంలో ఉండే ప్రజలకు ఈ శక్తి ఏవిధంగా అందుబాటులో ఉండదు. ఈ శక్తి అనేది ధనిక వర్గాల ప్రజలను పోషిస్తుంది. శక్తి అనేది కుల వ్యవస్థ మీద ఆధారపడి ఉంటుంది ఇది ఎక్కువగా ఉన్నత కులం వారి చేతుల మీద ఆధారపడి ఉంటుంది దీనివలన దళితులు పేదలు అసమానతలకు చోటుచేసుకుంటున్నాయి.

**4. అధికారం :** అధికారం శక్తికి ప్రతిరూపం ఏ వ్యక్తి అయితే ఉన్నతమైనటువంటి స్థాయిలో ఉంటాడో ఆవ్యక్తి శక్తిని మరియు అధికారాన్ని చెలాయుస్తాడు. నిర్దేశిస్తాడు ఈ శక్తి మరియు అధికారం రెండు దగ్గరి సంబంధాన్ని కలిగి ఉంటాయి.

అధికారం ద్వారా శక్తిని వినియోగిస్తూ నిర్దేశిస్తూ కార్యక్రమాలను నడపడానికి దోహదపడతాయి ప్రతి వ్యవస్థ ఈ అధికారాన్ని వినియోగించడం జరుగుతుంది.

**5. సమూహాలు:** సమూహాలు అనగా వ్యక్తుల యొక్క పరస్పర చర్యల ద్వారా ఉత్పన్నమైన సమ్మేళనమే ఈ సమ్మేళనం లో ప్రతి వ్యక్తి యొక్క ప్రవర్తన సమూహము మీద ఆధారపడి ఉంటుంది. ఆచారాలు సాంప్రదాయాలు నియమాలు ప్రవర్తనలు విలువలు ఇవి అన్నీ కూడా సామాజిక సమూహాలలో అంతర్భాగాలు. ఆ సమూహాలలో ఉన్న వ్యక్తులు ఐకమత్యం కలిగిఉంటారు. వారి యొక్క అవసరాలను ప్రక్కన పెట్టి మనమంతా ఒకటి అనే భావనను కలుగజేస్తుంది ప్రతి సమూహమునకు కొన్ని ప్రమాణాలు ఉంటాయి. వీటిని సభ్యులు ఆచరణలో పెట్టవలసిన అవసరం ఉంది ఈ సమూహాలు సమాజమునకు భిన్నంగా కనిపిస్తాయి. సమాజంలో సభ్యత్వం మామూలు విషయం ఈ సామాజిక సమూహాలను అనేక రకాలుగా వర్గీకరించారు కూలే అనే సామాజిక శాస్త్రవేత్త సమూహాలను ఈ విధంగా పేర్కొనడం జరిగింది.

ప్రాథమిక సమూహాలు (కుటుంబ సమూహాలు)

ద్వితీయ సమూహాలు (స్కూల్ సంఘాలు)

ప్రాథమిక సమూహాలలో వ్యక్తుల మధ్య సంబంధాలు ముఖాముఖి సంబంధాలు ఉంటాయి ప్రాథమిక సమూహం యొక్క పరిణామం చిన్నదిగా ఉండటం వలన ప్రతి వ్యక్తి ఎదుటి వ్యక్తిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉంటారు.

ద్వితీయ సమూహాలలో అంత సంబంధాలు ఉండవు ఎందుకనగా ఈ సమూహాలు పెద్ద పరిమాణంలో ఉంటాయి.

**6. సంఘాలు :** సమాజంలో ఉండే సమస్యలను పరిష్కరించడానికి విలువలను కాపాడడానికి భద్రత కల్పించడానికి సాంఘిక న్యాయం కొరకు వ్యక్తులు సంఘాలుగా ఏర్పడి ఒకరికొకరు తోడ్పడి వారి సమస్యలను ఈ సంఘాల ద్వారా పరిష్కరించుకుంటారు.

ఉదాహరణకు: కుటుంబం, కార్మిక సంఘాలు, సాంస్కృతిక సంఘాలు మొదలైనవి.

సంఘాలు స్థాపించడంలో ముఖ్య ఉద్దేశము సాంఘిక న్యాయము మరియు మానవత్వం కొరకు పాటు పడతాయి కొన్ని వర్గాలలో అన్ని సమాజాలలో సంఘాలను చూడవచ్చును సంఘాలలో సభ్యత్వం స్వచ్ఛందం. ఈస్వచ్ఛందంగా చేస్తున్న కార్యకలాపాలకు చట్టం మరియు నిర్దేశించబడిన లేదా వ్రాయబడిన పద్ధతులు కూడా ముఖ్యం ఎవరైతే చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తారో వారి సభ్యత్వ చెల్లదు.

**7. సముదాయాలు :** సముదాయం అనగా సామాజిక ఉన్న వ్యక్తుల వర్గం అనేది సామాజిక సమూహాలు ప్రతి రూపం ప్రజలకు భాగస్వామ్యం జీవితం అలవర్చుకోవాలి. భాషా కట్టుబాట్లు నీతి నియమాలు సంస్కృతులతో భాగస్వామ్యాన్ని కలిగి ఉంటారు ఇక్కడ వ్యక్తులు ప్రజలు నిర్దేశించటం అయినటువంటి ఈ ప్రాంతంలో జీవితమును గడుపుతారు. సముదాయం అనేవి వాటి అంతట అవే ఉత్పన్నమైనది. ఏ చట్టం దానిని రూపొందించలేము. ప్రతి వ్యక్తి ఏదో ఒక మార్గంలో పుట్టిన వాడు ప్రతి సముదాయంనకు ఒక పేరు ఉంటుంది.

**8. సామాజిక సంస్థలు:** సామాజిక సంస్థలలో ప్రవర్తనకు సంబంధించిన విలువలు ప్రమాణాలు ఒడంబడికలు లిఖితా లేదా అలిఖిత న్యాయ సన్నిహితులు నియమము నిబంధనలు చట్టాలు తాత్విక సిద్ధాంతాలు ఉంటాయి ఈ సంస్థలు స్వభావ సిద్ధంగా ఉంటాయి. సంస్థలు, రూపాలు సమాజంలోని ప్రజలు ఆచార సంప్రదాయాలలోనూ కర్మకాండల లోనూ వ్యక్తుల అలవాట్లు లోనూ అభివృద్ధులలోను స్పష్టంగా కనిపిస్తాయి.

**నిర్వచనం:** వివిధ సామాజిక శాస్త్రవేత్తలు వివిధ రకాలగా నిర్వహించారు. కొంతమంది పెద్ద తరహా వ్యవస్థాపన గాను చిన్నచిన్న వ్యవస్థలను సంఘాలుగా పేర్కొన్నారు ఏ పరిమాణంలో ఉన్న వ్యవస్థ నైనా సంఘం గానూ వ్యవస్థ పూర్వకంగా నూ చేసే ప్రతి ప్రకార్యంగాను సంస్థగాను నిర్వహించ వచ్చును.

డైలిన్ ప్రకారం సమాజంలో ఒకటి కన్నా లేదా అంతకన్నా ఎక్కువగాని ప్రకార్యాలతో బాటు నిర్మితమైన ప్రమాణాలు, సామాజిక రీతిలు, జీవన రీతులు, చట్టాలు, మొదలైన కలిసి సంస్థగా పేర్కొనవచ్చును అంటే వ్యవస్థాయుతమైన జన బాహుళ్యం సంఘంగాను వ్యవస్థాపితమైన ప్రవర్తనను సంస్థగాను పేర్కొనవచ్చును.

సంస్థలు కొన్ని శాశ్వత ప్రమాణాలను నెలకొల్పడాన్ని సంస్థీకరణం అంటారు. ఈ ప్రమాణాలే సభ్యులకు అంతస్తులను తద్వారా పాత్రలు ఇచ్చి, ఆ పాత్ర విధులను ప్రకార్యాలను తెలియజేస్తాయి ప్రమాణం అంటే వ్యక్తుల ప్రవర్తన ఒక ప్రత్యేక రీతిగా ఉండాలి. అని ఆశించడం అందుచేత సంస్థీకరణాలలోని ప్రవర్తన తక్కిన సమాజ సభ్యులు ఆశించిన విధంగా ఒక క్రమ పద్ధతిలో ఉంటుంది.

## 8.6 సారాంశము:

సామాజిక వ్యవస్థలో సమూహాలు సమస్యలు మరియు సమాధానాలు ఉంటాయి సమూహాలు మిగిలిన వాటన్నిటికీ భిన్నంగా అన్ని వ్యవస్థలలోను ఉంటాయి. సమాజం సంస్థలు స్వభావసిద్ధంగా అమూర్తంగా ఉంటాయని పైన పేర్కొన్నాం. సమాజంలోని ప్రజల నిత్యవసరాలను తీర్చడానికి కొన్ని ఆచారణాయోగ్యమైన పద్ధతులను ప్రజలే రూపొందిస్తారు. క్రమక్రమంగా ఈ ఆచరణ పద్ధతులే. సర్వజనామోదమైన ఆచరణ పూర్వక పద్ధతులుగా రూపొందుతాయి తర్వాత ఇవి జనాభావా సాంప్రదాయాలలో సమన్వయం చెంది జనాభావ సాంప్రదాయం ఆమోదంతోనే సమాజంలో పటిష్టమైన సంస్థలుగా రూపొందుతాయి.

సమాజంలోని వ్యక్తుల ప్రతి మౌలిక అవసరాన్ని తీర్చడానికి ఒక్కొక్క ప్రత్యేక సంస్థ ఉంటుంది. సంస్థలు సమాజంలోని వ్యక్తులు అవసరాలను తీర్చడానికి ఆవిర్భవిస్తాయి. సమాజ వ్యవస్థాపనలోని ప్రకార్యాలన్నీ సంస్థలలో ఇమిడి ఉంటాయి వ్యక్తుల శారీరిక మానసిక ఉద్యోగిగా ప్రాథమిక అంతర్లీనమైన కోరికలను సంపూర్ణంగా సంతృప్తికరంగా సమాజం ఆమోదయోగ్యంగా తీర్చుకోవడానికి ఈ సంస్థలు బాగా తోడ్పడతాయి మానవుని మౌలిక అవసరాలు తిండి బట్ట గృహ వసతి నిద్ర అ లైంగిక తృప్తి మొదలైనవి సంస్థల ద్వారానే తీరతాయి.

సంస్థలలో కొన్ని శాశ్వత ప్రమాణాలను నెలకొల్పడాన్ని స్థిరికరణం అంటాము. ఈ ప్రమాణాలే సభ్యులకు అంతస్తులను తద్వారా పాత్రలు ఇచ్చి ఆ పాత్ర విధులను ప్ర కార్యాలను తెలియజేస్తాయి. ప్రమాణం అంటే వ్యక్తుల ప్రవర్తన ఒక ప్రత్యేక రీతిగా ఉండాలని ఆశించడం అందుచేత సమస్థికరణలోని ప్రవర్తన తక్కిన సమాజ సభ్యులు ఆశించిన ఆ విధంగా ఒక క్రమ పద్ధతిలో ఉంటుంది.

సంస్థలలోని వివాహ విలువలు కుటుంబ విలువలు రాజకీయ విలువలు ఆర్థిక విలువలు విద్యావిషయక విలువలు మత విలువలు సమాజ సభ్యులకు ఏది వాంఛనీయయో, అవాంఛనీయమో, ఏది నైతికమో ఏది అనైతికమో సమాజ శ్రేయస్సుకు ఏది అవసరమో ఏది అవసరం కాదు వీటికి సంబంధించిన విషయాలను తెలియజేస్తాయి.

సామాజిక సంస్థ లలో ప్రవర్తనకు సంబంధించిన విలువలకు ప్రమాణాలు ఆదర్శ సిద్ధాంతాలు ఉంటాయి వ్యవస్థా పూర్వకంగా పని చేసే ప్రతి ప్రకార్యాన్ని సంస్థ గా పేర్కొనవచ్చును సమాజంలో ముఖ్యంగా ఐదు రకాలైన సంస్థలు ఉంటాయి సంస్థలు స్వభావసిద్ధంగా అమూర్తంగా ఉంటాయి. సంస్థలు సమాజంలోని వ్యక్తులు అవసరాలను తీర్చడానికి ఆవిర్భవిస్తాయి సంస్థలలో కొన్ని శాశ్వత ప్రమాణాలను నెలకొల్పడానికి సంస్థీకరణం అంటారు సంస్థలు కొన్ని ప్రకార్యాలను కలిగి ఉంటాయి.

8.7 చదవదగిన గ్రంథాలు

1. Aron Raymond Progress and Disiasion: The Dialesstics of Mxoern Society, Praeger, New York 1968

2. Boguslaw, Robert, The New utoplans: A study of System Design and Social change, Oxford Ptentice Hall Englewood chiffs, 1965

3. Gerald Leslie et.al Introductory Sociology : order and change in Society, Oxford University Press New York 1976

4. Ogburn Willam F. and Meyer F. Nlimkoff : Sociology. The Reverside Press Massachusetts 1958

5. Bala Subramanyam Palayam,M : Introduction Sociology: A study Of Human Action and Interaction Mac Millan India- 1981

6. Harry M. Johnson Sociology: A Systematix Introduction allied Publishers New Delhi. 1983

7. Sharma, R.N Principle of Sociology, Media Promoters and Publishers bombay.1993

8.Jayaram. N Introductory Sociology Mac MillanIndia 1987

8.8 ప్రశ్నలు

1. సామాజిక వ్యవస్థను చర్చించుము

2 సామాజిక వ్యవస్థ లక్షణాలను తెలుపుము

3. సామాజిక వ్యవస్థ లక్షణాలను చర్చించుము

4. సామాజిక నిర్మితిలోని మౌలిక అంశాలను వివరింపుము.

5. ప్రమాణము యొక్క ప్రాధ్యాన్యతను చర్చించుము.

Dr. Y. Ashok Kumar

# పాఠం-9

# సామాజిక అంతస్థు-పాత్ర

విషయసూచిక

9.0 ఉద్దేశాలు

9.1 ఉపోద్ఘాతము

9.2 సామాజిక అంతస్తు ప్రాముఖ్యం

9.3 సామాజిక అంతస్తు పాత్ర

9.4 పాత్ర

9.5 సారాంశం

9.6 చదవదగిన గ్రంథాలు

9.7 ప్రశ్నలు

## 9.0 ఉద్దేశాలు:

1. అంతస్తు మరియు పాత్ర అర్థంమును నిర్వచనములను అధ్యయనం చేయుటం

2 సామాజిక అంతస్థు పాత్రల మధ్య సంబంధములను అధ్యయనం చేయుట

3. అంతస్తులలోని వ్యత్యాసాలను తెలుసుకొనుట

4 పాత్ర ప్రాముఖ్యతను చర్చించుట

## 9.1 ఉపోద్ఘాతము:

సమాజంలో వ్యక్తమయ్యే మౌలిక క్రమతను పరిశీలించి దానిని విశ్లేషించడం సమాజశాస్త్రం మాఖ్యో ద్దేశ్యము. సమాజ వ్యవస్థాపణలోనూ సామాజిక పరస్పర చర్యల లోను అంతర్గతంగా ఉన్న ఈ క్రమతకు ముఖ్య కారణం. ఆయా సమాజాల నిర్మితులలో ఉన్న సామాజిక ప్రమాణాలే. ఈ ప్రమాణాలు సమాజంలోని సభ్యుల మధ్య జరిగే పరస్పర చర్యలకు ఒక భావ యుక్తమైన అర్థాన్ని కల్పించి వాటిని నిర్ణీతమైన ప్రక్రియ మార్గాలద్వారా నడిపిస్తాయి. ఈ ప్రమాణాలే సామాజిక సంబంధాలకు సామాజిక పరస్పర చర్యలకు ప్రతీక స్వభావాన్ని కలిగించి వాటి మధ్య పద్ధతిలో రూపొందిస్తాయి. ఈ విధంగా సామాజిక ప్రమాణాలు సమాజానికి ఒక నిర్మితిని ప్రసాదిస్తాయి.

సామాజిక ప్రమాణాలలో అత్యంత అత్యంత సన్నిహిత సంబంధం కల్గి వీటివల్లనే సామాజిక క్రమతకు సమాజంలో గల వ్యవస్థాయిత చర్యలకు దోహదం చేసే మరొక్క సామాజిక దృగ్విషయాన్ని గురించి ఇక్కడ చర్చిద్దాం. సమాజం అంతస్థుల అల్లిక జిగిబిగి అని రాబర్ట్ బీర్ స్టెడ్ చెప్పినాడు సామాజిక అంతస్తు అనే భావనను సమాజ శాస్త్రజ్ఞులు ఆధునిక సంశ్లిష్ట సమాజాలను శాస్త్రీయ విశ్లేషణ గడించడానికి అత్యంత ఉపయుక్తమైన సాధారణంగా వినియోగించుకున్నారు.

## 9.2 సామాజిక అంతస్థు ప్రాముఖ్యత :

సామాజిక అంతస్తు అర్ధాన్ని ప్రాముఖ్యాన్ని ఒక చిన్న కథ ద్వారా తెలుసుకొనవచ్చును. ఈ కథ ఒక వైద్యుడు ఒక యువతి కి సంబంధించినటువంటి 20 సంవత్సరాల వయసులో ఉన్న యువతిని వైద్య పరీక్ష చేసిన పిమ్మట వైద్యుడు ఇట్లా చెప్పాడు శ్రీమతి కమల గారు మీకు శుభవార్త.

అందుకు ఆ యువతి ఇలా బదులు చెప్పింది నేను కుమారిని శ్రీమతిని కాను. వెంటనే డాక్టర్ అట్టి పరిస్థితుల్లో అయితే మీకు నేను చాలా చెడ్డ వార్త చెప్పవలసి ఉంటుంది అని అన్నాడు.

ఈ కథ సామాజిక అంతస్థు ప్రాముఖ్యాన్ని తేటతెల్లంగా విశదీకరిస్తుంది. ఒక శారీరక పరిస్థితి ఒక అంతస్తులో మంచివార్త గాను మరో పరిస్థితులలో చెడు వార్త గాను ఉంటుంది.

సామాజిక జీవితంలో నిరంతరమూ ఇట్టి పరిస్థితులు మనకు కోకొల్లలుగా తటస్థిస్తుంటాయి. నేటి ఆధునిక సంక్లిష్ట సమాజంలోనూ సామాజిక పరస్పర చర్యలన్నీ అంతస్తు ప్రతిపాదనపై మాత్రమే ఏర్పడినవిగాని వ్యక్తిగత ప్రతిపాదనపై మాత్రం కాదు.

ఉదాహరణకు : నేటి కళాశాల విద్యార్థి కళాశాలలో అనేకమంది గుమస్తా లతోనూ, బ్యాంక్ అధికారులతోనూ, బస్ డ్రైవర్ల తోనూ, ఇంకా అనేక మంది అధికారులతోనూ సామాజిక సంబంధాలు కలిగి ఉంటాడు. అయితే ఈ రకమైన వివిధ సామాజిక సంబంధాలను ఇంత మంది వివిధ వ్యక్తులతో కలిగి ఉండడానికి వారి వారి పేర్లు వ్యక్తిగత వివరాలు తెలియనవసరం లేదు. ఇక్కడ తెలియవలసింది. కేవలం వారి సామాజిక అంతస్తు మాత్రమే సామాజిక కార్యకలాపాన్ని సామాజిక అంతస్తు వాటికి అనుబంధంగా ఉన్న ప్రమాణాల ద్వారానే యధావిధిగా కొనసాగుతాయి. ఇదేవిధంగా సమాజంలోని వివిధ వ్యక్తులు పరస్పరం ఏ మాత్రం వ్యక్తిగత పరిచయం లేకపోయినా అప్పటికి అనేక

కష్టతరమైన సామాజిక కార్యకలాపాలను ప్రక్రియలను కేవలం వారి పరస్పర అంత సంబంధం ద్వారా ఎంతో సులభంగా నిర్వర్తించ గలుగుతున్నారు. నిజంగా ఇది సామాజిక వ్యవస్థాపన యొక్క అద్భుత ప్రక్రియ అయితే ఈ అద్భుత పరిస్థితిని కారణంగా సమాజంలోని ప్రమాణాలు అంతస్తులు మాత్రమే.

సామాజిక వ్యవస్థాపనలో ఇట్టి అద్భుతాలు అనేకం ఉంటాయి ఉదాహరణకు ఒక కాఫీ హోటల్ ని తీసుకోండి కాఫీ హోటల్ లోనికి ప్రవేశించిన వ్యక్తి వినియోగదారుని అంతస్థును కలిగి ఉండి బల్లలను శుభ్ర పరచవలసిందిగా క్లీనర్ అంతస్తులో ఉన్న వ్యక్తితో చెప్పగలరు అదేవిధంగా తినుబండారాల కోసం సప్లయర్ అంతస్తులో ఉన్న వ్యక్తితో మాత్రమే ఫలహారాలను తీసుకొని రమ్మని చెప్పగలడుయ డబ్బు చెల్లించడం మాత్రం క్యాషియర్ అంతస్తులో ఉన్న వ్యక్తి వద్ద మాత్రమే జరుగుతుంది.. వినియోగదారులు అంతస్తులో ఉన్న వ్యక్తి హోటల్ వంటశాల లోపలకు వెళ్లి అచట విషయాలను పరిశీలించడానికి వీలు లేదు. అదేవిధంగా తినుబండారాలు బిల్లును సప్లయర్ కు గాని, సర్వర్ కి గాని చెల్లించడానికి వీలులేదు. అంతే కాక సర్వర్, సప్లయర్ ఇంకా క్యాషియర్ ల పేర్లు వారి వ్యక్తిగత వివరాలతో వినియోగదారులకు నిమిత్తం లేదు. అదేవిధంగా హోటల్ లోని వివిధ అంతస్తులతో ఉన్న వ్యక్తులకు వినియోగదారులు వ్యక్తిగత వివరాలతో గాని, వ్యక్తిగత పరిచయాలతో గాని నిమిత్తం లేదు.

ఇదే విధమైన పరిస్థితులలో రోజు ప్రభుత్వ కార్యాలయాలలో కర్మాగారాలలోను వ్యాపార వాణిజ్య రంగాలలోను అనేకం సంభవిస్తాయి. ఇక్కడ కూడా వ్యక్తిగత సంబంధాలు గాక అంతస్తులు పరస్పర చర్యలు వాటి యొక్క ప్రమాణాల ద్వారా మాత్రమే సామాజిక కార్య కలపాలని ఒక క్రమ పద్ధతిలో జరిగిపోతూ ఉంటాయి ఈ ప్రమాణాలలో ఇమిడి ఉన్న హక్కులు విధులు మొగ మాటలు సదుపాయాలు మొదలైనవి అంతస్తులకు మాత్రమే

సంబంధించినవి అంతేగాని ఆ అంతస్తులు కలిగి ఉన్న వ్యక్తులకు మాత్రం కాదు. ఇది చాలా ముఖ్యమైన సామాజిక సిద్ధాంతం.

**9.3 సామాజిక అంతస్తులు పాత్ర:**

సామాజిక శాస్త్రంలో అంతస్తు పాత్ర అనే భావాలకు ఇటీవల కాలంలో ప్రాధాన్యత పెరుగుతుంది. ఈ రెండు భావాలను నిర్వచించి ఈ రెండింటికి గల తేడాలను పరిశీలిద్దాం

**9.3.1 అంతస్తు :** అంతస్తు అనేది సమాజంలోగాని, ఒక సమూహంలోగాని ఉన్న ఒక స్థితి. ప్రతి సమాజంలోనూ ప్రతి సమూహములోనూ ఇలాంటి స్థితులు అనేకం ఉంటాయి. సమాజంలోని ప్రతి వ్యక్తి ఇలాంటి అనేకమైన స్థితులను కలిగి ఉంటాడు. అతడు ఏఏ సమూహాలకు చెంది ఉంటాడో ఆయా సమూహాలలో ఒక్కొక్క స్థితిని కలిగి ఉంటాడు అయితే అతని అంతస్థు యొక్క స్వభావం సమూహానికి మధ్య మారుతూ ఉంటుంది.

ఒక వ్యక్తి ఒక సమూహానికి చెంది ఆ సమాజంలో సభ్యత్వం పొంది ఉండటం వలన పొందే స్థితిని అంతస్తు అని పేర్కొనవచ్చును. సమాజంలోని వ్యక్తులు ఈ అంతస్తులను పొందక మనుపే పేరు అని సమాజంలోని వ్యక్తులు ఈ అంతస్తులను పొందక మునుపే అవి సమాజ నిర్మాణంలో అంతర్భాగంగా పొందుపరచబడి ఉంటాయి. అంతస్తుకు సామాజిక ప్రమాణా నికి దగ్గర సంబంధం ఉంటుంది. ప్రమాణాల వలననే అంతస్తు కూడా సమాజంలో క్రమతను పెంపొందిస్తుంది. అంతస్థు పాత్ర ఉన్నప్పుడు దానితో ముడిపడి ప్రమాణాలు ఉంటాయి. వ్యక్తి ఏ పాత్రను పోషించిన, ఏఅంతస్తును కలిగియున్న అతడు వాటికి అనుబంధమైన ప్రమాణాలను సక్రమంగా పాటిస్తే సమాజంలో అతను ధర్మానువర్తిగా పరిగణించబడతారు. లేకపోతే విచలనం చెందిన వ్యక్తిగా పరిగణించబడి శిక్షార్హుడవుతాడు.

ఒక వ్యక్తి సామాజిక వ్యవస్థలో ఒక నిర్ణీత కాలంలో కలిగియున్న స్థితిని అంతస్తులుగానూ, ఆ అంతస్తుతో కూడి సాంస్కృతిక ప్రవర్తన మొత్తాన్ని పాత్రగాను రాల్ఫ్ లిటన్ పేర్కొన్నాడు. సమాజంలో ప్రతి సభ్యుడు ఇట్టి స్థితిలో కొన్నింటిని కలిగి ఉంటాడు. సమాజంలో వ్యక్తి యొక్క వయస్సు వృత్తి లింగం పుట్టుక వర్గం వివాహము మొదలైనవాటి ప్రతిపాదిత పై ఒక స్థితిని పొంది ఉండడాన్ని అంతస్థుగా పేర్కొనవచ్చు. ప్రతి వ్యక్తి తన అంతస్తును జతపరచబడి ఉన్న వనరులను అంటే పాత్రలు పోషిస్తున్నాడు. అంతస్తు పాత్ర ఈ రెండు వ్యక్తి మూర్తిమత్వం లోని అంశాలు. ఈ రెండిటికీ గల సంబంధాలను ఒక నాణెంకు రెండువైపులా ఉండే బొమ్మ బొరుసు సంబంధంతో కొంతమంది సమాజశాస్త్రం పోల్చారు. అంతస్తు అంత పాత్ర ఉంటుంది. పాత్ర ఉంటే దానికి తగిన అంతస్తు ఉంటుందని వీరు భావించారు. కానీ ఇదియు అర్థం కాదు. అంతస్తులు పాత్రలు 2 ఎంతో సన్నిహిత సంబంధం కలిగి ఉన్నప్పటికీ ఒకటి లేకపోయినప్పటికీ, రెండోది ఉండొచ్చు. ఉదాహరణకు అమెరికా అధ్యక్షుడు మరణిస్తే వెంటనే ఆ స్థానాన్ని ఉపాధ్యక్షుడు చేపడతాడు. మరల ఎన్నికలు జరిగేంత వరకూ ఉపాధ్యక్ష పదవి ఖాళీగానే ఉంటుంది. ఈ మధ్యకాలంలో ఉపాధ్యక్ష అంతస్తు ఉంటుంది. కానీ దాని పాత్ర ఉండదు అదే ఈ విధంగా అంతస్తులను పొందకుండానే అంతస్తుకు అనుగుణంగా ఉన్న పాత్రను పోషించేవచ్చును, ఉదాహరణకు కుటుంబంలో సభ్యులు ఎవరికైనా సుస్థీ చేసినప్పుడు ఆ కుటుంబంలోని స్త్రీలే నర్సే పాత్రను పోషిస్తారు, నర్సు అనే అంతస్తు ఆసుపత్రికి చెందినదే కానీ ఇంటికి చెందినది మాత్రం కాదు. అయినప్పటికీ ఇంటిలో నర్సు అంతస్తుకు సంబంధంగా ఉన్న పాత్రను ఇంటిలో పోషిస్తారు. అంటే అంతస్తు అనేది సంస్థాగతమైన పాత్ర. ప్రమాణాలతో కూడిన అంతస్థులు సామాజిక సంబంధాలను నెలకొల్పి సమాజాన్ని ఒక క్రమ పద్ధతిలో నడిపిస్తాయి.

**ఆరోపిత అంతస్తు, అర్జిత అంతస్తు** : సమాజంలోని వ్యక్తులకు కొన్ని అంతస్థులు ఆరోపించబడిన ఉంటాయి. మరికొన్ని అంతస్తులు వ్యక్తులు తమకు తామే సాధించుకున్న టువంటివి. ఆరోపించిన అంతస్తులు అనైతిక సమూహాలలో సభ్యత్వం ద్వారా లభిస్తాయి. వయసును బట్టి లింగాన్ని బట్టి కులాన్ని బట్టి లభించిన అంతస్తుల ఆరోపితం కావు. ఈ ఆరోపిత అంతస్తులు ఆయా వ్యక్తులు జైవిక పరిస్థితిపై ఆధారపడి ఉంటాయి. బంధుత్వం అంతస్తులు కూడా ఆరోపిత అంతస్తులే. వ్యక్తులు తమ బంధువులను అక్కాచెల్లెళ్లను అన్న తమ్ముళ్లును, తల్లిదండ్రులను, ఎన్నుకొనలేరు కదా వ్యక్తులు ఇష్టా అయిష్టాలతో సంబంధం లేకుండానే వారు తమ్ముడిగా, అన్నగా, కొడుకుగా, మేనమామగా, మేనల్లుడిగా, అనేక ఆరోపించిన అంతస్తులను పొందుతారు వైవాహిక అంతస్తులను గాని తల్లి లేదా తండ్రి అనే అంతస్తులను పొందాలంటే వ్యక్తుల ఇష్టం ప్రయత్నం అవసరం.

అదేవిధంగా ప్రారంభ దశలో వ్యక్తికి తన జన్మస్థానాన్ని ఎంచుకోనే ప్రసక్తిలేదు. కాని ఆ వ్యక్తి యొక్క ప్రాంతీయ అంతస్తు, జాతీయత అంతస్తు మొదలైనవి ఆరోపిత అంతస్తులే గాని ఆర్జించిన అంతస్తులు మాత్రం కావు, ప్రారంభదశలో ఉన్న మత అంతస్తు కూడా ఆరోపించినదే. తర్వాత కొంత కాలానికి ఆవ్యక్తి మరొక మతాన్ని అవలంబిస్తే ఈనూతన మతం అర్జించిన లేదా సాధించిన అంతస్థు అవుతుంది. అదేవిధంగా వ్యక్తులు జన్మించిన వెంటనే తమ తల్లిదండ్రుల వర్గానికి చెందుతారు. కాబట్టి వారికి వర్గం ఆరోపిత అంతస్తు అవుతుంది. ఆ వ్యక్తులు కొంతకాలానికి మరొక మార్గం లోనికి వెళితే ఈ నూతన వర్గం అతడు ఆర్జించిన లేదా సాధించిన అంతస్తు అవుతుంది. సూక్ష్మంగా చెప్పాలంటే కొన్ని అంతస్తులు ప్రారంభదశలో ఆరోపిత అంతస్తులుగా ఉన్న కొంత కాలం తర్వాత అవి అర్జించిన లేదా సాధించిన అంతస్తులుగా మారవచ్చు.

ఒక వ్యక్తి విద్యా అంతస్తు, వృత్తి అంతస్తు, కూడా అర్చిత లేదా సాధించిన అంతస్తులే. కొన్ని సమాజాలలో సాధించిన అంతస్తులు మరి కొన్ని సమాజాలలో అసాధించిన లేదా ఆరోపిత అంతస్తులు అవుతాయి.

ఉదాహరణః మధ్యయుగ కాలం నాటి సమాజాలలో మత అంతస్తు, వృత్తి అంతస్తులు మొదలైనవి ఆరోపిత అంతస్తులు, ఇంగ్లాండ్ దేశంలో రాణి ఎలిజబెత్ యొక్క వృత్తి అంతస్తు ఆరోపించిన అంతస్తు మాత్రమే.

సంకుచిత సామాజిక నిర్మితి లో సామాజిక గతిశీలతకు ఎక్కువగా అవకాశం ఉండదు. అందువలన ఇక్కడ వర్గ అంతస్థు కూడా ఆరోపించినవే, స్వేచ్ఛ సమాజాలలో సామాజిక గతిశీలతకు ఎక్కువ అవకాశం ఉండడం వలన వర్గ అంతస్తులు అర్జిత లేదా సాధించిన అంతస్తుల కంటే సాధించిన అంతస్తుల సంఖ్య ఎక్కువగా ఉండవచ్చును. సంకుచిత సమాజంలో సాధించిన అంతస్తుల కంటే ఆ సాధించిన అంతస్తుల సంఖ్య ఎక్కువగా ఉండవచ్చును. అర్జిత అంతస్తులు వ్యక్తికి జన్మతః లభించక స్వయంకృషిని బట్టి సాధనను బట్టి, గుణగణాలను బట్టి ప్రత్యేక అర్హత సామర్థ్యాలను బట్టి లభిస్తాయి.

**9.3.3 వ్యక్తి అతని బహుముఖ అంతస్తులుః** ఒక వ్యక్తి తన దైనందిన సామాజిక జీవితంలోనూ, అతని జీవిత కాలంలోనూ అసంఖ్యాకమైన, విభిన్నమైన అంతస్తులను చేపడతాడు. ఉదాహరణకు ఒక కళాశాల విద్యార్థి ఒకే రోజులో తన ఉపాధ్యాయులకు శిష్యుడుగాను, పురప్రజలకు విద్యార్థి గాను, బ్యాంకర్ కు, డిపాజిటర్ గాను, బస్సుడ్రైవర్ కు ప్రయాణికుడుగాను, కారులో ప్రయాణించేవారికి పాదచారిగాను తల్లిదండ్రులకు కుమారునిగాను, తన సోదరికి సోదరుడుగాను ఆటలు ఆడేటప్పుడు తన తోటి ఆటగాళ్లకు భాగస్థుడుగాను, ఆడవారికి పురుషుడుగాను, తన వైద్యునికి రోగిగాను అనేక అంతస్తులను పొందుతాడు. ఇవికాక ఇంకా ఎన్నో వివిధ రకాలైన అంతస్తులను తన జీవితకాలంలో చేపడతాడు.

వ్యక్తులు జన్మించక ముందే ఇలాంటి పైన ఉదహరించిన అనేక అంతస్థులు సమాజ నిర్మితిలో పొందుపరచబడి అంతర్భాగంగా ఉంటాయి. అంతేగాని తాము పొంది ఉన్న అంతస్తులను వ్యక్తులు తమకుతామే సృష్టించుకో డానికి కొన్నిసందర్భాలలో వీలుపడదు.

సామాజిక అంతస్తులు వ్యక్తుల జీవితాల మీద చాలా ఎక్కువ ప్రభావం కలిగి ఉంటాయి సామాజిక నిర్మితి లోని ఈ అంతస్తుల స్వభావాన్ని సరిగా అర్థం చేసుకుంటే ఆ సమాజంలోని వివిధ వ్యక్తుల ప్రవర్తన చర్యలను, జీవిత విధానాలను గురించి సరిగ్గా అర్థం చేసుకోగలం. ఒకే వ్యక్తి వివిధ అంతస్తులను చేపడుతున్నప్పటికీ సమాజంలో ఆ వ్యక్తి స్థితిని లేదా అంతస్తులు నిర్ణయించడానికి వాటిలో కొన్ని అంతస్తులు మాత్రమే తక్కిన వాటికన్నా ఎక్కువ ప్రాముఖ్యాన్ని కలిగి ఉంటాయి.

వివిధ సమాజాలు ఈ ప్రాముఖ్యత వివిధ రకాలైన ప్రతిపాదనలను ఏర్పరుచుకున్నాయి. దీనికోసం ఇ.టి హిల్లర్ అనే అమెరికా దేశ సమాజ శాస్త్రజ్ఞుడు కీలక అంతస్తు అనే ఒక ఉపయోగకరమైన భావనను ప్రవేశపెట్టారు. ఇది వ్యక్తుల వృత్తాలను కీలక అంతస్తుగా నిర్ణయించాడు. అంటే వ్యక్తి యొక్క వృత్తి అంతస్తు అతని ఇతర అంతస్తులు కంటే ఎక్కువ ప్రాముఖ్యాన్ని కలిగి ఉంటుంది. ఉదాహరణకు రవీంద్రనాథ్ ఠాగూర్, శ్రీ శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి, మహ్మద్ ఇస్మాయిల్, ఎంఎస్ సుబ్బలక్ష్మి మొదలైన వారిని ముసలి వారు అని చెప్పంగదా, వారి ప్రధాన అంతస్తు అయినా కవిత్వం సంగీతాన్ని అనుసరించి వారిని మహాకవుల సంగీత విద్వాంసులుగాను పేర్కొంటాం.

**9.34 కొన్ని అంతస్తు సంబంధాలు:**

సమాజంలోని కొన్ని అంతస్తులు మరికొన్ని అంతస్తులతో విడదీయరాని అనుబంధాన్ని సంబంధాన్ని కలిగి ఉంటాయి. కొన్ని అంతస్తులు తక్కిన అంతస్తులతో కలిసి జంట అంతస్థులుగా ఏర్పడి ప్రత్యేకమైన ప్రమాణాలను కలిగి ఉంటాయి. అటువంటి కొన్ని

అంతస్థులను ఇక్కడ పేర్కొందాం. 1. తల్లిదండ్రులు- శిశువు 2. భర్త- భార్య 3. వైద్యుడు- రోగి 4. న్యాయవాది -సాక్షి దారు 5. ఉపాధ్యాయుడు- విద్యార్థి 6. సోదరుడు- సోదరి

ఈ జంట అంతస్తుల సామాజిక ప్రాముఖ్యము మనకు ఈ పై ఇచ్చిన పట్టిని బట్టి విశదమవుతుంది. సంశ్లిష్ట సమాజాలలోని సంబంధంలో ఎక్కువ భాగం సామాజిక అంతస్తు సంబంధ ప్రాతిపదకపై ఏర్పడినవని మాత్రమేనని, వ్యక్తిగత సంబంధాలు ప్రాతిపాదిత పై ఏర్పడినవి. కానీ దీని వలన మనకు తెలుస్తుంది. ఈ సమాజంలోని ప్రమాణాలు కూడా సాధారణ ప్రమాణాలుగాక వివిధ అంతస్థుల కోసం ఏర్పడిన ప్రత్యేక ప్రమాణాలు మాత్రమే దీనికి ఒక ఉదాహరణ పరిశీలిద్దాం. మనం ఇతరుల ఆచార వివరాలను గురించిన ప్రశ్నలు వెయ్యి కూడదనే భావన మన సంస్కృతిలోని నిషేదాలలో ఒకటి పరస్పర సన్నిహితు మిత్రులు కూడా వారి ఆస్తి ఆదాయాల కు సంబంధించిన వివరాలను గురించి సాధారణంగా ఒకరినొకరు ప్రశ్నించుకోరు. ఇది ఒక ప్రమాణం, కానీ కొన్ని ప్రత్యేక సంబంధాలలో ఏ మాత్రం వ్యక్తిగత పరిచయం లేని వ్యక్తి ఆదాయపు పన్ను అధికారి అంతస్తులలో ఎవరైనా ఆదాయం ఆస్తి గురించి ప్రశ్నలు అడుగుతారు. అదే విధంగా మనం బ్యాంకులో రుణం కోసం దరఖాస్తు పెట్టుకున్నప్పుడు ఆ బ్యాంకు అధికారి మన ఆస్తి ఆదాయ వివరాలను ప్రశ్నిస్తాడు. మన సన్నిహిత మిత్రులకు కూడా చెప్పడానికి సందేహించే ఆదాయఆస్థి వివరాలను ముక్కు మొహం తెలియకపోయినా ఆదాయపు పన్ను అధికారి అంతస్తులో ఉన్న వ్యక్తికి గాని చెప్పడానికి సర్వ సిద్ధంగా ఉంటాము. దీనికి కారణం సమాజంలో ఆయా అంతస్తులకు ఉన్నా ప్రత్యేక ప్రమాణాలు మాత్రమే కానీ వ్యక్తిగత అంతస్థు ప్రమాణాలు మాత్రం కాదు.

ఈ సందర్భంగా మరొక ఉదాహరణ పరిశీలిద్దాం. మన సంస్కృతిలో నగ్నత్వం చాలా గట్టి నిషేధాలు ఉన్నాయి ఇది సాధారణ సామాజిక ప్రమాణం అయితే కొన్ని కొన్ని సందర్భాలలో అంటే కొన్ని ప్రత్యేక సామాజిక అంతస్తులు పరస్పర సంబంధాలలో ఈ

నిషేధాలు వర్తించవు వైద్యుడు రోగ ఆర్థిక మోడల్ మొదలైన అంతస్తులు పరస్పర సంబంధంలో ఈ నిషేధాలు పూర్తిగా సడలించబడతాయి. వైద్యుని అంతస్తులో ఉన్న వ్యక్తి రోగి అంతస్తులో ఉన్న యువతి పూర్తిగా వివస్తురాలిగా ఉండమని అడగవచ్చు. అదేవిధంగా అర్బన్ అంతస్తులో ఉన్న వ్యక్తి మోడల్ అంతస్తులో ఉన్న యువతి సంపూర్ణ నగ్నత్వాన్ని వివిధ భంగిమలలో ప్రదర్శించవలసిందిగా అడగవచ్చు. ఈ విధంగా భార్యాభర్తల మధ్య శిశువుల ఎడల ఇట్టి నిషేధాలు వర్తించవు. సామాజిక అంతస్తులు ప్రమాణ బద్దంగా ఉంటాయని విభిన్న అంతస్తులకు విభిన్న ప్రమాణాలు ఉంటాయని ఈ పై ఉదాహరించిన ఉదాహరణల వలన తెలుస్తుంది.

### 9.3.5 సామాజిక అంతస్థుల ఘర్షణలు తారుమారు :

సమాజంలో అనేక సందర్భాలలో వ్యక్తులు పరస్పర విరుద్ధ ప్రమాణాలతో కూడుకొనిమున్న రెండు రెండు అంతస్తులను కలిగి ఉండవచ్చు. అయితే ఈ రెండింటిలో ఒక దానిని పాటిస్తే రెండో అంతస్తు యొక్క ప్రమాణాలను ఉల్లంఘించాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఇట్లాంటి అంతస్తుల ఘర్షణకు చెందిన సమస్యలు తరచుగా సంశ్లిష్ట సమాజాలలో ఎదురవుతూ ఉంటాయి. ఇట్టి పరిస్థితులలో ఏ అంతస్థుకు సంబంధించిన ప్రమాణాలు పాటించాలో ఏ అంతస్తు కు చెందిన ప్రమాణాలను ఉల్లంఘించాలో ఆ వ్యక్తి మాత్రమే నిర్ణయించుకోవాలి. ఉదాహరణకు ఒక ప్రైవేట్ కళాశాల అధ్యాపకుడు ఆ కళాశాల కమిటీ నిర్ణయాలను విమర్శించినప్పుడు అతడు తన అధ్యాపక పదవి నుండి తొలగించబడవచ్చు. అధ్యాపక అంతస్తులో ఒక వ్యక్తి ఆ కళాశాల కమిటీ సభ్యుల నిర్ణయాలను వ్యతిరేకించడం అధ్యాపక అంతస్థుకు ఉన్న ప్రమాణాలను ఉల్లంఘించడమేనని కమిటీ సభ్యులు వాదించవచ్చును. అయితే ఈ అధ్యాపకుడు ఒక సాధారణ పౌరుడా కాబట్టి ఈ రెండు అంతస్తుల్లో కళాశాల కమిటీ నిర్ణయాలను విమర్శించే హక్కు ఉంది కాబట్టి వ్యక్తి యొక్క ఈ రెండు అంతస్తుల ప్రమాణాలకు ఘర్షణలు

ఏర్పడవచ్చు ఒక వ్యక్తి కలిగి ఉన్న రెండు అంతస్తులలో ఒకదానికి ఉన్నా హోదాలు సదుపాయాలు హక్కులు రెండో అంతస్తుకు లేకపోవచ్చు.

కొన్ని కొన్ని సందర్భాలలో ఆస్తులకు సంబంధించిన హోదాలను సదుపాయాలను హక్కులు మొదలైనవి. ఆశక్తికరమైన తారుమారు పరిస్థితులు సంభవిస్తూ ఉంటాయి. ఉదాహరణ అమెరికా అధ్యక్ష పదవి లో ఉన్న వ్యక్తి అంతస్తుల క్రమ శ్రేణిలో అత్యున్నత స్థానాన్ని ఆక్రమిస్తారు. దేశ వ్యవహారాలలో ఇతని ఆజ్ఞలను అందరూ శిరసా వహించాలి కానీ ఇతడు అధ్యక్షుని భద్రతకు బాధ్యత వహించే భద్రత సూచనలు స్వీకరించితప్పదు. అదేవిధంగా అమెరికా అధ్యక్షులు తన ఆరోగ్యం సరిగా లేనప్పుడు అతడు ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలను హాజరుకావడం లేదా అన్నది అధ్యక్షుడు అంతస్తు కన్నా ఎంతో తక్కువశ్రేణి అంతస్తులు కలిగిన వైద్యుల సూచన సలహాల పై ఆధారపడి ఉంటుంది.

ఇక అంతస్థుల పొరపాట్ల గురించి తెలుసుకుందాం. సమాజంలోని వ్యక్తులు తమ కీలక యొక్క ప్రమాణాలను దీర్ఘకాలంగా అలవాటు పడి ప్రవర్తిస్తుంటారు కనుక వారు కొత్త అంతస్తులకు సంబంధించిన ప్రమాణాలకు అనుగుణంగా తమ ప్రవర్తనను సర్దుబాటు చేసుకొనలేరు. సామాన్యంగా వ్యక్తుల అంతస్తులు మారుతున్న సంధికాలంలో ఇది సంభవిస్తుంది.

**ఉదాహరణః** న్యాయవాదులు న్యాయమూర్తులు న్యాయస్థానాలలోని భార్యపై (భర్త అంతస్తులు మర్చిపోయి) ప్రసరింప చేస్తారు. అదేవిధంగా చాలాకాలం మిలటరీ అధికారి గా ఉండి ఉద్యోగ విరమణ చేసిన వ్యక్తి సాధారణ జీవితంలో కూడా అ మిలటరీ అధికారి అంతస్తును ప్రదర్శించినట్లు అయితే పరిహాసానికి గురిఅవుతాడు.

**9.3.6 అంతస్తు చిహ్నాలు:** జైవిక వ్యత్యాసాల పై ఆధార పడిన వయస్సు, లింగం, జాతి. మొదలైన అంతస్తులు మన కంటికి బాహ్యంగా కనిపిస్తాయి. అయితే మనకు కనిపించే బాహ్యంగా కన్పించిన కొన్ని అంతస్థులను కూడా సులభంగా గుర్తించవచ్చు. ఉదాహరణకు ఒక వ్యక్తి జాతీయత అంతస్థు. సాధారణంగా అతడు ధరించే దుస్తులు: భాషా భాషోచ్చారణను బట్టిగాని కానీ భాషా సాంప్రదాయాన్ని బట్టి గానే గుర్తించవచ్చు. ఒక అధికారి అంతస్తు హోదా అతని కార్యాలయం తలుపుపై గాని లేదా అతని సంతకం క్రింద ఉండే ముద్ర వలన గానీ గుర్తించవచ్చును. అలాగే స్త్రీ వైవాహిక అంతస్తు ఆమె ధరించే వైవాహిక ఉంగరం లేదా మంగళ సూత్రం, తల పాపిట మధ్య తీర్చిదిద్దుకోనే సింధూరం లేదా మరికొన్ని చిహ్నాల ద్వారా గుర్తించవచ్చు.

వృత్తి అంతస్థును వివిధ రకాల దుస్తులు చిహ్నాల ద్వారా గుర్తించవచ్చు. ఉదాహరణకు పోలీసులు, మతాధికారులు, సైనికులు వైద్యులు ధరించే దుస్తులలో తేడాలుంటాయి. ఆసుపత్రుల్లో వైద్యులును నర్సులను వారి అంతస్తులకు తగినట్లు వారు ధరించే తెల్లటి యూనిఫారమ్ దుస్తులు ద్వారా గుర్తించవచ్చు. అమెరికా దేశంలో ప్రొఫెసర్లను రాయబారులను అటార్నీలను వారి ప్రత్యేక బ్రీఫ్ కేస్ ల ద్వారా గుర్తించవచ్చు. **సధాతిదళం:** నౌకాదళం వాయి సేవలో వ్యక్తుల, వివిధ అంతస్థులు వారి హోదాలలో తేడాలను వారు ధరించే యూనిఫారాలలోని తేడాలను బట్టి సులభంగా గుర్తించవచ్చు.

### 9.3.7 అంతస్థుల క్రమానుగాతత్వం:

సంశ్లిష్ట సమాజాలలో అంతస్తులు ఒక క్రమానుగత పద్ధతిలో పొందుపరచబడి వ్యక్తులు అవరూపక్రమాన్ని ఆతిక్రమించకుండా ఒకదాని తర్వాత మరొక దానిని చేపట్టడానికి వీలుగా ఉంటాయి. ఉదాహరణకు ఒక వ్యక్తి యువకుడు అనే అంతస్తును చేపట్టే ముందు బాలుడు అనే అంతస్తును తప్పనిసరిగా పొంది ఉంటాడు. మాతృత్వ అంతస్థును పొందే ముందు వైవాహిక అంతస్తును కలిగి ఉండవలెను. లేకపోతే ఆ పేరును సామాజిక ఆ

వ్యవస్థ ఏర్పడుతుంది. ఈ అంతస్థులన్నింటిని ఒక వరుస క్రమంలో చేపడుతూ రావాలి. అంతేగాని ఈ క్రమాన్ని తప్పినట్లు అయితే అది సామాజిక అవ్యవస్థకు దారితీస్తుంది.

వ్యక్తి జీవితం అనేక అంతస్తులను వరుసక్రమంలో చెప్పడం వాటిని వదిలివేయటం కూడా ఒక క్రమ పద్ధతిలో జరుగుతుంది. వ్యక్తి పుట్టిన వెంటనే అతను కొన్ని ఆరోపించిన అంతస్తులను చేపడతాడు. మధ్య వయస్సు వచ్చేటప్పటికీ అవివేకమైన సాధించిన అంతస్తులను చేపడతాడు. వృద్ధాప్యంలో అతడు సాధించిన అంతస్థులను క్రమక్రమంగా ఐచ్ఛికంగా గాని లేదా అనైచ్ఛికంగా గాని వదిలేస్తారు. అయితే వ్యక్తి తన అర్జిత అంతస్తులను వదిలివేసిన ఆరోపిత అంతస్తులను వదిలివేయజాలడు. వయస్సు మీరుతున్న కొద్దీ వ్యక్తి తన అంతస్తులను పుష్పం వలె పటిష్టంగా పోషించలేకపోవచ్చు లేదా తన వృత్తి అంతస్తులను వదులుకోవచ్చు లేదా పదవి విరమణ చేయవచ్చు.

**9.3 .8 ప్రైవేటు అంతస్తు పబ్లిక్ అంతస్తు:** సమాజంలోని వ్యక్తులు ఏకకాలంలో అనేక అంతస్తులను కలిగి ఉన్నప్పటికీ ఆ అంతస్తులకు అనుగుణంగా ఉన్న పాత్రను ఎల్లవేళలా పోషించారు. ఉదాహరణకు బ్యాంకు క్యాషియర్ అంతస్తును కలిగి ఉన్నప్పటికీ వ్యక్తి బ్యాంకు పని చేయు వేళలో మాత్రమే బ్యాంకు క్యాషియర్ గా తన పాత్రను నిర్వహిస్తాడు బ్యాంకు నుండి బయటకు వచ్చిన తర్వాత అతడు క్యాషియర్ అంతస్తులకు గాక సమాజ పౌరునిగా వివిధ సామాజిక అంతస్తుల కు సంబంధించిన పాత్రలను మాత్రమే నిర్వహిస్తాడు. ఇది అన్ని వృత్తుల అంతస్తులకు వర్తిస్తుంది వీటిని మాక్స్ వెబర్ సంఘీకృగత అంతస్తులు అని పిలిచాడు. అంటే వ్యక్తులు తమ అంతస్తులకు అనుబంధంగా ఉన్న పాత్రలను నిర్వహించటం వరకు మాత్రమే పరిమితి అవుతాయి.

కొన్ని కొన్ని అంతస్తుల విషయంలో ఈ సూత్రం వర్తించదు కొన్ని రకాలైన అంతస్థులను చేపట్టిన వ్యక్తులను కేవలం వారు పనిచేస్తున్న సంఘానికి లేదా వ్యవస్థాపన వరకే పరిమితం గాక సమాజంలోని అన్ని పరిస్థితులకు సందర్భాలకు వారి అంతస్తు విస్తరించి ఉంటుంది.

**ఉదాహరణ:** మతాధికారి అంతస్తును చేపట్టిన వారి పాత్రలను కార్యకలాపాలను కేవలం వారు పనిచేసే సంఘాల కే పరిమితంగాక సమాజంలో అన్ని రంగాలకు విస్తరించి ఉంటుంది మతాధికారులు అన్ని సందర్భాలలో ఆ అంతస్తులకు అనుగుణంగా ప్రవర్తించాలేగాని అందుకు భిన్నంగా ప్రవర్తించరాదు ఇట్టి అంతస్తులను పబ్లిక్ అంతస్తులని పిలుస్తారు ఇంతకుముందు ఉదాహరించిన వృత్తుల అంతస్తులను ప్రైవేటు అంతస్తుల అని పిలవచ్చు

**9.3.9 ఒకే సమూహంలో అనేక అంతస్థులు:** ఒక చిన్న సమూహంలో అనేక అంతస్తులు ఉండవచ్చు ఆ అంతస్తులను చేపట్టిన వ్యక్తుల మధ్య సంబంధాలు ఈఅంతుస్థల ప్రాతిపదికపై ఆధారపడి ఉండవచ్చు లేదా కొన్నిసార్లు ఈ సమూహం బయట వారికి ఉన్న అంతస్థుల ప్రాతిపదికపై ఆధారపడి ఉండవచ్చు.

**ఉదాహరణ:** ఒక కర్మాగారంలో పనిచేసే కార్మికులను తీసుకోండి. వీరు కర్మాగారంలో కార్మికుని అంతస్తునే గాక కార్మిక సంఘం అధ్యక్షుడు అంతస్తును కూడా చేపట్టవచ్చు. కార్మికుని అంతస్థులో యాజమాన్యంలో ఒక రకమైన సంబంధమూ, యూనియన్ అధ్యక్షుడి అంతస్థులో యాజమాన్యంతో మరొక రకమైన సంబంధం కలిగి ఉంటాడు. అదేవిధంగా కార్మగారం వెలుపల వీరికి ఉండే వివిధ అంతస్తులను అనుసరించి వీరికి మధ్య సంబంధాలు మరొక రకంగా ఉంటాయి.

**9.3.10 అంతస్తు సంబంధాలు వ్యక్తిగత సంబంధాలు :** సంక్లిప్త సమాజాలలో వ్యక్తుల మధ్య సంబంధాలు అంతస్తు ప్రతిపాదితపై ఏర్పడినప్పటికీ వ్యక్తులు ఒకరిని ఒకరు అర్థం చేసుకొని పరస్పరం సన్నిహితంగా ఉండవచ్చు. కొంతమంది వ్యక్తులు ఇతరల యొడల కేవలం లాంఛన ప్రాయంగాను, అధికార పూర్వకంగాను మాత్రమేగాక ఉద్వేగ ఆవేశాలతో వ్యవహరిస్తారు. వ్యక్తులు కొందరు యెడల అనురాగం ఆప్యాయతలతోను మరికొందరు ఎడల విరోధ భావంతోనే వ్యవహరిస్తారు. వ్యక్తులు కొందరి ఎడల అనురాగం ఆప్యాయత

లతోనూ మరికొందరు ఎడల విరోధ భావంతోనే వ్యవహరిస్తారు ఒక్క మాటలో చెప్పాలంటే సమాజంలోని వ్యక్తుల మధ్య సంబంధాలు సామాజిక స్వభావాన్నే గాక వారి వారి మూర్తిమత్య నిర్మాణాన్ని బట్టి మానసిక స్వభావాన్ని కలిగి ఉంటారు. ఉదాహరణకు తల్లిదండ్రులు శిశువులు సద్య గల సంబందాలు కేవలం అంతస్థల సంబందం మాత్రమే కాదు. ఇందులో వారి మూర్తిమత్వాలు మిళితమై వుంటాయి ఈ సంబంధాల లో భావోద్వేగాలు ప్రేమ, అనురాగం, ఆదరణ, నియంత్రణ, అధికారం, మొదలైనవి ఇమిడి ఉంటాయి. ఇదే సూత్రం సమాజంలోని భార్యాభర్తలు స్నేహితులు ఇరుగు పొరుగు వారు బంధువులు మొదలైన అంతస్తుల వారికి కూడా వర్తిస్తుంది.

ప్రారంభ దశలో వ్యక్తుల మధ్య సంబంధాలు అంతస్తు ప్రతిపాదిత పై ఆధారపడిన క్రమ క్రమంగా అవి వ్యక్తిగత సంబంధాలు గా పరివర్తన చెందవచ్చు ఉదాహరణకు వ్యక్తులకు మొదట్లో వినియోగదారులతో అంతస్థుల బ్యాంకు అధికారులతో సంబంధాలు ఏర్పడినా అవి కాలక్రమేణా వ్యక్తిగత సంబంధాలు పరివర్తన చెందవచ్చు.

**9.4 పాత్ర:** సంశ్లిష్ట సమాజాలలో పాత్రలు ప్రతీకల సమూనలతో ఉంటాయి. ఉదాహరణకు విద్యార్థులు తన నుంచి ఏమి ఆశిస్తారో ఉపాధ్యాయినకు తెలుసు. అదేవిధంగా ఉపాధ్యాయులు ఎట్లా ఏ విధంగా ప్రవర్తించాలో విద్యార్థులకు తెలుసు పాత్రలు సమాజంలో కొన్ని అంతస్తులకు అనుబంధంగా ఉండి అంతస్తులను చేపట్టిన వ్యక్తుల కన్నా అతీతులుగా ఉండి వ్యక్తుల మార్తిమత్వానికి, భిన్నంగాను సర్వ స్వాతంత్రంగాను ఉంటాయి. సమాజంలోని వ్యక్తులు వారు చేపట్టిన అంతస్తులకు అనుబంధంగా ఉన్న పాత్రలకు అనుగుణంగా చర్యలు జరిగినప్పుడు మాత్రమే ఆ సమాజం క్రమబద్దంగా ఉంటుంది.

**9.4.1 పాత్రలు పరస్పర ఆధార ప్రాతిపదికపై ఉంటాయి:**

కొన్ని కొన్ని పరిస్థితుల్లో పాత్రధారుని ప్రవర్తనకు ప్రతిఘటించడంతో పాటు అతనితో ఇతరులు ఏ విధంగా ప్రవర్తించాలో కూడా అని నిర్ణయిస్తారు. ఉదాహరణకు ఒక ఉద్యోగ స్తుని తీసుకోండి అతని పాత్ర అతని ప్రవర్తన నే కాకుండా అతడు తన క్రింద ఉద్యోగస్తులతోను తనకన్నా పై అధికారులతో ఎట్లా ప్రవర్తించాలో తెలియజేస్తుంది సభ్యులు తమ పాత్రలను ఎట్లా పోషించాలో సమాజమే నిర్వహిస్తుంది సమాజంలో పాత్రలను అర్థం చేసుకొని వాటిని ఉపార్జించడమనేని సాంఘీకీకరణ ప్రక్రియలో ఒక ప్రధాన భాగంగా ఉంటుందని పాత్రల ప్రవర్తన రీతులలో శిక్షణ పొందే టప్పటికి వారు సమాజంలో బాద్యతాయుత వ్యక్తులా రూపొందుతారని టాల్కో ట్ పార్సన్స్ పేర్కొన్నాడు

**9.4.2 వ్యక్తి సమాజంలో అనేక పాత్రలను పోషిస్తాడు:** కుమారునిగా తండ్రిగా సోదరునిగా స్నేహితునిగా ఉద్యోగినిగా క్రీడాకారిణిగా నాయకునిగా ఇతని అనేక పాత్రలను అన్నిటినీ ఏకకాలంలో పోషించజాలడు. వివిధ సామాజిక పరిస్థితులలో వివిధ సమయాలలో వివిధ సంస్థలలో వివిధ సమూహాలలో వివిధ పాత్రలను వ్యక్తి పోషిస్తాడు. సాధారణంగా వ్యక్తులు తమ పాత్రలను అన్నింటిని సమర్ధవంతంగా పోషించి తద్వారా పేరు ప్రతిష్టలను కీర్తి పొందటానికి ప్రయత్నిస్తారు

**9.4.3 పాత్రలు గతిశీలత తో కూడిన ప్రేరక శక్తులు:** పాత్రలు ప్రవర్తన యొక్క అమూర్తమైన సంవర్గాల వ్యక్తులు పాత్రల ప్రతిక్షల వల్ల చర్యలు జరపటానికి ప్రేరేపితులవుతారు. ప్రతి వ్యక్తి వారి పాత్రల ప్రతిపక్షాలకు అనుగుణంగా చర్యలు గావిస్తూ ఇతర వ్యక్తులు కూడా అదేవిధంగా ప్రవర్తించాలి అని ఆకాంక్షిస్తూస్తాడు. సామాజిక పరస్పర చర్యలు వ్యక్తుల పాత్రల పై ఆధారపడి ఉంటాయి.

సామాజిక పాత్రలు ఎల్లప్పుడూ ఒకే రకంగా ఉండవు. అంతేగాక అవి కొన్ని పరస్పర విరుద్ధంగా కూడా ఉండవచ్చు విభిన్న పాత్రల ప్రతి క్షణం పరస్పర విరుద్ధంగా ఉండటం వలన వ్యక్తి పరస్పర విరుద్దమైన చర్యలు జరపవలసి వస్తుంది. ఇట్టి పరస్పర విరుద్ధమైన పాత్రలను పోషించే టప్పుడు ఏ ఒక్క పాత్రను కూడా సక్రమంగా పోషించలేక పోవచ్చు ఇట్టి సందర్భంలో వ్యక్తి అనేక పాత్రలు ఒత్తిడులను మొగ మాటలను ఎదుర్కోవాల్సి వస్తుంది ఉదాహరణకు ఒకే వ్యక్తి న్యాయమూర్తి తండ్రి పాత్రలను పోషించే టప్పుడు తండ్రిగా అతని బాధ్యత న్యాయమూర్తిగా అతని విధులకు విరుద్ధంగా ఉండి సమన్వయం లోపించడం అవకాశం ఉంది. అప్పుడు ఆ వ్యక్తి ఈ రెండు పాత్రలలో దేనిని సమర్ధవంతంగా పోషించాలో దేనిని వదులుకోవాలో నిర్ణయించుకోవాలిసి ఉంటుంది.

**9.5 సారాంశం:** అంతస్తు అనేది సమాజం లో గాని సమూహంలో గాని ఉన్న ఒక స్థితి ప్రతి సమాజంలోను ఇట్లాంటి స్థితులు అనేకం ఉంటాయి. అంతస్థు తో కూడిన సంస్కృతిక ప్రవర్తన మొత్తాన్ని పాత్ర అంటారు కొన్ని అంతస్తులు ఆరోపించిన కొన్ని సాధించినవి వ్యక్తి కి బహుముఖ అంతస్తులు ఉంటాయి సమాజంలో అనేకమైన అంతస్తులు సంబంధాలు ఉంటాయి. కొన్ని సందర్బలలో అంతస్థుల మద్య ఘర్షణలు తారుమారు సంభవించవచ్చును. అంతస్తులను కొన్ని చిహ్నాలు ద్వారా గుర్తించవచ్చు. అంతస్తులను క్రమానుగతంగా మాత్రమే పొందగలము ఒకే సమూహంలో అనేక అంతస్థులు ఉంటాయి కొన్ని సంబంధాలు వ్యక్తిగతమైనవి మరికొన్ని అంతస్తు పరమైనవి పాత్రలు పరస్పర ఆధార ప్రాతిపదికపై ఉంటాయి వ్యక్తి సమాజంలో అనేక పాత్రను పోషిస్తాడు పాత్రలు గతిశీలత తో కూడిన ప్రేరక శక్తులు.

9.6 ప్రశ్నలు:

1. సమాజశాస్త్రంలో పాత్రల సామాజిక ప్రాదాన్యతను తెలిపి సామాజికసంబందాలను ఏవిధంగా ప్రభావితం చేస్తాయో వివరించండి.

2. సామాజిక అంతస్థును నిర్వహించి దీనిస్వబావాన్ని లక్షణాలను వివరించండి.

3. పాత్ర అనగానేమి. వైరుద్యంను ఏవిధంగా పరిశీలించవచ్చు.

4. పాత్ర, అభినయనం పాత్ర పోషణను చర్చించుము.

**9.7 చదవదగిన గ్రంధాలు:**

1. David PoPence, Scoilogy. Appeton - Century- Crofts, New York, 1971

2. Palalayam M. SBalasundaram. An Introductions to Sociology. Macmillan Indian Limited, New Delhi, 1981

3. Raloh Lintion. The Study of Man. Appletion Century - Crafts, New York 1936

4. Sanford Labovitz. An introduction to Sociological Concepts. John Wilsy and Sons. London1977

5. Donaid Light, Jr and Suzanne Keller : Sociology Alfred A. Knopf, New York, 1975

6. Johnson, Harry M. Sociology : a systematic introduction. Ailled publishers, Madras 1960

7. Stofuffer, An Analysis of Confliciting Social Norms, Aner Social Rev. Vo. P.P. 707 -17. Dec. 1949

8. Peter I. Rose, Myron Glazer and Penina Midgal Glazer. Sociology : Indquiring into socitey. Canfield Press

9. Sharma R.N. Priniciples of Sociology Media Promoters and publishers, Bombay 1997

10. Geraid R.Leslie, Richard F.Larson and Benjamin L. Gorman. Indroductory Sociology, Oxford University Press, New York, 1976

11. Gerald R.Leslie, the Family in Social Contrct Oxford University Press, New York, 1976

12. Robert K. Merton Social Theory and Social Structure. The Press New York, 1976

13. Ogbum, William F Sociology. The Riversied Press, Cambridge


Dr.Y. Ashok Kumar

## పాఠం-10

## శక్తి మరియు ఆధికారం

**విషయ సూచిక**

**10.0 ఉద్దేశాలు**

10.1 పరిచయం

10.2  శక్తి స్వభావం

10.3 శక్తి అంశాలు

10.4 సామాజిక శక్తి రకాలు

10.5 శక్తినిర్మతి

10.6 ఆధికారం

10.7  అధికార- స్వభావం

10.8 అధికారం -రకాలు

10.9  సారాంశం

10.10 చదవదగిన గ్రంథాలు

10.11 ప్రశ్నలు

**10.0 ఉద్దేశాలు :**

ఎ) శక్తి మరియు అధికారం భావన స్వభావం అర్థం తెలుసుకొనుట

బి) శక్తి యొక్క వర్గీకరణ ను అధ్యయనం చేయడం

సి) శక్తి యొక్క అధికారం చర్చించుట

డి) అధికారం యొక్క అర్థమును తెలుసుకొను

ఇ) శక్తిని వర్గీకరించి చర్చించడం

**10.1 పరిచయం :**

శక్తి అనే భావనను ఇంతకు పూర్వం రాజకీయ శాస్త్ర విభాగానికి తత్వ శాస్త్ర విభాగానికి చెందిన అంశంగా భావించేవారు. కానీ సమాజాన్ని ఒక వ్యవస్థగా గుర్తించి ఈసమాజ నిర్మితిలో సామాజికశక్తిని ఒక ముఖ్యాంశం గా పరిగణించడం సమాజ సమాజ శాస్త్రజ్ఞులు సామాజిక శక్తి అనే భావన పై విశేష కృషి సల్పిన వారిలో ప్రప్రథముడు మాక్స్ వెబర్ ఇతడు శక్తి అనే భావనను సమాజ శాస్త్ర దృక్పథంతో విశ్లేషణ గావించడం వలన సమాజంలోని యదార్థ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు ఇదే దీని ముఖ్య ఉద్దేశం అని చెప్పాడు. మాక్స్ వెబర్ తరువాత అనేక మంచి సమాజం శాస్త్రజ్ఞులు శక్తి భావన పై మరింత కృషి సల్పివారు. వీరంతా మొత్తం సామాజిక వ్యవస్థాపన అంత శక్తి అనే పునాది పై ఆధారపడి ఉన్నదని అభిప్రాయం.

**10.2 శక్తి స్వభావం:** లూయస్ సామాజిక శక్తి అంటే ఇతరులను అదుపులో పెట్టగల సామర్థ్యం అని నిర్వహించాడు.

1) శక్తి నైతికంగా తటస్థ స్వభావం కలిగి ఉంటుంది. శక్తి స్వభావరీత్యా మంచిది అనిగాని చెడ్డది అనిగాని చెప్పడం శాస్త్రీయం శక్తిని మంచి ప్రయోజనాలకు గాని ఉపయోగించవచ్చును శక్తి సామాజిక వ్యవస్థలో ఒక నిర్మాణాత్మకమైన అంశం.

2) శక్తి అంటే సామర్థ్యం ఒక వ్యక్తి యొక్క అంతస్తు సంపద చదువు సంస్కారం నైపుణ్యము వనరులు అతనికి ఉన్న సదుపాయాలు మొదలైనవి ఆ శక్తి యొక్క సామర్థ్యం నిర్ణయిస్తాయి.

ఉదాహరణ ఒక మేయర్ వ్యాపారవేత్త చేతిలో ఉంటే చాలావరకు రహస్యాలను ప్రజలకు తెలియకుండా ఉంచుతారు.

బి) ఎలక్షన్ లలో నిలిచోకుండా అ శక్తిని ఉపయోగించవచ్చును. తక్కువ శక్తి ఉన్న పార్టీ ఎలక్షన్ లో ఓడి పోతాడు. అని తెలిస్తే అతను ఎక్కువ బలం ఉన్న పార్టీల యొక్క విధానాలు అనుసరిస్తాడు.

సరైన వనరులు స్థోమత ఉన్నప్పుడు అతడు తన శక్తిని ప్రదర్శించగలడు ఈ వనరులు లేనప్పుడు అతని శక్తి సామర్థ్యాలు నిష్ప్రయోజనమవుతాయి.

3) శక్తి సమాజం నుంచి ఏర్పడుతుంది శక్తి కొంత మంది వ్యక్తుల లోనూ అంతర్గతంగా ఆరోపించబడినది కాదు. అందుచేత ఒక వ్యక్తిని శక్తి సామర్థ్యం కలవాడు అని చెప్పడం సాంకేతికంగా తప్పు.

ఉదాహరణ అమెరికా దేశ అధ్యక్షుడుకి ఉన్న శక్తి అతని వ్యక్తిగత శక్తి సామర్థ్యాలు కావు ఈ శక్తి కేవలం అమెరికా సమాజ వ్యవస్థ నుండి లభించినది మాత్రమే

శక్తిని రెండు విధాలుగా విభజించడం జరిగింది అవి:

ఎ) అధికార శక్తి

బి) అనధికార శక్తి

అధికార శక్తి అంతస్తులు లేదా హోదా పై ఆధారపడి ఉంటుంది శక్తి ఇతరులను నేర్పుతో గాని లేదా బలవంతంగా గాని బస్సు పరచుకునే విషయాలపై ఆధారపడి ఉంటుంది.

నిర్ణయాలను గైకొనే ఈ విధానం ద్వారా శక్తి ఆవిర్భవిస్తుంది. శక్తి సామర్థ్యాలు గల వ్యక్తులు విజ్ఞతతో కూడిన నిర్ణయాలు సరైన సమయంలో తీసుకొని వారు ఆచరించి ఇతరులచేత కూడా ఆచరింప చేస్తే సామాజిక వ్యవస్థ అర్థం అవుతుంది ఇట్టి శక్తి కలిగిన వారు అధికారాన్ని చలాయించి ఇతరులను లొంగదీసికోగలరు.

**10.3 శక్తి అంశాలు:**

సాదారణంగా సామాజిక శక్తిలో రెండు ప్రధాన అంశాలు ఉంటాయి

అవి: 1 అధికారం

2 పలుకుబడి

**10.3.1 అధికారం:** ఇది సామాజిక హోదా పై ఆధారపడి ఉంటుంది ఇతరులను పూర్తిగా అదుపులో పెట్టగల సామర్థ్యాన్ని అధికారం అంటారు. వ్యక్తి తన అంతస్తును హోదాను విడనాడితే ఆఅంతస్తు కన్నా అధికారులను కూడా విడనాడి నట్లే అర్థం. వ్యక్తి తనతో పాటుగా అధికారాన్ని తీసుకొని పోలేడు.

ఆ వ్యక్తికి లభించే అధికారం ఆ వ్యక్తి సమాజంలో పొందిన స్థితి. అంటే అంతస్థును బట్టి లభిస్తుందనే గాని ఆ వ్యక్తికి ఉన్న విశిష్ట లక్షణాలు వలన కాదు.

**10.3.2 పలుకుబడి:** పలుకుబడి ఒక వ్యక్తికి సమాజంలో అంతస్తు ద్వారానే లభిస్తుంది పలుకుబడి ద్వారా అతడు ఇతర వ్యక్తులను సమూహాలను లోబరుచుకుని వారిని తన చెప్పుచేతల్లో ఉంచుకుంటారు ధనం మేధస్సు ద్వారా కూడా పలుకుబడి ఇస్తుంది.

**10.4 సామాజిక శక్తి రకాలు**

సామాజిక శక్తి రెండు రకాలుగా ఉంటాయి

**ఎ) క్రమబద్ధమైన శక్తి**

**బి) అక్రమబద్ధమైన శక్తి**

సమాజ సంస్కృతి ఆమోదించిన ప్రమాణాలకు లోబడి వాటికి అనుగుణంగా ఉన్న శక్తిని క్రమబద్ధమైన శక్తి అంటారు. సామాజిక రీతులకు, జానపద రీతులకు, చట్టాలకు క్రమబద్ధమైన శక్తి చర్య ఆమోద యోగ్యమైనప్పుడు ఇవి సమ్మతించిన చర్యలు అవుతాయి. సామాజిక ప్రమాణాలను సామాజిక రీతులను చట్టాలను ధిక్కరిస్తూ వాటి హద్దులను అధిగమించే శక్తిని అక్రమ శక్తి అంటారు.

**రిచర్డ్ ఎ స్కెమెర్ హారన్: తన సొసైటీ అండ్ పవర్** అనే గ్రంథంలో శక్తి యొక్క నాలుగు ముఖ్యమైన ప్రవర్తన సంబంధాలను పేర్కొన్నాడు అవి

**1)** ఒక వ్యక్తి ప్రవర్తన మరొక వ్యక్తి ప్రవర్తనపై ప్రాబాల్యం వహించడం ఉదాహరణ ఒక కంపెనీ మేనేజర్ తన క్రింది అధికారులు ఏయే చర్యలు చేయాలో చెప్పి వారితో ఆ పనులు చేయించడం.

2) ఒక వ్యక్తి సమూహ ప్రవర్తన పై ప్రాబల్యం వహించే పద్ధతి ఉదాహరణకు మేనేజర్ తనకు గల శక్తి అధికారులతో సమూహంలోని సభ్యులు అందరి చేత పనులు చేయించే విధానం.

3) ఒక వ్యక్తి ప్రవర్తన పై సమూహ ప్రవర్తన ప్రాబల్యం వహించే పద్ధతి ఉదాహరణకు ఒక సమూహంలోని పనివారు అంతా తమ స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం యాజమాన్యానికి నోటీసు ఇవ్వడం.

4) ఒక సమూహ ప్రవర్తన వేరొక సమూహం ప్రాబల్యంపై వహించే పద్ధతి ఉదాహరణకు కార్మికుల సమ్మెకు తలపడినప్పుడు దానికి ప్రతిచర్యగా యాజమాన్యం వారు కొన్ని నియమ నిబంధనలు జారీ చేయడం.

### 10.5 శక్తి నిర్మితి :

శక్తి నిర్మితి అంటే సామాజిక సంబంధం నమూనా సామాజిక శక్తి ఉన్న వ్యక్తులు యావత్ సామాజిక వ్యవస్థకు వర్తించే నిర్ణయాలను గైకొని మొత్తం వ్యవస్థ నే ప్రభావితం చేస్తారు వ్యక్తులు తమ వ్యవస్థలకు సంబంధించిన నిర్ణయాలను తీసుకొని అధికారాన్ని తమ చేతులలో ఉంచుకోవడానికి శక్తి నిర్మాణం దోహదం చేస్తుంది పలుకుబడి అధికారంలో ఉన్న వ్యక్తులను ఈ శక్తి రూపాలు ఆశ్రయించు కోవడాన్ని ఉంటాయి. శక్తి నిర్మితి రూపాలు కొన్ని దృఢంగా ఉంటాయి ఇవి దేశాల భవిష్యత్తు లను తమ ఆధీనంలో ఉంచుకుంటాయి మరి కొన్ని శక్తి రూపాలు సంస్థలను మాత్రమే అదుపులో ఉంచుకుంటాయి. సామాజిక శక్తి నాలుగు రకాల వనరుల ద్వారా ఆవిర్భవిస్తుందని స్కెమెర్ హారన్ చెప్పాడు అవి:

10.5.1 సైనిక రక్షణ శక్తి:

ఈ శక్తి దేశ విచ్చిన్నకర శక్తులను, దేశ విద్రోహులను శిక్షించి దేశపౌరులను గూడా కాపాడుతుంది.

**10.5.2 ఆర్థిక శక్తి :**

ఈ శక్తి దేశ ఆర్థిక వనరులైన భూమిని అడవులను గనులను నదులను ధనాన్ని కార్మిక వర్గాన్ని అదుపు ఆజ్ఞలలో ఉంచుతుంది.

**10.5.3 రాజకీయ శక్తి:**

ఇది ఒక దేశ పరిపాలన నిర్వహణకు సంబంధించిన నిర్ణయాలను తీసుకునే శక్తి

**10.5.4 సాంప్రదాయక శక్తి:**

ఇది సామాజిక ప్రమాణాలను విలువలను విశ్వాసులను మతం మొదలైన వాటిని అదుపులోకి పెడుతుంది.

**10.6 అధికారం:**

అధికారం కేవలం ప్రభుత్వ వ్యవస్థాపన లోనూ సంఘము లోనే గాక సర్వ సామాజిక వ్యవస్థలను సంఘాల లోను కనిపిస్తుంది అధికారం చట్టం ద్వారా లభించిన శక్తి ప్రతి సంఘానికి తప్పనిసరిగా గా ఒక ప్రభుత్వం ఉంటుంది ప్రభుత్వం ఉన్న అన్ని సంఘాల లోనూ అధికారం ఉంటుంది.

## 10.7 అధికార స్వభావం:

సామాజిక వ్యవస్థాపన ను సరిగ్గా అర్థం చేసుకోవాలంటే అధికారం అనే భావనను శాస్త్రీయంగా అధ్యయనం గావించాలి. ఇది దీని ముఖ్యమైన ఉద్దేశం అధికారానికి మూలాధారం వ్యవస్థాపన మాత్రమే అధికారం లేని చోట వ్యవస్థాపన ఉండదు అదేవిధంగా వ్యవస్థాపన లేని చోట అధికారం చాలా ముఖ్యమైన అంశము. సామాజిక వ్యవస్థాపన లో అధికారం అనేకమంది చేతులలో వికేంద్రీకరణ చెంది ఉండక కొద్దిమంది చేతుల్లో మాత్రమే కేంద్రీకరించబడి ఉంటుంది ఆధునిక సంక్లిష్ట సమాజాలలో అనేక అధికార బాధ్యతగల అంతస్తులు ఉంటాయి సమాజంలో కీలకమైన నిర్ణయాలను తీసుకోవాలి అంటే కొంతమంది వ్యక్తులకు అధికారం ఉండవలెను వివిధ వ్యక్తులు వారి వారి అర్హతలను బట్టి అవకాశాలను బట్టి ఈ అధికార బాధ్యతలను చేయబడతారు వ్యవస్థాపన పొందిన వ్యక్తుల పరస్పర చర్యలలో మాత్రమే అధికారం చెలాయించడం జరుగుతుంది అవ్యయస్థాయుక వ్యక్తుల మధ్య జరిగే పరస్పర చర్యలలో అధికారం ప్రసక్తే ఉండదు.

అధికారం ఎల్లప్పుడు అంతస్తులను ఆశ్రయించి ఉంటుంది అంతేగాని అది వ్యక్తులకు చెంది ఉండదు అధికారం అంతస్తులకు సంబంధించిన ప్రమాణాల ప్రకార్యం. వ్యక్తి అంతస్తు ఉన్నంతవరకే ఆ అంతస్థులో కూడిన అధికారాన్ని చెలాయించగలడు. వ్యక్తికి ఆ అంతస్తు పోయినప్పుడు అంతస్తుల తో కూడిన అధికారం కూడా పోతుంది వ్యక్తి తను పోషిస్తున్న పాత్ర అంతస్తును అనుభవిస్తూ ఆ అంతస్తుకు అధికారాన్ని చలాయించగలడు. వ్యక్తి ఆ పాత్రను వదిలి పెట్టినప్పుడు ఆ పాత్రకు ఉన్న అంతస్తు అధికారాలు కూడా పోతాయి వ్యక్తులలో అధికారం రాదు వ్యక్తులతో పాటు అధికారం పోదు అధికారం అంతస్తులో పాటు వచ్చి అంతస్తుతో పాటు పోతుంది.

వ్యక్తిగత అధికారానికి అధికారం చెలాయించడానికి ఏమాత్రం సంబంధం లేదు. అధికారాన్ని పొందిన వ్యక్తి తక్కిన వారి అందరికంటే అధికుడు అని చెప్పజాలం. ఉదాహరణకు ఒక ఆటగాడు నిర్ణీత కన్నా చాలా సమర్ధుడైన నైపుణ్యంగల క్రీడాకారుడు గావచ్చు నిర్ణీత అంతస్తుకు అధికారంలో అతడు ఆట గానిని ఆట జరిగేటప్పుడు శాసించవచ్చు. అధికారాన్ని చెలాయించే వ్యక్తి తక్కిన వారి కన్నా సమర్ధుడు మేధావి కావచ్చు కాకపోవచ్చు లేదా తక్కిన వారి కంటే తక్కువ వాడు కావచ్చు సామాజిక వ్యవస్థాపన లోనూ ప్రభుత్వ యంత్రాంగంలోను ఇట్టి విపరీత పరిస్థితి తరచుగా సంభవిస్తుంది.

అధికారం నాయకత్వం అనేవి రెండు వేరు వేరు భావనలు అధికారం సామాజిక దృష్టి ఈ విషయం పైన ఆధారపడి ఉన్నది నాయకత్వం మనో విజ్ఞాన శాస్త్రి ద్విగ్వి షయంపై ఆధారపడి ఉన్నది నాయకత్వం వ్యక్తిగత లక్షణాలపై ఆధారపడి ఉన్నది నాయకులు సామాజిక వ్యవస్థలో ఉన్నతమైన అధికారం హోదా అధికారం ఉన్నవారు నాయకులు కాకపోవచ్చు.

అధికారం సామాజిక ప్రమాణాలపై ఆధారపడి వాటితో పాటుగా ఉంటుంది అధికారం అనేవి వ్యక్తులు సాధించుకున్న అంతస్తులోని అంశం నాయకత్వం అంటే వ్యక్తి పోషించే పాత్ర, ప్రతి సంఘంలోనూ అనేక అంతస్తులు స్థిరికరణ హిందీ ఒక క్రమములో ఉంటాయి అందుచేత అధికారంలో కూడా స్థిరికరణ , క్రమశ్రేణి ఏర్పడతాయి పై అంతస్తులో ఉన్న వ్యక్తులకు తక్కువ అధికారం ఉంటుంది. అధికారం క్రమబద్ధమైన సామాజిక వ్యవస్థాపనలో మాత్రమే ఉంటుంది. కానీ నాయకత్వం మాత్రం అన్ని సామాజిక పరిస్థితులలోనూ స్వేచ్ఛా సముదాయాల లోను ఉంటుంది.

**10.8 అధికారం- రకాలు**

మాక్స్ వెబర్ సమాజంలో అధికారం మూడు రకాలుగా ఉంటుందని చెప్పాడు అవిః

1. సాంప్రదాయ అధికారం
2. చట్టబద్ధమైన అధికారం
3. చమక్కు సత్తా అధికారం
4. సాంప్రదాయ అధికారం

**1. సాంప్రదాయ అధికారంః**

ఇది తరతరాలుగా అనుకూలంగా వస్తుంది సాంప్రదాయకమైన అధికారాన్ని పొందిన వ్యక్తులు అంతస్తును వారసత్వం ద్వారా పొందుతారు. అంటే అధికారం కూడా సాంప్రదాయకంగా సంక్రమిస్తుంది. వారిఆజ్ఞలు ఆచార్య రీత్యా వంశపారపర్యంగా సాంప్రదాయకంగా సంక్రమించినయువంటివే ప్రభువు సేవకుల మధ్య ఉన్న సంబంధం సాంప్రదాయక సంబంధం. ప్రభువుఆజ్ఞలను సేవకులు పాటిస్తారు.

**2. చట్టబద్ధమైన అధికారం :**

ఇది ఎన్నికల ద్వారా గాని నియామకం వలన గాని న్యాయ సమ్మతంగా సక్రమిస్తుంది. ఇది పరిపాలన యంత్రాంగము నుండి లభిస్తుంది. ఇది అధికారం ద్వారా వ్యక్తులు తమ క్రింది వారిని చట్ట సమ్మతమైన ఈ విధంగా అదుపులో పెడతారు. ఈ అధికారం పొందిన వారికి అంతస్థులలో కూడా అధిక్యత ఉంటుంది. వీరి అంతస్తు పోయినప్పుడు చట్ట సమ్మతమైన అధికారం కూడా పోందుతుంది. అంతేగాని వ్యక్తితో ఎల్లకాలం ముడిపడి ఉండదు.

**3. చమక్కు సత్తా అధికారం :**

ఇది ఒక విశిష్టమైన స్వభావం గల అధికారం ఇది సమాజంలో కొంత మంది నాయకులకు ఉంటుంది. ఈ నాయకులు రాజకీయ రంగానికి చెందినవారు కావచ్చు లేదా నాయకులు కావచ్చు లేదా సమాజంలో ఏ రంగానికైనా చెందినవారు కావచ్చు. ఈ నాయకులు కొన్ని విషయాలలో అత్యంత ప్రతిభావంతులు గా ఉండి ప్రజాబాహుళ్యాని సమ్మోహితులను గావించే శక్తియుక్తులను కలిగి ఉంటారు. అందుచేత చాలామంది వ్యక్తులు వీరి ఆజ్ఞలను పాటిస్తారు.

**10.9 సారాంశం :** సామాజిక శక్తి అంటే ఇతరులను అదుపులో పెట్టగల సామర్థ్యం శక్తి నైతికంగా తటస్థ స్వభావం కలిగి ఉంటుంది. శక్తి అంటే సామర్థ్యం శక్తి సమాజం నుండి ఆవిర్భవిస్తుంది నిర్ణయాలను గైకొని ఈ విధానం ద్వారా శక్తి పుడుతుంది. అధికారం పలుకుబడి శక్తి యొక్క అంశాలు. శక్తి సమాజాలలోను సమూహాలలోను వ్యక్తుల ప్రవర్తన సంబంధాలను నిర్ణయిస్తుంది. అధికారానికి మూలాధారం వ్యవస్థాపన అధికారం ఎల్లప్పుడూ అంతస్తులను ఆశ్రయించుకొని ఉంటుంది వ్యక్తిగత అధికారానికి అధికారం చలాయించడానికి ఏమాత్రం సంబంధం లేదు అధికారం నాయకత్వం అనేవి రెండు వేరు వేరు భావనలు అధికారం సామాజిక ప్రమాణాలపై ఆధారపడినవి వాటితో పాటు ఉంటుంది అధికారం మూడు రకాలుగా ఉంటుంది.

ఎ ) సాంప్రదాయ అధికారం

బి) చట్టబద్ధమైన అధికారం

సి) చమక్కు సత్తా అధికారం

## 10.10 చదవదగిన గ్రంధాలు

1. Donaid Light, Jr and Suzanne Keller : Sociology Alfred A. Knopf, New York, 1975

2. Peter I. Rose, Myron Glazer and Penina Midgal Glazer. Sociology : Indquiring into socitey. Canfield Press

3. Gerald R.Leslie, the Family in Social Contrct Oxford University Press, New York, 1976

4. Johnson, Harry M. Sociology : a systematic introduction. Ailled publishers, Madras 1960

5. Gerald R.Leslie, the Family in Social Contrct Oxford University Press, New York, 1976

6. Labovits Sanford An introduction to Sociology Concepts - John Wiley and Sans New York, 1977

7. Popenoe David : Sociology, Appletion Centrury - Crofts, New York, 1971

8. Sharma, R.N. Prinicple of Sociologyn Media promoters and Publishers, Bombay, 1997

9. Samuel Koenig, REx D. Hopper and Feliks Gross. Sociology a book of readings Prentice Hall New York, 1953

10.11 ప్రశ్నలు

1. అధికారం మరియు శక్తి అను భావనలను గురించి వివరింపుము.?

2 వివిధ శక్తి మరియు అధికారములను వర్ణించుము.?

3. సామాజిక శక్తి అనగానేమి. సామాజిక శక్తి యొక్క మీలమును విశదీకరింపుము?

Dr. Y. Ashok Kumar